


# నంది పత్రిక

మా కలం - సామాన్యుడి బలం

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 294 | సోమవారం 20 -10 -2025 | పేజీలు : 12 | వెల-3

## నన్ను జైలుకు పంపాలన్నదే చంద్రబాబు లక్ష్యం: జోగి రమేశ్



నకిలీ మద్యం కేసులో ఏ విచారణకైనా సిద్ధమన్న జోగి రమేశ్

లై డిటెక్టర్ పరీక్షకు కూడా తాను సిద్ధమని ప్రభుత్వానికి సవాల్

తనను జైలుకు పంపడమే లక్ష్యంగా ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపణ

ఇదంతా చంద్రబాబు ఆడుతున్న దృష్టి మళ్లించే రాజకీయమంటూ విమర్శ

నిందితుడు జనార్ధన్ కస్టడీ వీడియో బయటకు ఎలా వచ్చిందని సూటి ప్రశ్న

జయచంద్రారెడ్డికి మద్యం వ్యాపారం ఉందని తెలిసి టికెట్ ఎలా ఇచ్చారని నిలదీత

## ఆ ఒక్క ఫోన్ కాల్‌తోనే ఏపీకి గూగుల్



ఆస్ట్రేలియాలో నారా లోకేశ్ పర్యటన

సిడ్నీలో తెలుగు డయాస్పొరాతో సమావేశం

ఏపీకి గూగుల్ సిటీ రావడం వెనుక కేంద్రం సహకారం ఉందని వెల్లడి

ప్రధాని జోక్యంతో గూగుల్ కోసం చట్ట సవరణ

పవన్‌తో కలిసి 15 ఏళ్లు రాష్ట్రాన్ని పాలించడమే లక్ష్యం అంటూ వ్యాఖ్యలుస

గూగుల్ ఎంత ముఖ్యమో.. ఎంఎస్ఎంఈలు కూడా అంతే ముఖ్యమని స్పష్టీకరణ



# విజయవాడ బీసెంట్ రోడ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

చిరు, వీధి వ్యాపారులతో నేరుగా ముఖాముఖి


జీఎస్టీ తగ్గింపు ప్రభావంపై ఆరా తీసిన సీఎం

వస్తువుల ధరలు తగ్గాయా అని వ్యాపారులకు ప్రశ్న

కొనుగోలుదారులతోనూ మాట్లాడిన ముఖ్యమంత్రి

ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర?యం క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎంతవరకు మేలు చేస్తోంది? ఈ ప్రయోజనాలు సామాన్యులకు అందుతున్నాయా? ఈ విషయాలను స్వయంగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేరుగా జనంలోకి వెళ్లారు. ఆదివారం ఆయన విజయవాడలోని అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఒకటైన బీసెంట్ రోడ్‌ను సందర్శించి, అక్కడి వ్యాపారులు, కొనుగోలుదారులతో ముఖాముఖిగా సంభాషించారు.నగర పర్యటనలో భాగంగా, ముఖ్యమంత్రి బీసెంట్ రోడ్‌లోని పలువురు చిరు వ్యాపారులు, వీధి వర్తకులు, జనరల్ స్టోర్ల యజమానులు, చెప్పుల దుకాణాల నిర్వాహకులతో మాట్లాడారు.

## పల్లెటూరు అందానికి పరవశం...



కేరళ పల్లెటూరి ఫొటోతో ఆనంద్ మహీంద్రా భావోద్వేగ పోస్ట్

పాలక్కాడ్‌లోని ఓ గ్రామ అందానికి ముగ్ధుడైన ప్రముఖ పారిశ్రామికవేత్త

అది పర్యాటక ప్రాంతం కాకపోవడమే దాని ప్రత్యేకత అన్న మహీంద్రా

ఆధునిక జీవిత వేగానికి ఆ ప్రశాంతతే మందని వ్యాఖ్య

అక్కడి నిరాడంబరతలో తాను భాగం కావాలనుందని ఆకాంక్ష

ప్రముఖ పారిశ్రామికవేత్త, మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా తన సోషల్ మీడియా పోస్టులతో ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటారు. తాజాగా ఆయన పంచుకున్న ఓ ఫొటో, దానికి రాసిన వ్యాఖ్య నెటిజన్ల మనసులను గెలుచుకుంటోంది.



# తీపి కబురు

వసూలు చేసిన విద్యుత్ ట్రూ అప్ చార్జీలు ట్రూ డౌన్‌గా మినహాయింపు ..

నవంబరు బిల్లుల నుంచి అమలు..

యూనిట్‌కు 13 పైసలు తగ్గింపు

ఎల్‌టీ వినియోగదారులకు రూ.1.33 కోట్లు, హెచ్‌టీ వినియోగదారులకు రూ. 42.48 లక్షలు తగ్గనున్న నెల భారం

విద్యుత్ వినియోగదారులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. గత ప్రభుత్వ హయాంలో ట్రూ అప్ పేరిట ఎప్పుడో వినియోగించిన విద్యుత్ వాడకానికి సంబంధించి విని యోగదారుల నుంచి ఎడాపెడా అదనంగా విద్యుత్ చార్జీలు వసూలు చేసేశారు. ఎన్నికల ముందు చంద్ర బాబు విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చి చార్జీలు తగ్గేలా



# విశాఖ సదస్సుపై సీఎం చంద్రబాబు కొత్త వ్యూహం...

నవంబరు 14, 15 తేదీల్లో విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు

కేవలం ఒప్పందాలకే కాకుండా, విధానాల రూపకల్పనపె చర్చించాలని సీఎం ఆదేశం

దావోస్ తరహాలో మేధోమథనానికి వేదికగా సదస్సు నిర్వహణ

గూగుల్ రాకతో విశాఖ 'హ్యాపెనింగ్ సిటీ'గా మారిందని వ్యాఖ్య

ఏపీ టూ ఏఐ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచన

సదస్సులో ఏపీ వనరులు, అవకాశాలపై ప్రత్యేక ప్రజంటేషన్

విశాఖపట్నం వేదికగా నవంబరు 14, 15 తేదీల్లో జరగనున్న భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) భాగస్వామ్య సదస్సును సరికొత్త పంథాలో నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సదస్సు కేవలం పెట్టుబడుల ఒప్పందాల (ఎంఓయూ)కే పరిమితం కాకుండా, రాష్ట్ర పారిశ్రామిక భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసే విధానాల రూపకల్పనపై విస్త ృత మేధోమథనానికి వేదిక కావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రపంచ ప్రఖ్యాత దావోస్ సదస్సు తరహాలో ఇక్కడ కూడా పెట్టుబడిదారులు, విధానకర్తల మధ్య ఫలవంతమైన చర్చలు జరగాలని స్పష్టం చేశారు. ఆదివారం అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఉన్నతాధికారులు,

## బీఆర్ఎస్ ఓటమికి అసలు కారణం అదే!: సీఎం రేవంత్ రెడ్డి



బీఆర్ఎస్ ఓటమికి ధరణి చట్టమే కారణమన్న సీఎం రేవంత్

కొంతమంది దొరల కోసమే ధరణిని తెచ్చారని తీవ్ర ఆరోపణ

ధరణిని రద్దు చేసి భూ భారతిని తీసుకొచ్చామని వెల్లడి

ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్న ముఖ్యమంత్రి

సర్వేయర్లు బాధ్యతగా ఉండి రైతులకు సాయం చేయాలని సూచన




## ఆనందాల డోలిక.. వెలుగుల వేడుక



ఆనందాల డోలిక.. వెలుగుల వేడుక దీపావళి. ఇంటిల్లిపాది ఉత్సాహంగా జరుపుకునే సంబరం. ముచ్చటగా రెండు రోజుల పాటు సాగే ఈ వేడుకలో ఆదివారం నరక చతుర్దిని నిర్వహించారు. సోమవారం దీపావళిని ఘనంగా నిర్వహించుకోనున్నారు. ఏటా ఆశ్వయుజ అమావాస్య రోజున చీకట్లను

# విశాఖ సదస్సుపై సీఎం చంద్రబాబు కొత్త వ్యూహం...

ఈడీబీ అధికారులతో కలిసి సదస్సు నిర్వహణపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "సానుకూల పారిశ్రామిక విధానాలు ఉన్నప్పుడే వాణిజ్యం, పరిశ్రమలు పెట్టుబడులతో ముందుకు వస్తాయి. అప్పుడే రాష్ట్రంలో సంపద సృష్టి సాధ్యమవుతుంది. విశాఖ సదస్సును కేవలం పెట్టుబడులు ఆకర్షించే కార్యక్రమంగా చూడవద్దు. ఇది విజ్ఞానాన్ని పంచుకునే, భవిష్యత్ ప్రణాళికలను చర్చించుకునే ఒక మేధోమథన వేదికగా నిలవాలి" అని అన్నారు. ప్లీనరీ, బ్రేక్‌అవుట్ సెషన్ల ద్వారా వివిధ రంగాలపై లోతైన చర్చలు జరిగితే పరిశ్రమలకు, ప్రభుత్వానికి, అంతిమంగా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

**ఏపీ టూ ఏఐ నినాదంతో ముందుకు** రాష్ట్రంలో ఇటీవల గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో డేటా ఏఐ హబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం శుభపరిణామమని చంద్రబాబు పేర్కొన్నారు. "గూగుల్ రాకతో విశాఖ నగరం ఒక హ్యాపెనింగ్ సిటీగా మారింది. ఈ స్ఫూర్తితో రాష్ట్రాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)కి చిరునామాగా మార్చాలి. 'వన్ ఫ్యామిలీ వన్ ఏఐ' తరహాలో 'ఏపీ టూ ఏఐ' నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి" అని అధికారులకు సూచించారు. ఈ సదస్సులో ఏఐ ఫర్ గుడ్, సెమీ కండక్టర్లు,

అంతరిక్ష సాంకేతికత, డ్రోన్లు, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్, స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటి భవిష్యత్ తరహా అంశాలపై ప్రధానంగా దృష్టి సారించాలని ఆదేశించారు. వీటితో పాటు లాజిస్టిక్స్ రంగంలో రహదారులు, అంతర్గత జలరవాణా, కోల్డ్ స్టోరేజీలు, అగ్రిటెక్, రేర్ ఎర్త్ మినరల్స్, సర్క్యులర్ ఎకానమీ వంటి అంశాలను కూడా చర్చనీయాంశాలుగా చేర్చాలని స్పష్టం చేశారు. సదస్సుకు దేశ, విదేశీ పారిశ్రామికవేత్తలతో పాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాలు, ప్రముఖ విద్యాసంస్థల ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ సదస్సును ఒక అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంగా ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు.

సదస్సులో రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వనరులు, పెట్టుబడి అవకాశాలను వివరిస్తూ ప్రత్యేక ప్రజంటేషన్ సిద్ధం చేయాలని, 21వ శతాబ్దం భారత్‌దే అనే స్ఫూర్తిని అది ప్రతిబింబించేలా ఉండాలని సీఎం దిశానిర్దేశం చేశారు. సదస్సుకు హాజరయ్యే ప్రతినిధుల కోసం హోం స్టే వసతి కల్పించే అంశాన్ని కూడా పరిశీలించాలని సూచించడం గమనార్హం.

# విజయవాడ బీసెంట్ రోడ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన



జీఎస్టీని తగ్గించడం వల్ల వస్తువుల ధరలు వాస్తవంగా తగ్గాయా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ నిర?యంతో వ్యాపారాలు ఎలా సాగుతున్నాయి, ప్రజల నుంచి ఎలాంటి స్పందన వస్తోందనే వివరాలను వారి నుంచి సేకరించారు. అదే సమయంలో, షాపింగ్ కోసం బీసెంట్ రోడ్‌కు వచ్చిన కొందరు కొనుగోలుదారులను కూడా ముఖ్యమంత్రి పలకరించారు. ధరల తగ్గుదల వారికి ఏ మేరకు ప్రయోజనం చేకూరుస్తోందనే దానిపై వారి అభిప్రాయాలను కూడా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి నేరుగా తమ వద్దకు వచ్చి మాట్లాడటంతో వ్యాపారులు, స్థానికులు ఉబ్బితబ్బిబ్బయ్యారు.

# ఆనందాల డోలిక.. వెలుగుల వేడుక

పారదోలుతూ, లోకాన వెలుగులు నింపుతూ వేడుకను జరుపుకుంటారు. చెడుపై మంచి సాధించే విజయానికి ప్రతీకగా సంబరాలను నిర్వహించుకుంటారు. కొత్త పద్దులు సిద్ధం చేసుకొని, లక్ష్మీపూజలకు వ్యాపారులు సమాయత్తమవుతున్నారు. దీపావళికి నోములు నోచుకుకోడానికి సిద్ధమయ్యారు.'దీపేన సాధ్యతే సర్వం' అని శాస్త్ర వచనం. 'దీపంతో దేనినైనా సాధించొచ్చు'అని దీని సారాంశం. నిత్యం ఉదయం, సాయంత్రం సంధ్య వేళల్లో ఇంట్లో వెలిగించిన దీపాలు ఐశ్వర్యకారకంగా నిలుస్తాయని ధార్మిక గ్రంథాలు చెబుతున్నాయి. ఏదైనా కోరిక తీరాలంటే ఒక దీపాన్ని వెలిగించి, ఫలం, పుష్పాలు సమర్పించి, ఇష్టదేవతకు నమస్కరిస్తే చాలని పురాణాలు పేర్కొంటాయి. దీపమున్న చోట దేవతలు నివసిస్తారని దీపావళి రోజున ఇళ్లల్లో దీపాలు వెలిగించి లక్ష్మీదేవిని స్వాగతిస్తారు.

**శ్రీమహాలక్ష్మికి ప్రీతికరమైన వేడుక** దీపావళి రోజు దీపలక్ష్మి తన కిరణాలతో అమావాస్య చీకట్లను పార దోలి, జగత్తును తేజోవంతం చేస్తుంది. అందుకే దీపావళి నాడు సర్వ శుభాలు, సంపదలు ప్రసాదించే లక్ష్మీదేవిని పూజించడం మన సంప్రదాయం. లక్ష్మీదేవి దీపజ్యోతిగా, జ్యోతిని లక్ష్మి మూర్తిగా భావించి దీపావళి రోజున దీపాలు వెలిగించాలని శాస్త్రాలు చెబుతున్నాయి.

**నరకాసురుడిని వధించిన సందర్భంగా..** లోక కంటకుడైన నరకాసురుడిని సత్యభామ వధించడం, ముల్లోకాలను గడగడలాడించిన లంకాధిపతి దశకంఠుడ్ని శ్రీరాముడు జయించిన సందర్భంగా ప్రజలు ఆనందంగా దీపాలు వెలిగిస్తూ, బాణసంచా కాలుస్తూ సంబరంగా దీపావళి వేడుక నిర్వహించారనేది పౌరాణిక ప్రాశస్త్యం. కౌరవులు సాగించిన మాయా జూదంలో ఓడిన పాండవులు పదమూడేళ్లు అరణ్యవాసం, ఏడాది అజ్ఞాత వాసం ముగించుకొని తమ రాజ్యానికి తిరిగి వచ్చిన సందర్భంగా దీపాలు వెలిగించి ప్రజలు దీపావళి జరుపుకొన్నారని భారతంలో ఉంది.

**దుకాణాలు కిటకిటలాడుతున్నాయి** గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో టపాసుల దుకాణాలు వెలిశాయి. కొనుగోలుదారులతో దుకాణాలు కిటకిటలాడుతున్నాయి. ఆనందాల దీపావళిని అప్రమత్తంగా జరుపుకోవాలని పలువురు అధికారులు, తదితరులు సూచిస్తున్నారు. టపాసులు కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు.

**దీపావళికి ప్రాముఖ్యత ఉంది** దీపావళి పండుగకు వైజ్ఞానికంగా మానవ సమాజానికి మేలు చేసే ఎంతో ప్రాముఖ్యత ఉంది. అజ్ఞానం అనే చీకటిని పారద్రోలి, జ్ఞానం అనే దీపాన్ని వెలిగించుకొని ప్రతి వ్యక్తి జీవితంలో ముందుకు పోవాలనే అర్థం ఇందులో ఉంది. ఈ వేడుకలో దీపాల అలంకరించడంతో వచ్చే వెలుగు మానసిక ఆనందాన్ని కలిగిస్తే, దీపాల వెలుగుతో పాటు బాణసంచా వెలుగుతో వచ్చే కాంతి మనసులో భయాలను దూరం చేస్తుంది.

# తీపి కబురు

చేస్తామని హామీ ఇచ్చారు. దానికి అనుగుణంగానే 2025 నవంబరు నుంచి ట్రూ డౌన్ పేరుతో విద్యుత్ చార్జీలను తగ్గించనున్నారు. 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు వినియోగదారులు వాడకా నికి సంబంధించి ఒక్కో నెలలో ట్రూ డౌన్ పేరిట యూనిట్‌కు 13 పైసలు వరకు తగ్గించాలని నిర?యించారు. ట్రూ అప్ చార్జీలు తగ్గడంతో పాటు గతంలో వినియోగించిన విద్యుత్ వాడకానికి సంబంధించి అడ్జస్ట్‌మెంట్ చేయడంతో కొంతవరకు బిల్లులు తగ్గనున్నాయి.

**తగ్గనున్న భారం** ఏలూరు జిల్లాలో 2024 ఏప్రిల్ విద్యుత్ బిల్లుల వాడకానికి సంబంధించి పరిశీలిస్తే మొత్తం ఎల్‌టీ విద్యుత్ వినియోగదారులు 10 కోట్ల 19 లక్షల 75 వేల 30 యూనిట్లు వినియోగించగా దానికి సంబంధించి కోటి 33 లక్షల 79 వేల 123 రూపాయల భారం ట్రూడౌన్ చార్జీలుగా తగ్గనుంది. జిల్లాలో హెచ్‌టీ వినియోగదారులు 3 కోట్ల 23లక్షల 78వేల 460 యూనిట్లు వినియోగించగా దానికి సంబంధించి 42 లక్షల 48వేల 58 రూపాయలు ట్రూడౌన్ చార్జీల మినహాయింపుగా తగ్గనుంది.

**విద్యుత్ వినియోగదారులకు ఊరట** ఇప్పటి వరకు ట్రూ అప్ చార్జీలుగా గతంలో వినియోగించిన విద్యుత్ వాడకానికి సంబంధించి ఎఫ్‌పీపీసీఏ అడ్జస్ట్‌మెంట్ కింద అదనంగా చార్జీలు విద్యుత్ బిల్లుల్లో వసూలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ తాజా నిర?యంతో ఇక నుంచి ట్రూ డౌన్ చార్జీల పేరిట ఎఫ్‌పీపీసీఏ అడ్జస్ట్‌మెంట్‌లో ఏప్రిల్ 2024 నుంచి 2025 మార్చి వరకు విద్యుత్ వినియోగానికి సంబంధించి 2025 నవంబరు నుంచి 2026 అక్టోబరు వరకు విద్యుత్ బిల్లులలో ట్రూ డౌన్ చార్జీలు పేరిట యూనిట్‌కు 13 పైసలు భారం తగ్గుతుంది. రాష్ట్రంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయటంతో పాటు విద్యుత్ వినియోగదారులకు ఊరట కలిగించేలా ట్రూ డౌన్ అడ్జస్ట్‌మెంట్‌లో భాగంగా విద్యుత్ బిల్లులలో చార్జీలు కొంత మేరకు తగ్గనున్నాయి. దీని వల్ల రాబోయే నవంబరు నెల నుంచి కొంత మేరకు విద్యుత్ చార్జీలు తగ్గనున్నాయి.

# నన్ను జైలుకు పంపాలన్నదే చంద్రబాబు లక్ష్యం: జోగి రమేశ్

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న నకిలీ మద్యం కేసులో తనపై వస్తున్న ఆరోపణలపై వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ తీవ్రస్థాయిలో స్పందించారు. ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్య అని, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ కేసులో తన పేరును ఇరికిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కేసులో తాను ఎలాంటి విచారణకైనా సిద్ధమని, అవసరమైతే లై డిటెక్టర్ పరీక్షకు కూడా వస్తానని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. తనను అన్యాయంగా జైలుకు పంపాలనే ఏకైక లక్ష్యంతోనే ఈ కుట్ర జరుగుతోందని మండిపడ్డారు.మీడియాతో మాట్లాడిన జోగి రమేశ్, ప్రభుత్వంపై పలు సూటి ప్రశ్నలు సంధించారు. "నకిలీ మద్యం కేసులో నన్ను ఇరికించాలని చూస్తున్నారు. నేను ఏ విచారణకైనా సిద్ధంగా ఉన్నాను. మీరు చెప్పిన చోటికి లై డిటెక్టర్ పరీక్షకు కూడా వస్తాను. కానీ, ఈ కేసులో మీరు సమాధానం చెప్పాల్సిన ప్రశ్నలు చాలా ఉన్నాయి" అని అన్నారు. కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అద్దేపల్లి జనార్దన్‌ను ప్రభుత్వం రెడ్ కార్పెట్ వేసి పిలిపించి, అతనితో బలవంతంగా తన పేరు చెప్పించిందని ఆరోపించారు. అసలు పోలీస్ కస్టడీలో ఉన్న నిందితుడి వీడియో బయటకు ఎలా లీక్ అయిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జనార్దన్, జయచంద్రారెడ్డి స్నేహితులని స్వయంగా చంద్రబాబే గతంలో చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. మద్యం వ్యాపారంతో సంబంధం ఉన్న వ్యక్తికి టీడీపీ టికెట్ ఎలా ఇచ్చిందని జోగి రమేశ్ నిలదీశారు. "తంబళ్లపల్లె నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన జయచంద్రారెడ్డికి మద్యం వ్యాపారం ఉందని మీకు తెలియదా? తెలిసీ అతనికి టికెట్ ఎలా ఇచ్చారు? దీని వెనుక ఎలాంటి సూట్‌కేస్ ఒప్పందాలు జరిగాయి?" అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో నిజాయతీ ఉంటే చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మంచి నీటి కుళాయిల కంటే బెల్టు షాపులే ఎక్కువగా ఉన్నాయని, ప్రభుత్వ మద్యం పాలసీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని విమర్శించారు. ఈ కేసులో తనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి తాను ఎక్కడైనా ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నానని జోగి రమేశ్ స్పష్టం చేశారు. "నేను తిరుమల వెంకన్న లేదా బెజవాడ దుర్గమ్మ సన్నిధిలో ప్రమాణం చేస్తాను. అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటికి వచ్చి అయినా ప్రమాణం చేయడానికి సిద్ధం. నాపై బురద జల్లాలనే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారు. వ్యవస్థలను అడ్డం పెట్టుకుని దుర్మార్గమైన రాజకీయాలు చేయడం మానుకోవాలి" అని హితవు పలికారు. తనపై చేస్తున్న ఆరోపణలను నిరూపించలేకపోతే చంద్రబాబు, లోకేశ్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# బీఆర్ఎస్ ఓటమికి అసలు కారణం అదే!: సీఎం రేవంత్ రెడ్డి

గత బీఆర్ఎస్ ప్రభుత్వ పతనానికి ధరణి చట్టమే ప్రధాన కారణమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ ఒక్క చట్టం వల్లే బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో సర్వేయర్లకు లైసెన్సుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.కొంతమంది దొరలు భూములపై పెత్తనం చెలాయించేందుకే గత ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తమ పార్టీ గెలుపునకు చాలా కారణాలు ఉండవచ్చని, కానీ బీఆర్ఎస్ ఓటమికి మాత్రం ధరణి మాత్రమే కారణమని ఆయన అన్నారు. తాము అధికారంలోకి వస్తే ధరణి నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామని గుర్తుచేశారు. ఆ మాట ప్రకారమే, అధికారం చేపట్టిన వెంటనే ధరణిని రద్దు చేసి 'భూ భారతి' అనే కొత్త విధానాన్ని అమలులోకి తెచ్చామని ఆయన వివరించారు.ఉద్యోగ నియామకాల విషయంలోనూ గత ప్రభుత్వంపై సీఎం విమర్శలు గుప్పించారు. వారి హయాంలో టీజీపీఎస్సీ ఓ పునరావాస కేంద్రంగా మారిందని, ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో లీక్ అయ్యేవని ఆరోపించారు. కానీ తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు. కొందరు కావాలనే కోర్టుల్లో కేసులు వేసి నియామక ప్రక్రియను అడ్డుకుంటున్నారని, అయినప్పటికీ న్యాయపోరాటం చేసి అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. త్వరలోనే గ్రూప్-3, గ్రూప్-4 నియామకాలు కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, లైసెన్సులు పొందిన కొత్త సర్వేయర్లను సీఎం అభినందించారు. చరిత్రలో భూమి కోసమే ఎన్నో యుద్ధాలు జరిగాయని, సర్వేలో చిన్న తప్పు జరిగినా ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. సర్వేయర్లందరూ బాధ్యతాయుతంగా పనిచేసి, రైతులకు అండగా నిలవాలని ఆయన సూచించారు.

**హైదరాబాద్ అభివృద్ధికి యాదవుల చేయూత అవసరం: సీఎం రేవంత్ రెడ్డి** తెలంగాణ అభివృద్ధిలో యాదవులకు సముచిత స్థానం కల్పించడంతో పాటు, వారికి రాజకీయంగా మరింత ప్రాతినిధ్యం కల్పించేందుకు తన ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దశాబ్దాలుగా యాదవ సోదరులు ఎదురుచూస్తున్న సదర్ ఉత్సవాన్ని తమ ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర పండుగగా గుర్తించిందని ఆయన ప్రకటించారు.ఆదివారం హైదరాబాద్‌లోని ఎన్‌టీఆర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించిన సదర్ ఉత్సవ వేడుకలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ నగర అభివృద్ధిలో యాదవ సమాజం పోషిస్తున్న పాత్ర ఎంతో కీలకమని అన్నారు. వారి సహకారంతోనే నగరాన్ని మరింత ముందుకు తీసుకెళ్లగలమని అభిప్రాయపడ్డారు. గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం సదర్ ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యాదవుల ఆకాంక్షను నెరవేర్చిందని తెలిపారు. "తెలంగాణ ప్రభుత్వంలో యాదవులది అత్యంత కీలకమైన పాత్ర. వారికి మరిన్ని అవకాశాలు కల్పించేందుకు పార్టీ అధిషా'నానికి సిఫార్సు చేస్తాను" అని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి యాదవులకు రాజకీయ అవకాశాలు కల్పించడంలో ముందుందని గుర్తుచేశారు. హైదరాబాద్ అభివృద్ధి, తెలంగాణ ప్రగతికి యాదవుల సహకారం ఎంతో అవసరమని, అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ప్రకటనతో సదర్ ఉత్సవ ప్రాంగణంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

# ఆ ఒక్క ఫోన్ కాల్‌తోనే ఏపీకి గూగుల్

రాష్ట్రానికి 'గూగుల్ ఏఐ డేటా సెంటర్' రావడం వెనుక కేంద్ర ప్రభుత్వ సహకారం ఎంతో ఉందని, సాక్షాత్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జోక్యంతోనే ఇది సాధ్యమైందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. తాను గూగుల్ సంస్థను ఆంధ్రప్రదేశ్‌కు రావాలని కోరినప్పుడు, కేంద్ర చట్టాల్లో కొన్ని సవరణలు అవసరమని వారు చెప్పారని గుర్తుచేశారు. ఆ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్ ద్వారా ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో మాట్లాడి ఆ చట్టాలను సవరించేలా చేశారని లోకేశ్ వివరించారు. ఈ కేంద్ర ప్రభుత్వ చొరవతోనే గూగుల్ లాంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థ ఏపీకి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ ప్రాంగణంలోని బ్రూవర్స్ పెవిలియన్ నోబుల్ డైనింగ్ రూమ్‌లో ఏపీఎన్ఆర్‌టీ ఆధ్వర్యంలో జరిగిన ఆస్ట్రేలియా తెలుగు డయాస్పోరా సమావేశానికి మంత్రి లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక విషయాలను పంచుకున్నారు.

**కేంద్ర సహకారంతోనే రాష్ట్ర ప్రగతి** కేవలం గూగుల్ మాత్రమే కాకుండా, కొప్పర్తి నోడ్, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్, ఎన్టీపీసీ గ్రీన్ ప్రాజెక్ట్, నక్కపల్లి ఫార్మాసిటీ వంటి అనేక కీలక ప్రాజెక్టులు కూడా కేంద్ర ప్రభుత్వ తోడ్పాటుతోనే రాష్ట్రంలో రూపుదిద్దుకుంటున్నాయని ఆయన తెలిపారు. ఆర్సెల్లర్ మిట్టల్ ప్రాజెక్ట్ విషయంలోనూ కేంద్రం ఇలాగే సహకరించిందని, ఒక్క జూమ్ కాల్ ద్వారా దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను అనకాపల్లికి తీసుకురాగలిగామని అన్నారు. తనకు గూగుల్ వంటి పెద్ద సంస్థలు ఎంత ముఖ్యమో, మధ్యతరహా, చిన్న తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) కూడా అంతే ముఖ్యమని లోకేశ్ స్పష్టం చేశారు.

**పవన్‌తో కలిసి 15 ఏళ్ల ప్రయాణం** జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో తమ పొత్తు ఎంతో స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతోందని లోకేశ్ పేర్కొన్నారు. పొత్తుల్లో చిన్న చిన్న సమస్యలు సహజమే అయినా, రాబోయే 15 ఏళ్ల పాటు కలిసికట్టుగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించాలన్నదే తమ ఉమ్మడి లక్ష్యమని పవన్ పదేపదే చెబుతున్నారని గుర్తుచేశారు. గత ఐదేళ్ల పాలనలో పీపీఏలు, ప్రాజెక్టులను రద్దు చేయడం వల్ల రాష్ట్రం, దేశం తీవ్రంగా నష్టపోయాయని, ఆ చేదు అనుభవం పునరావృతం కాకుండా చంద్రబాబు, పవన్ కల్యాణ్ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని నంబర్ 1 స్థానంలో నిలపడమే తమ ఏకైక అజెండా అని, తెలుగువారు మళ్లీ గర్వంగా తలెత్తుకునే రోజులు తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**ప్రవాసాంధ్రులే మన బ్రాండ్ అంబాసిడర్లు** విదేశాల్లో స్థిరపడిన తెలుగువారంతా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని లోకేశ్ పిలుపునిచ్చారు. "మీరు మీ కంపెనీలలో రాష్ట్రం గురించి మాట్లాడితే, నా కన్నా మార్కెటింగ్ సులభంగా జరుగుతుంది. ఏదైనా కంపెనీ భారత్‌లో పెట్టుబడులు పెట్టాలనుకుంటే మా దృష్టికి తీసుకురండి, ఆ డీల్ పూర్తి చేసే బాధ్యత మేం తీసుకుంటాం" అని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని, ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంలో పాలుపంచుకోవాలని కోరారు. ప్రవాసాంధ్రుల పెట్టుబడులకు మద్దతుగా ఏపీఎన్ఆర్‌టీలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి, దానిని ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డుకు అనుసంధానం చేస్తామని హామీ ఇచ్చారు. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో ఉన్న తెలుగువారికి, ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులకు ఏపీఎన్ఆర్‌టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని లోకేశ్ తెలిపారు. అనంతరం ప్రవాసాంధ్రులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో సిడ్నీలోని భారత కాన్సులేట్ జనరల్ డాక్టర్ ఎస్. జానకీ రామన్, ఏపీఎన్ఆర్‌టీఎస్ ప్రెసిడెంట్ డాక్టర్ వేమూరి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జాగృతి జనం బాట సక్సెస్ కావాలి స్వామీ

## తిరుమల వెంకన్నను వేడుకున్న కల్వకుంట్ల కవిత

'జాగృతి జనం బాట' కార్యక్రమం విజయవంతం కావాలని తిరుమల శ్రీవేంకటేశ్వరుడిని వేడుకున్నట్లు తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. శ్రీవారిని ఆమె ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఈనెల 25 నుంచి నాలుగు నెలల పాటు జాగృతి జనం బాట కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. స్వామి ఆశీస్సులతో తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్టు చెప్పారు. కాగా, దర్శనం అనంతరం కవిత శ్రీవారి ఆలయం పక్కనే ఉన్న హథీరాంజీ మఠానికి వెళ్లారు. హథీరాంజీ బరౌ ఉత్సవం సందర్భంగా మఠంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మఠాన్ని తొలగించి దుకాణ సముదాయాన్ని నిర్మించే నిర?యాన్ని వాయిదా వేసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా తిరుమలకు దర్శనానికివచ్చే బంజారా బిడ్డలకు వసతి, సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. ప్రసంగం చివరిలో కవిత నోట జై తెలంగాణతో పాటు జై ఆంధ్రా అనే నినాదం వినిపించడం విశేషం.





**జాగృతి ఐటీ విభాగం కార్యవర్గం ఏర్పాటు** తెలంగాణ జాగృతి ఐటీ విభాగం నూతన కార్యవర్గాన్ని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ఇందులో జాగృతి ఐటీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడుగా గుండెబోయిన శశిధర్‌ను గతంలోనే నిర?యించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, మహిళా ప్రతినిధులుగా.. పశుపతినాథ్, ఎల్‌కే. అశోక్ కుమార్, పద్మ, పి.శక్తిస్వరూపసాగర్, అన్నపూర? తదితరులున్నారు.

# పల్లెటూరు అందానికి పరవశం...

కేరళలోని ఓ మారుమూల పల్లెటూరి అందానికి ముగ్ధుడైన ఆయన, ఆధునిక జీవితపు హడావుడి నుంచి అక్కడి ప్రశాంతతలోకి వెళ్లాలని ఉందని తన మనసులోని మాటను పంచుకున్నారు.ఆకాంక్ష పి అనే ఓ నెటిజన్ 'దక్షిణ భారత గ్రామంలో ఉదయం' అంటూ కేరళలోని పాలాక్కాడ్ జిల్లాకు చెందిన ఓ పల్లెటూరి చిత్రాన్ని షేర్ చేశారు. పచ్చని చెట్లు, పెంకుటిల్లు, ప్రశాంతమైన వాతావరణంతో ఉన్న ఆ ఫొటో ఆనంద్ మహీంద్రాను ఎంతగానో ఆకట్టుకుంది. ఆ చిత్రాన్ని ఆయన రీపోస్ట్ చేస్తూ తన భావాలను వ్యక్తం చేశారు. "ఇది పర్యాటక ప్రాంతం కాదు, ఆ ప్రయత్నం కూడా చేయడం లేదు. కానీ నిజమైన ప్రయాణం అంటే ఇలాంటి సహజమైన అనుభూతులను మనసులో నింపుకోవడమే" అని ఆయన పేర్కొన్నారు. ఆ గ్రామంలోని నిరాడంబరత, సౌందర్యం, అక్కడి జీవన లయలో తాను మౌనంగా ఓ భాగం కావాలని కోరుకుంటున్నట్లు మహీంద్రా తెలిపారు. "చసండేవాండరర్ (ఆదివారం యాత్రికుడు)గా నేను ఈ క్షణం ఆ గ్రామంలో అడుగుపెట్టాలని కోరుకుంటున్నాను" అని ఆయన రాసుకొచ్చారు. ఆధునిక జీవితంలోని నిర్విరామ వేగం నుంచి తప్పించుకోవడానికి ఇంతకంటే గొప్ప ప్రదేశం మరొకటి ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. ఆనంద్ మహీంద్రా చేసిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. యాంత్రిక జీవితంతో విసిగిపోయిన ఎంతోమంది ఆయన అభిప్రాయంతో ఏకీభవించారు.

# మరణానికి సంబంధించిన 6 రహస్యాలు

## -వీటిని చదివితే మీరు వేరే స్థాయికి వెళ్తారు. భయంకరమైనది 'మరణం'

మంత్రాలయం అక్టోబరు20 (నందిదినపత్రిక ప్రతినిధి) మరణం ఈమాట వినగానే మనసులో కొద్దిగా భయం కలగడం సహజమే కదా. మనకు తెలియని దాని గురించి మాట్లాడ టానికి, ఆలోచించడానికి మనం సంకోచిస్తాం. కానీ మరణం అనేది జీవితానికి మరొక ముఖం. అది ఒక ముగింపు కాదు, ఒక ప్రయాణం. రండి, మరణం గురించిన కొన్ని ఆశ్చర్యకరమైన రహస్యాలను తెలుసుకుని, జీవితాన్ని మరింత అందంగా జీవించడం నేర్చుకుందాం. 1.మరణం అకస్మాత్తుగా రాదు! చాలా సందరాేలేలో మరణం అనేది అకస్మాత్తుగా జరిగే ఒక ప్రమాదంలా మనకు అనిపించవచ్చు. కానీ, నిజం అది కాదు. మన ఆయుర్దాయం మన చేతుల్లోనే ఉంది. మనం తినే ఆహారం, రోజువారీ చేసే వ్యాయామం, ఒత్తిడిని ఎదుర్కొనే విధానం వంటి మన జీవనశైలే, మనం ఎంత కాలం ఉంటామో అది నిర?యిస్తుంది. మన శరీరాన్ని ఒక బండిగా అనుకుంటే, దానికి అవసరమైన సరైన పెట్రోల్, సరైన నిర్వహణ ఇస్తే, అది ఎక్కువ దూరం నడుస్తుంది కదా? మన జీవితం కూడా అంతే.

**2.మ ృత్యువు అంచు నుంచి తిరిగి వచ్చిన వారి అనుభవం!** ఏదో ఒక ప్రమాదంలో లేదా వ్యాధిలో మరణం అంచు వరకు వెళ్లి తిరిగి వచ్చిన చాలా మంది తమతమ అనుభవాలు పంచుకున్నారు. వారందరూ చెప్పే ఒక సాధారణ విషయంఏమిటంటే, ఆసమయంలో భయంకరమైన నొప్పి ఏమీ తెలియలేదు అనేదే. దానికి బదులుగా, వర?ంచలేని ఒక విధమైన శాంతి, ప్రకాశవంతమైన కాంతి వైపు వెళుతున్నట్లుగా అనిపించడం, గాలిలో తేలియాడుతున్నట్లు అనుభవాలు కలిగినట్లు చెబుతున్నారు.

3.సంస్కృతి చెప్పే కథ!

మనం మరణాన్ని ఎలా చూస్తామనేది, మనం నివసించే ఊరు మరియు సంస్క ృతిపై ఆధారపడి ఉంటుంది. అనేక దేశాలలో మరణం ఒక ముగింపుగా చూడబడదు. ఉదాహరణకు, మన హిందూమతం, ఆత్మకు నాశనం లేదని, అది పునర్జన్మ తీసుకుంటుందని చెబుతుంది. సిక్కుమతంలో, ఆత్మదేవునితో కలుస్తుంది అని నమ్ముతారు. చనిపోయిన వారికోసం చేసే సంస్కారాలు ఒక విధమైన ఓదార్పును, మానసిక ప్రశాంతతను ఇస్తాయి. కొన్ని సంస్క ృతులలో, మరణాన్ని ఒక ఉత్సవంగానే జరుపు కుంటారు. 4.శరీరం ఇచ్చే సంకేతాలు! జీవితపు చివరి రోజులకుచేరుకుంటున్నప్పుడుమనశరీరం కొన్ని లక్షణాలను చూపడం ప్రారంభిస్తుంది. అవయవాల కార్యకలాపాలు నెమ్మదిగా తగ్గుతాయి, శ్వాస మారుతుంది. దీనిని వైద్యులు గుర్తించగలరు. ఈవిషయాలు తెలుసుకోవడం, మానసికంగా సిద్ధంగా ఉండటానికి మరియు అనవసరమైన వారికి సరైన శ్రద్ధ ఇవ్వడానికి సహాయ పడుతుంది. ఇది ఆ చివరి క్షణాలను నొప్పి లేకుండా, శాంతియుతంగా మారుస్తుంది. 5.మరణమే జీవితానికి ఉత్తమ చోదక శక్తి!మరణం గురించి ఆలోచించడం విచారకరమని అనుకోవద్దు. నిజానికి, అదే జీవితాన్ని ఉత్తమంగా జీవించడానికి మనకు లభించే అతిపెద్ద అవకాశం. జీవితం శాశ్వతం కాదని మనకుఅర్థమైనప్పుడు, చిన్న చిన్న గొడవలు,



కోపాలను దాటి, నిజమైన సంతోషాలపై ద ృష్టి పెడతాము. 6.ప్రణాళిక అనేది ప్రేమకు వ్యక్తీకరణ! తన తర్వాత జరగాల్సిన విషయాలను ప్రణాళిక చేసుకోవడానికి మనలో చాలా మంది ఇష్టపడరు. కానీ, వీలునామా రాయడం, వైద్య నిర?యాలను స్పష్టంగా చెప్పడం వంటివి, మనం మన కుటుంబంపై ఎంత శ్రద్ధ కలిగి ఉన్నామో చూపిస్తాయి. ఇది, మనకు కావలసిన వారికి మనం లేనప్పుడు ఏర్పడే మానసిక ఒత్తిడిని, భారాన్ని తగ్గించే ఒక బహుమతి. మరణం అనేది భయపడాల్సిన ఒక భూతం కాదు. అది జీవితంలో ఒక భాగం. అదిఎప్పుడైనారావచ్చు అని అర్థం చేసుకుంటే, మనకు లభించిన ఈజీవితంలోని ప్రతి క్షణాన్ని మనం సంతోషంగా, అర్థవంతంగా, ప్రేమతో జీవిస్తాం.

# దీపావళి సందర్భంగా బాణాసంచా విక్రయాలపై కఠిన నిబంధనలు

## 2 టౌన్ సిఐ వేణుగోపాల్ రెడ్డి హెచ్చరిక



నెల్లూరు అక్టోబర్ 19 నంది పత్రిక : దీపావళి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజల భద్రతను ద ృష్టిలో ఉంచుకొని పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎస్పీ అజిత వేజండ్ల, ఏ ఎస్పీ, డీఎస్పీ సూచనలు, ఆదేశాల మేరకు రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ప్రజలకు ముఖ్య సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా రక్షణకు ప్రాధాన్యతనిస్తూ దీపావళి సందరరేగా బాణాసంచా అమ్మకాలు, నిల్వ, సరఫరా విషయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వ్యాపారస్తులు జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు.అనుమతి లేని టపాసుల తయారీ, నిల్వ, విక్రయాలు నేరమని, అలాంటి వారిని గుర్తించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి వ్యాపారి, తయారీదారు తప్పనిసరిగా లైసెన్స్ పొందాలి. ప్రతి టపాసు షాపు మధ్య కనీసం 10 అడుగుల దూరం ఉండాలి. ప్రతి దుకాణంలో 200 లీటర్ల నీరు, ఇసుక డ్రమ్స్, ఫైర్ ఎక్స్టింగ్విషర్ తప్పనిసరిగా ఉంచాలి అని తెలిపారు.తయారీ కేంద్రాలు, నిల్వ గోడాముల వద్ద శిక్షణ పొందిన కార్మికులు మాత్రమే పనిచేయాలని, పిల్లలను టపాసుల తయారీ లేదా విక్రయంలో పాల్గొననివ్వకూడదని హెచ్చరించారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి, కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు.పోలీస్, ఫైర్, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తాయని, ఎక్కడైనా ఉల్లంఘనలు గమనించినట్లయితే స్థానిక పోలీస్ స్టేషన్కి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.ప్రజలు తమ పిల్లల భద్రత, ఆస్తుల రక్షణ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ రెడ్డి సూచించారు.

# రైతులందరూ సంఘటితం కావాలి







## ఎపి. రైతు సంఘం. ప్రతి రైతు, రైతు కుటుంబ సభ్యులు రైతు సంఘంలో సభ్యులుగా చేరాలి. చిన్న మల్కాపురం లో నూతనంగా రైతుసంఘం గ్రామ కమిటి ఎన్నిక.

బేతంచెర్ల అక్టోబర్ 19 ( నంది పత్రిక ). డోన్ మండలం చిన్న మల్కాపురం గ్రామంలో సీనియర్ రైతులు వట్టిగాళ్ళ మద్దిలేటీ, శ్రీ ఆంజనేయులు,బి.సోమన్న,వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామ రైతులతో శివాలయం దగ్గర ఆదివారం సమావేశం నిర్వహించడమైనది. ఈ సమావేశనికి ఎపి. రైతు సంఘం నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బరాయుడు హాజరై మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం, రైతుల సమస్యల పరిష్కారం కోసం, నిరంతరం క ృషి చేస్తున్నదని అన్నారు. రైతులు, రైతుల కుటుంబ సభ్యులు రైతు సంఘంలో సభ్యులుగా చేరాలని కోరారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా రైతులు ఐక్యం కావాలన్నారు. పాలక ప్రభుత్వాలు రైతాంగ సమస్యలను పట్టించు కోవడం లేదన్నారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరలు కూడా అందించలేని దుస్థితిలో పాలక ప్రభుత్వాలు ఉన్నాయన్నారు.ఈ ప్రభుత్వాలు, వ్యవసాయాన్ని కార్పొరేటర్ల చేతులలో పెట్టే ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు.రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులకు అప్పుల భారం పెరిగిపోతుందన్నారు. చేసిన అప్పులు తీర్చలేక,దిక్కు తోచని స్థితిలో రైతులు ఆత్మ హత్య చేసు కుంటున్నారని అన్నారు.ఈ విధానాలకు కారణం పాలక ప్రభుత్వాలే అని అన్నారు. రైతులు బాగుపడాలంటే, భారత రత్న ప్రొఫెసర్ ఎంఎస్. స్వామినాధన్ కమిషన్ సిఫార్సులను, పాలక ప్రభుత్వాలు అమలు చేయాలన్నారు. దలారీ వ్యవస్థను రూపు మాపి, పంటలను ప్రభుత్వ సంస్థల ద్వారా కొనుగోలు చేయాలన్నారు. ప్రక ృతి వైపరీత్యాల వల్ల, రైతుకు నష్టం జరిగితే, ఒక ఎకరాకు 25 వేలు రూపాయలు ఇవ్వాలన్నారు. రైతులను అప్పుల ఊబి నుండి రక్షించేందుకు, కేరళ రాష్ట్రం తరహాలో, ఎళీళీణ విముక్తి చట్టం, రైతుల పంటల ఎళీళీణాలు మాఫీ చేయాలన్నారు. దేశానికే అన్నం పెట్టే రైతులను ఆదుకోవాలని,సన్న, చిన్న కారు రైతులకు నెలకు పది వేలు రూపాయలు పింఛన్ ఇవ్వాలన్నారు.వీటన్నింటిని సాధించుకొనుటకై రైతులందరూ సంఘటితం కావలయునని కోరారు.అనంతరం జిల్లా ఉపాధ్యక్షుల సమక్షంలో నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా వి.మద్దిలేటీ, శ్రీ ఆంజనేయులు.గ్రామ కమిటి అధ్యక్షులుగా ఎ.మనోహర్, ప్రధాన కార్యదర్శిగా వి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా పి.మధుమోహన్, సహాయ కార్యదర్శిగా బి.రాహుల్ కుమార్, ట్రెజరర్ గా వి.శివరాముడుతో పాటు కమిటి సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల రైతు సంఘం కార్యదర్శి ఎ.రాజు, వెంకటేశ్వర గౌడ్, సీనియర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# జిల్లా యువజనోత్సవాలకు ఎంపీ బస్తిపాటి నాగరాజు కు ఆహ్వానం



కర్నూలు నంది పత్రిక... కర్నూలు నగర శివారులోని రవీంద్ర మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో యువజన సంక్షేమ శాఖ సెట్కూరు ఆధ్వర్యంలో ఈ నెల 22 న నిర్వహించే జిల్లా యువజనోత్సవాలకు కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ను ఆహ్వానించారు... కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలోని ఎంపీ స్వగ ృహంలో సెట్కూరు సీఈఓ డాక్టర్.వేణు గోపాల్ ఆయనకు ఆహ్వాన పత్రికను అందజేశారు...ఈ సందరరేగా యువజనోత్సవాలలో భాగంగా నిర్వహించే కార్యక్రమాలు, పోటీల గురించి సెట్కూరు సీఈఓ ఎంపీ కి వివరించారు...ఈ సందరరేగా యువజనోత్సవాలలో యువత పెద్ద సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీ నాగరాజు కోరారు..

# జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



బీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 19 నంది పత్రిక దీప కాంతులతో శోభాయమానంగా... సంప్రదాయబద్ధంగా నిర్వహించుకొనే పండగ దీపావళి. తెలుగు ప్రజలందరికీ హ ృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు. మన భారతదేశంలో చేసుకొనే ప్రతీ పండగకీ ఒక పరమార్థం ఉంది. మనకు జీవన శైలిని నేర్పుతుంది. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని నిర్వహించుకుంటాము. ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. దీపావళిని పర్యావరణహితంగా చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాను.

# టీడీపీ నేతల కుటుంబాలకు అండగా పరిటాల సునీత, శ్రీరామ్

## వివిధ కారణాలతో మృతి చెందిన వారికి నివాళులు

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం.. అండగా ఉంటానని భరోసా



అనంతపురం చీఫ్ బ్యూరో అక్టోబర్ 19నంది పత్రిక రాప్తాడు నియోజకవర్గంలో వివిధ కారణాలతో మరణించిన టీడీపీ నేతల కుటుంబాలకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అండగా నిలిచారు. ఆత్మకూరు మండలం వై.కొత్తపల్లికి గ్రామానికి చెందిన టీడీపీ ఎస్టీ సెల్ జిల్లా నాయకుడు గుజ్జల వెంకటేష్ నిన్నటి రోజు గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న సునీత, శ్రీరామ్ నేడు గ్రామంలోని వారి నివాసం వద్ద మండల నాయకులతో కలసి వెంకటేష్ భౌతిక కాయానికి నివాళు లర్పించారు. తెలుగుదేశం పార్టీ జెండాతో పాటు.. పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. 50వేలు ఆర్థిక సాయం అందజేసి.. మీ కుటుంబానికి తాము, పార్టీ వ్యక్తిగతంగానే కాకుండా అన్నివిధాలుగా అండగా ఉంటామన్నారు. మరోవైపు పంపనూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పద్మావతి భర్త రామచంద్ర అనారోగ్యంతో మరణించారు. ఆదివారం సునీత, శ్రీరామ్ గ్రామంలోని వారి నివాసానికి మండల నాయకులతో కలసి వెళ్లి పద్మావతిని పరామర్శించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇవ్వడంతో పాటు 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఏ కష్టం వచ్చిన తమ ద ృష్టికి తీసుకురావాలని..పార్టీకి మీరు అందించిన సేవల్ని మరువలేమన్నారు. పార్టీలో చాలా కీలకంగా ఉన్న నాయకులు మరణించడం చాలా బాధాకరమని.. వారికి అన్ని విధాలుగా పార్టీతో పాటు మేము అండగా ఉంటామని ఈ సందరరేగా సునీత, శ్రీరామ్ తెలిపారు...

# రాష్ట్ర ప్రజానీకానికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి,చీఫ్ బ్యూరో అక్టోబర్ 19:నంది పత్రిక రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి పండుగ సందరరేగా హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. అంధకారంపై వెలుగు విజయం సాధించిన దీపావళి పండుగ ప్రతి కుటుంబానికి ఆనందం, ఐకమత్యం, సంతోషం నింపాలని ఆకాంక్షించారు.ఈ దీపావళి ప్రతి ఇంటికి వెలుగు మాత్రమే కాదు, ఆశ, అభివ ృద్ధి, సంక్షేమం కూడా తీసుకురావాలి. మన రాష్ట్రం మరోసారి వెలుగులా ప్రకాశించడానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు గారి దూరద ృష్టి, కూటమి ప్రభుత్వ క ృషి పునాది అవుతుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ఈ ప్రభుత్వానికి ధ్యేయమని, ప్రతి నిర?యం ప్రజల భవిష్యత్తును ద ృష్టిలో పెట్టుకుని తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. రైతులు, యువత, మహిళలు, వ ృద్ధులు, ప్రతి వర్గం అభివ ృద్ధి చెందేలా సమగ్ర ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు చూపుతున్న నాయకత్వం వల్ల రాష్ట్రం మళ్లీ అభివ ృద్ధి దిశగా పరుగులు తీస్తోంది. సాంకేతికత, విద్య, వ్యవసాయం, పరిశ్రమ, ప్రతి రంగంలో ఆవిష్కరణలతో ముందుకు తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు లభిస్తున్నాయని అచ్చెన్నాయుడు అన్నారు. ప్రజల విశ్వాసం కూటమి ప్రభుత్వానికి బలమని, ప్రతి ఒక్కరి ఇంట్లో దీపాలు వెలిగేలా ఆర్థికాభివ ృద్ధి, అవకాశాలు అందించేందుకు ప్రభుత్వం క ృషి చేస్తోందని ఆయన తెలిపారు. ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగులా మారాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో నిండిపోవాలని హ ృదయపూర్వకంగా కోరుకుంటున్నానని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

# తెదేపా నేత రామకృష్ణ మృతి పార్టీకి తీరని లోటు.

## ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్.



ఎన్టీఆర్ జిల్లా, (జి.కొండూరు,)చీఫ్ బ్యూరో అక్టోబర్ 19:నంది పత్రిక తెలుగుదేశం పార్టీ నేత, ప్రముఖ న్యాయవాది లాయర్ పజ్జూరు రామక ృష? మ ృతి పార్టీకి తీరని లోటని మైలవరం ఎమ్మెల్యే వసంత క ృష?ప్రసాద్ పేర్కొన్నారు.మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలో ఆదివారం జరిగిన లాయర్ రామక ృష? దశదిన కర్మకు ఎమ్మెల్యే వసంత కృష?ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందరరేగా సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. పజ్జూరు రామక ృష? చిత్రపటానికి ఎమ్మెల్యే వసంత క ృష?ప్రసాద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత క ృష?ప్రసాద్ మాట్లాడుతూ న్యాయవాదిగా, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా, ఇటు తెలుగుదేశం పార్టీ నేతగా, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శిగా పజ్జూరు రామక ృష? ఎన్నో సేవలందించారని కొనియాడారు. ఆయన మరణం తనను కలచివేసిందన్నారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక రద్దు.



తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 19నంది పత్రిక ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక, డయల్ యువర్ కమిషనర్ దీపావళి పండుగ సందర్భంగా రద్దు చేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సోమవారం మాత్రం దీపావళి సందర్భంగా రద్దు చేస్తున్నామని, వచ్చే సోమవారం యాదావిధిగా ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక, డయల్ యువర్ కమిషనర్ నిర్వహిస్తామని తెలిపారు.లి

# అసత్య ప్రచారాలు చేస్తున్న వారిని కాలర్ పట్టుకుని నిలదీయండి

**కార్యకర్తలకు, నాయకులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన**

**అనంతపురంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**16విడుతల్లో 595 మందికి రూ.5.50కోట్లు అందజేశామన్న సునీత**

**చేతనైతే నిరూపించు ప్రకాష్ రెడ్డి.. లేకపోతే మూల్యం చెల్లించుకుంటావ్**

అనంతపురం చీఫ్ బ్యూరో అక్టోబర్, 19నంది పత్రిక వైసీపీ నాయకులు ఇష్టమొచ్చినట్టు అసత్య ప్రచారాలు చేస్తున్నారని.. ఇలాంటి వారిని కాలర్ పట్టుకుని నిలదీయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత టీడీపీ నాయకులకు సూచించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో మొత్తం 64 మంది లబ్దిదారులకు గాను 31 లక్షల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా క ృతజ్ఞతలు తెలిపారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల నుంచి సుమారు 870 మంది లబ్ధిదారులు సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారని.. వీరిలో 595మందికి 16 విడతల్లో రూ. 5.50 కోట్లు మంజూరైందన్నారు. ఇందులో రాప్తాడు నియోజవర్గంలో 429 మందికి 4.20కోట్ల రూపాయలు, ధర్మవరం నియోజకవర్గంలో 166 మందికి 1.30కోట్లు పంపిణీ చేశామన్నారు. ఎల్ఓసీ ద్వారా 8మందికి 31లక్షలు రూపాయలు మంజూరు చేసినట్టు చెప్పారు. చంద్రన్న ప్రమాద బీమా ద్వారా 11మందికి 52లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో నియోజకవర్గానికి కనీసం కోటి రూపాయలు కూడా సీఎంఆర్ఎఫ్ ఇవ్వలేదన్నారు. ఇది స్వయంగా వారి పార్టీ నాయకులే చెబుతున్నారన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ఆరోగ్యం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు డబ్బు గురించి చూడటం లేదన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ సాయం అందేలా చూస్తున్నారన్నారు. మరోవైపు సభ్యత్వ నమోదు చేసుకున్న టీడీపీ కార్యకర్తల కుటుంబాల వారికి అనుకోని ప్రమాదం ఏదైనా జరిగిదే 5లక్షల రూపాయల సాయం అందుతోందన్నారు. నియోజకవర్గంలో గత 16నెలలుగా ఇలాంటి అనేక సంక్షేమ, అభివ ృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే.. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డితో పాటు వైసీపీ నాయకులు ఇష్టమొచ్చినట్టు విమర్శలు చేస్తున్నారన్నారు. మహిళ అని కూడా చూడకుండా మాట్లాడుతుంటే.. మనం మౌనంగా ఉండటం సరికాదన్నారు. వైసీపీ నాయకులు చెప్పే ప్రతిమాటకు ధీటైన సమాధానం ఇవ్వాలన్నారు. 900ఎకరాలు కబ్జా అంటూ ప్రకాష్ రెడ్డి ఆరోపణలు చేస్తున్నారని.. దీనికి ఒక్క



ఆధారమైన చూపించగలరా అని సవాల్ విసిరారు. ఇలాంటి అనేక అసత్యాలు తనతో పాటు శ్రీరామ్ పై ప్రచారం చేస్తున్నారన్నారు. దీనిపై ప్రతి టీడీపీ నాయకుడు, కార్యకర్త స్పందించాలన్నారు. పరిటాల కుటుంబం ఒకరికి ఇచ్చేదే కానీ.. తీసుకునేది కాదన్న వాస్తవాన్ని చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. నోరు ఉంది కదా.. ఏది మాట్లాడినా చెల్లుతుందనుకుంటే.. దానికి తగిన మూల్యం కూడా చెల్లించుకోక తప్పదని ఎమ్మెల్యే సునీత వార్నింగ్ ఇచ్చారు. 900ఎకరాలు కాదు.. కనీసం 9అడుగులు తాము ఆక్రమించినట్టు చూపించు అని సవాల్ విసిరారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని నీలాగా నీ సోదరుల్లాగా అక్రమంగా, దౌర్జన్యంగా సంపాదించుకునే తీరు మాదికాదన్నారు. ఐదేళ్ల పాటు దోపిడీ చేసిన డబ్బుతో హైదరాబాద్, బెంగళూరులో ఆస్తులు పోగేసి.. మళ్లీ ఇక్కడికొచ్చి ఇళ్లు లేదంటూ పేద అరుపులు అరుస్తున్నారని విమర్శలు చేశారు. అంతా నీలాగా అక్రమంగా సంపాదిస్తారనుకోవద్దంటూ ప్రకాష్ రెడ్డికి హితవు పలికారు....

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సవిత.





అనంతపురం చీఫ్ బ్యూరో అక్టోబర్ 19 నంది పత్రిక సీఎంఆర్ఎఫ్ సంబంధించిన 17 మంది లబ్దిదారులకు 8,19,149 రూపాయలు చెక్కులను మంత్రి సవిత అందజేశారు. ఆదివారం నాడు మంత్రి సవిత

**పెనుకొండకు సంబంధించిన సంబంధించిన లబ్ధిదారులు** లబ్ధిదారులు 1) మహబూబ్ బాషా 57,619 2) గొందిపల్లి శ్రీనివాసులు 1,42,747 3) గుట్టురు హరిజన రామాంజనేయలు 13,000 4) సోమందేపల్లి లక్ష్మీదేవి 80,857 గోరంట్ల5)గుంతపల్లి గొల్ల చంద్రమ్మ 37,142 6)గుంతపల్లి ప్రతాప్ 73,554 7)సిరగవాండ్ల పల్లి శైలజ 47,194

పరిగి 8) శ్రీరంగరాజుపల్లి ఆదిలక్ష్మమ్మ 26,741 9)నరసాపురం భార్గవి 14,000 10) ఎర్రగుంట అనిత 16,441 11) పి నరసాపురం నరసమ్మ 72,686 12) శాసనకోట మాధవి 20,000 13) బసవనపల్లి మేఘన 18,460 రొద్దం 14) గోని మేకలపల్లి ధనుష్ 25,000 15) పెడకోడిపల్లి బాబు 140,708 16) కలిపి శ్రీదేవి 15,000 17 )కలిపి జాబిఉల్లా18,000 మొత్తం 17 మంది లబ్ధిదారులకు 8,19,149 ( ఎనిమిది లక్షల 19 వేల నూట నలభై తొమ్మిది రూపాయలు ) మంత్రి సవిత చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు .. ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో సీఎంఆర్ఎఫ్ సహాయం మాకు నిజమైన భరోసాగా నిలిచింది. వైద్య ఖర్చుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న మా కుటుంబాలకు ఇది ఆశాకిరణంగా మారింది. ఈ సహకారం అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు బాబు నాయుడుకు, కూటమి ప్రభుత్వానికి ,మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు...





# కూటమి ప్రభుత్వం వచ్చాక పల్లెల్లో సమగ్రాభివ ృద్ధి....





**పెదపళ్ళ, పినపళ్ళ గ్రామాల్లో రూ.1.07 కోట్ల నిధుల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు....**

**17మంది మహిళలకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ....**

కొత్త పేట చీఫ్ బ్యూరో అక్టోబర్ 19 నంది పత్రిక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పల్లెలు అభివ ృద్ధితో కలకల్లాడుతున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. గ్రామాభివ ృద్ధితోనే దేశాభివ ృద్ధి సాధ్యమని గాంధీజీ చెప్పిన మాటను ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేత ృత్వంలోని కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తుందన్నారు. ఆదివారం ఆలమూరు మండలం పెదపళ్ళ, పినపళ్ళ గ్రామాల్లో రూ.1.07 కోట్ల రూపాయలతో చేపట్టిన పలు అభివ ృద్ధి పనులను కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ తో కలసి ఆయన ప్రారంభించారు. ముందుగా మండల పరిషత్ నిధులు రూ. 10 లక్షలతో నిర్మించిన పినపళ్ళలో సీసీ రహదారిని ప్రారంభించారు. అనంతరం పెదపళ్ళలో రూ.35లక్షల మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు, రూ.5లక్షల గ్రామపంచాయతీ నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయం నూతన భవనాన్ని ప్రారంభించారు. మండల పరిషత్ నిధులు రూ.5 లక్షలతో గ్రావెల్ తో లెవిలింగ్ చేసిన పంచాయితీ గ్రౌండ్, సంత మార్కెట్ స్థలాన్ని ప్రారంభించారు. అనంతరం రూ. 15లక్షల మండల పరిషత్తు నిధులతో పెదపళ్ళ నుండి పినపళ్ళ వరకూ నిర్మించిన లింక్ గ్రావెల్ రోడ్డును ప్రారంభించారు. మహాత్మా గాంధీ



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రూ.17లక్షలతో నిర్మించిన పల్లె పండగా సి.సి రోడ్లు ప్రారంభించారు. ఎస్సీ ఏరియాలో రూ.10లక్షల సర్వ శిక్ష అభియాన్ నిధులతో నిర్మించిన మండల ప్రాథమిక పరిషత్ పాఠశాల ప్రహారీని ప్రారంభించారు. పంచాయతీ నిధులు రూ.5లక్షలతో ఓసీ, బీసీ ఏరియాలో నిర్మించిన సి.సి డ్రైన్ ను ప్రారంభించారు. మండల పరిషత్ నిధులు రూ.5లక్షలతో మహిళా మండలి వీధిలో అండర్ గ్రౌండ్ సి.సి. డ్రైన్ ను ప్రారంభించారు. 17మంది మహిళలకు ఇండ్ల స్థలాల పట్టాలను అందజేశారు.

## అక్టోబర్ 20వ తేదీ సోమవారం నిర్వహించే "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం"రద్దు.

**జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .**

**జిల్లా ప్రజలకు , పోలీసులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన... జిల్లా ఎస్పీ .**



కర్నూలు నంది పత్రిక.... అక్టోబర్ 20 వ తేది సోమవారం దీపావళి పండుగ (ప్రభుత్వ సెలవు దినం కావడంతో) సంధర్భంగా కర్నూలు కొత్తపేటలో ని కర్నూల్ రెండవ పట్టణ పోలీసు స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జరగబోయే " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) "ను రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా ఎస్పీ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక " కార్యక్రమానికి రావొద్దని తెలిపారు. జిల్లా ప్రజలు ( ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక గా దీపావళి

**జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



కర్నూలు, నంది పత్రిక ....ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక గా జరుపుకుంటున్న దీపావళి పండుగ సందరరేగా ప్రజల జీవితాల్లో చీకట్లు తొలగి,వెలుగులు నిండాలని, ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో విరాజిల్లాలని కలెక్టర్ ఆకాంక్షించారు. పెద్దల సమక్షంలో పిల్లలు బాణాసంచాను కాల్చే విధంగా చూసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా సురక్షితమైన వాతావరణంలో దీపావళి పండుగను జరుపుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు..

# ఆత్మకూరు సబ్ డివిజన్ నందు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహణ






**-సరైన ధ్రువపత్రాలు లేని 12మోటర్ సైకిల్లు,20 లీటర్ల నాటు సారాయి,24 క్వార్టర్ బాటిల్లు స్వాధీనం**

ఆత్మకూరు. అక్టోబర్ 19 . (నంది పత్రిక ):నంద్యాల జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ,చట్టవ్యతిరేక కార్యకలాపాల నియంత్రణ, ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాలమేరకు ఆత్మకూరు డిఎస్పి రామంజినాయక్ సూచనలతో ఆత్మకూరు రూరల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి మరియు వెలుగోడు సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ ఆధ్వర్యంలో అబ్దుల్లాపురం గ్రామం నందు మరియు నందికొట్కూర్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో షికారి పేట నందు నేటి తెల్లవారుజామున కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా రౌడీ షీటర్లు, నేరచరిత్ర గలవారు, అనుమానితుల ఇళ్లలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలలో సరైన ధ్రువపత్రాలు లేని 12 మోటర్ సైకిల్లు సుమారు 20 లీటర్ల నాటు సారాయిని 24 క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. తనిఖీల అనంతరం ప్రజలతో సమావేశం నిర్వహించి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, మరియు రోడ్డు ప్రమాదాలు, సైబర్ క్రైమ్ నేరాలు, సిసి కెమెరాల ప్రాధాన్యత,ప్రస్తుతం సమాజంలో జరిగే నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉన్న మరియు ఏదైనా తక్షణ పోలీసు సహాయం కావాలన్నా వెంటనే 112 నంబర్ కు కాల్ చేసి పోలీసు వారి సహాయం పొందవచ్చునని తెలియజేశారు. నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ కొరకు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని ప్రజలు పోలీసులకు సహకారం అందించాలని ఇన్స్పెక్టర్లు విజ్ఞప్తి చేశారు.



## హజ్రత్ మౌలానా హాఫీజ్ పీర్ షబ్బీర్ మ ృతికి మంత్రి ఎన్ఎండి ఫరూఖ్ నివాళులు




నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 19 . (నంది పత్రిక ):జమియత్ ఉలేమా ఎ హింద్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్సీ మరియు హజ్ కమిటీ చైర్మన్ హజ్రత్ మౌలానా హాఫీజ్ పీర్ షబ్బీర్ మ ృతి పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ, న్యాయ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూఖ్ తీవ్ర దిగ్రారేతి వ్యక్తం చేశారు. ఈ సందరరేగా మంత్రివర్యులు ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు ఈ సందరరేలో ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ హజ్రత్ మౌలానా హాఫీజ్ పీర్ షబ్బీర్ మరణం ముస్లిం సమాజానికి మరియు రాష్ట్రానికి తీరని లోటని పేర్కొన్నారు. మతపరమైన, సామాజిక, రాజకీయ రంగాలలో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎమ్మెల్సీగా, హజ్ కమిటీ చైర్మన్గా ఆయన చేసిన క ృషి ఎంతో గొప్పదని, మైనార్టీల సంక్షేమానికి ఆయన ఎల్లప్పుడూ క ృషి చేశారని గుర్తు చేసుకున్నారు. మంత్రి ఎన్ఎండి ఫరూఖ్ దివంగత మౌలానా పీర్ షబ్బీర్ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని అల్లాహ్ను ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు, అనుచరులకు మరియు అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ప్రజల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కండి





నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 19 . (నంది పత్రిక ):నంద్యాల జిల్లాలోని మున్సిపాలిటీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని సూపర్ పథకాల అమలుపై ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని పట్టణ పౌర సంఘాల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ సిహెచ్ బాబురావు గారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు స్థానిక టి. నరసింహయ్య భవన్లో నిర్వహించిన జిల్లాలోని పట్టణాల ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో నంద్యాల డోన్ ఆత్మకూరు నందికొట్కూరు ఆళ్లగడ్డ బేతంచెర్ల మున్సిపాలిటీల నుంచి ముఖ్య కార్యకర్తలు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ పౌర సంఘాల సమాఖ్య జిల్లా నాయకులు వి. ఏసురత్నం, లక్ష్మణ్,నరసింహులు, పి. వెంకటలింగం లతో పాటు పట్టణ నాయకులు జైలాన్, సుబ్బారావు, రవి, బుజ్జి, వెంకటేశ్వర్లు, సాయి,వంశీ లతో పాటు వంద మంది కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పట్టణ పౌర సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్య సిహెచ్ బాబురావు మాట్లాడుతూ ఇటీవల నరేంద్ర మోడీ కర్నూలు, నంద్యాల జిల్లాకు వచ్చిన సందర్భంగా ఎంతో మంది ప్రజలు ఈ జిల్లాల అభివృద్ధి కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తారేమో అని అనుకున్నారని కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని పొగడడానికి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఉన్నారు తప్ప రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు ఏమాత్రం అడగకపోవడం ప్రధానమంత్రి ఇవ్వకపోవడం ప్రధాని పర్యటన మొత్తం పూర్తిగా పొగడ్తల కోసమే పెట్టినట్లుగా ఉంది తప్ప ప్రజలకు ఉపయోగపడే విధంగా లేదని,ప్రజలను సమీకరణ చేసేందుకు సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్ అని చెప్పి పేదలు కొనుక్కునే ఏ ఒక్క సరుకు పైన కూడా ధరలు తగ్గకపోవడం ప్రజలకు కనపడుతుందని, మోసపూరితమైన మాటలతో ప్రధాని మోడీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంటే దానికి వంత పాడుతున్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం చాలా దుర్మార్గమని, ముఖ్యంగా జిఎస్టి ద్వారా ప్రజలకు కొంత మేలు కూడా జరగలేదని, జిఎస్టి తగ్గింపు వలన ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని 100లక్షల కోట్లు వసూలు చేసి 48 వేల కోట్లు తగ్గించినామని చెప్పుతున్నారు అంటే ఎంత ప్రజలను మోసం చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందుకు ప్రజలకు పట్టణంలో ఉన్న సమస్యల పైన ఒక ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని చెప్పి 16 నెలల కాలంలో ఏ ఒక్క పట్టణానికి తగిన ప్రణాళికను రూపొందించకపోవడం ఎంతవరకు చూసిన చంద్రబాబును పవన్ కళ్యాణ్ పొగడము పవన్ కళ్యాణ్ ను చంద్రబాబు పోగడటం తప్ప రాష్ట్రం లో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యల పైన ఏమాత్రం శ్రద్ధ పెట్టడం లేదని ముఖ్యంగా ఇప్పటికే పెండింగ్లో ఉన్న టీడ్కో ఇండ్లను పూర్తి చేసి ప్రజలకు ఉచితంగా అందించాలని, ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పట్టణంలో నిరుపేద లందరికీ రెండు సెంట్ల స్థలాలను ఇవ్వాలని, నేటి వరకు ఇవ్వకుండా రానున్న మూడేళ్ల కాలంలో 25 లక్షలు, 30 లక్షలు పూర్తి చేస్తామని ప్రగల్బాలు పలకడం అంటే ప్రజలను మోసగించడమేనని ఇప్పటికైనా త్వరితగతిన ప్రజలకు రెండు సెంట్లు స్థలం ఇచ్చి ఇల్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నంద్యాల పట్టణంలో చామకాలువ కుందూ నది, మద్దిలేరు వాగుల వెంట వరద రక్షణ గోడను నిర్లక్ష్యం చేయడం వలన ఎప్పుడు వరద వచ్చినా ప్రజలు నీటిలో కూరుకుపోతున్నారని సమస్యను పరిష్కరించకుండా పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, నంద్యాల జిల్లా కేంద్రం ఏర్పాటైన తర్వాత ప్రజల సంఖ్య పెరిగిందని దానికి అనుగుణంగా పట్టణంలో కాలువలు ఏర్పాటు చేయాలని అండర్ గ్రౌండ్ డ్రైనేజీని ఎన్నిక లో ఇచ్చిన హామీ మేరకు పూర్తిచేసి నంద్యాల పట్టణాన్ని జిల్లా కేంద్రం అనుకునే రీతిలో తయారు చేయాలని అన్నారు. రానున్న కాలంలో నంద్యాల జిల్లాలోని అన్ని పట్టణాల్లో పట్టణ పౌర సంఘాల

సమాఖ్య ఆధ్వర్యంలో వార్డు ప్రజలను ఎక్కడికక్కడ సమీకరించి పోరాటాలు చేస్తామని, ప్రభుత్వం కళ్లు తెర్చుకోకుంటే పతనం తప్పదని హెచ్చరించారు. పట్టణ సమస్యల పైన కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసి ప్రజా సమస్యలను పరిష్కారం దిశగా తీసుకువెళ్లే లా మన పోరాటాలు ఉండాలని నిర్దేశించారు.

# నాగలూటి గని కార్మికుల సమస్య ముఖ్యమంత్రి దృష్టికి.

### నాపరతి గనుల్లో రాయల్టీ ఆపాలి.

### మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి



నందికొట్కూరు. అక్టోబర్ 19 . (నంది పత్రిక ):నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని నాపరతి గనుల్లో ప్రభుత్వం వసూలు చేస్తున్న రాయల్టీనీ వెంటనే ఆపాలని, నాపరతి గనుల్లో పనిచేస్తున్న నిరుపేద గని కార్మికులను ప్రభుత్వమే ఆదుకోవాలని, నాగలూటి గని కార్మికుల సమస్య రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దృష్టికి తీసుకొని పోదామని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. ఆదివారం నాగలూటి గ్రామంలో దామగట్ల, బ్రాహ్మణ కొట్కూరు, మిడ్తూరు, పీరసరావుపేట, నాగలూటి తదితర గ్రామాల నాపరతి గని కార్మికుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంకు ముఖ్య అతిథిగా పాల్గొన్న బైరెడ్డి రాజశేఖరరెడ్డి రెడ్డి మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కాడని గని కార్మికుల నుంచి గనుల శాఖ రాయల్టీ వసూలు చేయడం అన్యాయమన్నారు. నాపరతి గనుల్లో పనిచేసే కార్మికులకు ప్రభుత్వమే ప్రత్యేక రాయితీ ఇచ్చి ఆదుకోవాల్చిందిపోయి, గని కార్మికుల నుంచే ప్రభుత్వం రాయల్టీ వసూలు చేయడం సరికాదన్నారు. వేలాది కుటుంబాలు తమ ఇల్లు, పొలాలు తాకట్టు పెట్టి వివిధ బ్యాంకులలో అప్పుచేసి ట్రాక్టర్లు కొని ఈ నాపతి గనులపై ఆధారపడ్డారనీ, రాయల్టీ కారణంగా నాగలుటి ప్రాంతంలో నాపరతి గనులు మూతపడితే నందికొట్కూరు నియోజకవర్గంలో వేలాది గని కార్మికుల కుటుంబాలు ట్రాక్టర్ల కోసం తెచ్చుకున్న అప్పు కట్టలేక, జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడాల్చి వస్తుందని, మీ కష్టం, నష్టం, మీకు జరుగుతున్న అన్యాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి , రాష్ట్ర గనుల శాఖ, భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికీ తాను తీసుకెళ్లుతానని, మీకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటానని, ప్రభుత్వం ఆదుకోకుంటే అవసరమైతే న్యాయ స్థానం కడప తట్టుదామని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి నాగలూటి గని కార్మికులకు హామీ ఇచ్చారు.

# ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లలో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవాలి







### -డా. జి. రామకృష్ణరెడ్డి

నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 19 . (నంది పత్రిక ):రామకృష? డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి), నంద్యాలలో సుంక్రియోన్ కన్సల్టింగ్ హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్న్‌షిప్-కమ్-ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యక్షులు డా. జి. రామకృష? రెడ్డి, అకడమిక్ డీన్ ఏ.ఎస్. ప్రగతి రెడ్డి, ప్రిన్సిపల్ డా. కె.బి.వి. సుబ్బయ్య హాజరయ్యారు.కంపెనీ తరఫున మేనేజింగ్ డైరెక్టర్లు శ్రీనివాస్ ,పద్మ , కంపెనీ మేనేజర్ వినీత్ ,మేనేజర్ లు అయిన కళ్యాణి ,భావన ,ప్రియ , కంపెని టీం లీడర్స్ అయిన హరీష్ , వంశి , సతీష్ , అరుణ , దీప్తి , నిధి రఘురాం పాల్గొన్నారు.ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో మొత్తం 164 మంది విద్యార్థులు పాల్గొనగా, మొదటి రౌండ్‌లో 82 మంది అర్హత సాధించి, చివరగా 38 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారికి వార్షిక వేతనం రూ.1.75 లక్షలు ం ఇన్సెంటివ్స్, అలాగే డిన్నర్ మరియు స్నాక్స్ సదుపాయం కూడా కల్పించబడింది.ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షులు డా. జి. రామకృష? రెడ్డి మాట్లాడుతూ, “ఇటువంటి ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లలో పాల్గొని విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవాలి. ఇవి విద్యార్థుల వ్యక్తిగత అభివృద్ధికి, కుటుంబ ఆర్థిక స్థితి మెరుగుపరచడానికి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి దోహదపడతాయి” అని అన్నారు. అకడమిక్ డీన్ ఏ.ఎస్. ప్రగతి రెడ్డి మాట్లాడుతూ, “ఇలాంటి డ్రైవ్‌లలో పాల్గొనడం ద్వారా విద్యార్థులు స్టేజ్ ఫియర్‌ని తగ్గించుకోవచ్చు. ఈ అనుభవం భవిష్యత్ ఇంటర్వ్యూలలో వారికి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది” అని పేర్కొన్నారు.ప్రిన్సిపల్ డా. కె.బి.వి. సుబ్బయ్య మాట్లాడుతూ, “ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్ ద్వారా విద్యార్థులు మల్టీనేషనల్ కంపెనీలలో ఉద్యోగావకాశాలు పొందే అవకాశం పెరుగుతుంది. మా కళాశాల విద్యార్థుల కెరీర్ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తుంది” అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్లేస్‌మెంట్ అధికారులు డా. యు.వి.ఎస్. కుమార్ మరియు కె.ఎస్. కుమార్ సమన్వయం చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు హృదయపూర్వక అభినందనలు తెలియజేసరు.



## మైనారిటీల అభ్యున్నతికి కృషి చేస్తున్న వారికి ‘కంపానియన్‌షిప్ ఇన్ స్పోర్ట్స్ అండ్ ఫిట్‌నెస్’ అవార్డులు



విజయవాడ, 19 అక్టోబర్ 2025:కంపానియన్‌షిప్ ఇన్ స్పోర్ట్స్ అండ్ ఫిట్‌నెస్’ సంస్థ ఆధ్వర్యంలో విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అట్టహాసంగా అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. క్రీడలు, ఫిట్‌నెస్ రంగాలలో విశేష కృషి చేసిన మరియు ముస్లిం మైనారిటీల అభ్యున్నతి కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న పలువురు ప్రముఖులకు ఈ సందర్భంగా అవార్డులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ మరియు న్యాయశాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరై అందజేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఈ అవార్డు గ్రహీతలంతా మైనారిటీ కమ్యూనిటీకి చెందినవారై ఉండడం చాలా సంతోషంగా ఉందన్నారు . వీరంతా తమ వృత్తిపరమైన రంగాలతో పాటు, తమ సమాజానికి సేవ చేయడంలోనూ ముందున్నారని . ముఖ్యంగా ముస్లిం కమ్యూనిటీ విద్య, ఆరోగ్యం, క్రీడలు వంటి రంగాలలో అభివృద్ధి సాధించేందుకు వీరు అందిస్తున్న సహకారం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు . మైనారిటీ కమ్యూనిటీ నుంచి వచ్చిన ఈ విజేతలు ఇతరులకు ఆదర్శప్రాయులని కొనియాడారు. క్రీడలు, ఫిట్‌నెస్ ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు, సామాజిక సేవకు అంకితం కావాలనే సందేశాన్ని ఈ అవార్డులు ఇస్తున్నాయని పేర్కొన్నారు.అలాగే ప్రస్తుతం వీరి సేవలు గుంటూరు , విజయవాడ , విశాఖపట్నం ప్రాంతాలలో ఉన్నాయని ఈ సేవలను మరింత అభివృద్ధి చేసి రాయలసీమ ప్రాంతంలో మైనార్టీలు ఎక్కువగా ఉండే నంద్యాల , కర్నూలు , కడప లాంటి ప్రాంతాలలో కూడా వీరి సేవలను విస్తరింప చేయాలని దానికి కావాల్సిన సహాయ సహకారాలు పార్టీలకు అతీతంగా తాము అందిస్తామని మంత్రి ఫరూక్ తెలిపారు.కంపానియన్‌షిప్ ఇన్ స్పోర్ట్స్ అండ్ ఫిట్‌నెస్’ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజానికి నిస్వార్థంగా సేవలందిస్తున్న వ్యక్తులను గుర్తించి, గౌరవించడమే తమ లక్ష్యమని తెలిపారు.భవిష్యత్తులోనూ ఇటువంటి స్ఫూర్తిదాయక కార్యక్రమాలను కొనసాగిస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమం అవార్డు గ్రహీతలు, వారి కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.




## 143గో రద్దుకార్యక్రమం విజయవంతం చేయండి



కర్నూలు నంది పత్రిక.... సోమవారం కడప ఆర్ డి ఆఫీస్ దగ్గర 143 %+ూ% రద్దు చెయ్యాలి అని ధర్నా కార్యక్రమమునకు ఏఎన్ఎం లూ ఎం పి హెచ్ ఎస్ ఎఫ్ అండ్ ఎంపీహెచ్ఎస్ మెయిల్స్అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలి అని కోరుచున్నాము మాధవ రాజు కర్నూలు జిల్లా ప్రెసిడెంట్ ఏపీ తెలుగు నాడు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ పిలుపునిచ్చారు.

## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు రాచమడుగు చందు, రాచమడుగు సుందర్



నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 19 . (నంది పత్రిక ):: జనసేన నాయకులు రాచమడుగు చందు, రాచమడుగు సుందర్ జిల్లా ప్రజలకు, జనసైనికులకు, కూటమి ప్రతినిధులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవలో ఎల్లప్పుడూ నిమగ్నమై ఉండే తాము, ఈ దీపావళి పండుగ ప్రతి ఇంటికి ఆనందం, వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తున్నామని వారు పేర్కొన్నారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగ జరుపుకుంటామని, ఈ పండుగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని రాచమడుగు బ్రదర్స్ ఆకాంక్షించారు. పెద్దల పర్యవేక్షణలోనే పిల్లలు బాణాసంచా కాల్చాలని, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, వెలుగులతో కళకళలాడాలని కోరుతూ రాచమడుగు చందు, రాచమడుగు సుందర్ ప్రజలకు, జనసేన కార్యకర్తలకు, కూటమి నాయకులకు హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## చంద్ర ప్రకాశం

“విజయవాడలో ఇక ప్రతి శని, ఆదివారాలు వినోదాత్మక ఈవెంట్స్ జరుపుకోండి. మీకు నచ్చిన పని చేసి ఎనర్జీని చార్జ్ చేసుకోండి. మిగిలిన రోజుల్లో రెట్టించిన ఉత్సాహంతో పని చేయండి” అంటూ నగర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. పున్నమి ఘాట్‌లో ఆదివారం నిర్వహించిన సూపర్ జీఎస్టీ – . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ‘విజయవాడలో ఉండేవాళ్లు ప్రపంచంలో బ్రహ్మాండంగా రాణిస్తున్నారు. మీతో పుట్టిన వాళ్లు పేదరికంలో ఉన్నారు. అలాంటి వారిని పీ4 బాధ్యతగా తీసుకోవాలి’ అని విజ్ఞప్తి చేశారు. ఘంటసాల పవన్‌కుమార్ బృందం సమర్పించిన నరకాసుర వధ నృత్య రూపకాన్ని ఆసక్తిగా తిలకించారు. ఆ తర్వాత జరిగిన సభలో చంద్రబాబు జీఎస్టీ ప్రయోజనాల గురించి వివరించారు.

# రాయలసీమ సాగునీటి సమితి ఆధ్వర్యంలో అక్టోబర్ 24 న నంద్యాలలో బహిరంగసభ

**-రాయలసీమ సాగునీటి హక్కుల పరిరక్షణే ధ్యేయంగా బహిరంగసభ**

**-బహిరంగసభకు ఆంధ్ర ఉద్యమాల ఐక్యవేదిక నాయకులు వడ్డే, మహదేవ్ మరియు కోస్తా, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రజాసంఘాల నాయకులు**

**-సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చిన బొజ్జా దశరథరామిరెడ్డి**

నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 19 . (నంది పత్రిక ):రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో, ఆంధ్ర ఉద్యమాల ఐక్యవేదిక భాగస్వామ్యంతో అక్టోబర్ 24, 2025 న నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్‌లో ఉదయం 9:00 గంటలకు బహిరంగ సభ నిర్వహించబడుతోంది. ఈ సభకు ఐక్యవేదిక చైర్మన్ వడ్డే శోభనాద్రీశ్వరరావు, కన్వీనర్ మహాదేవ్, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంత ప్రజా సంఘాల నాయకులు పాల్గొననున్నారు. ఈ బహిరంగసభను ప్రజలు విజయవంతం చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం నంద్యాల సమితి కార్యాలయంలో కార్యవర్గ సభ్యులతో కలిసి బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కోసం రాయలసీమ రైతులు 60 వేల ఎకరాలు త్యాగం చేసినప్పటికీ, ప్రాజెక్టు రూపకల్పనలో రాయలసీమకు తీరని ద్రోహం జరిగిందని ఆయన గుర్తుచేశారు. ఈ అన్యాయాన్ని సరిదిద్దేందుకు నాలుగు దశాబ్దాల క్రితం ఎస్ఆర్బిసి హంద్రీనీవా, గాలేరు-నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులు ప్రారంభించబడ్డాయని పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టులు బచావత్ ట్రిబ్యునల్ లేదా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం అనుమతులు పొందినవని ఆయన వివరించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా సుమారు మూడు లక్షల ఎకరాలను భూసేకరణ ద్వారా రైతులు త్యాగం చేశారని, వాటి ద్వారా రాయలసీమలో 14 లక్షల ఎకరాలకు నీరు అందాల్సి ఉన్నప్పటికీ, ప్రస్తుతం కేవలం రెండు లక్షల ఎకరాలకు మాత్రమే కాలువల ద్వారా నీరు చేరుతోందని తెలిపారు. మరో రెండు లక్షల ఎకరాలకు రైతులు ఇంజన్ల సాయంతో నీరు తోడుకోవాల్సి వస్తోందనీ , మిగిలిన పది లక్షల ఎకరాల రైతులు నీటి చుక్క కోసం ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారనీ, నీటి కోసం రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు పాలకులకు అగుపించడం లేదా అని బొజ్జా ఆగ్రహం వ్యక్తం చేశారు.పెండింగ్‌లో ఉన్న 5 నుండి 10 శాతం పనులు పూర్తి చేస్తే, మొత్తం ఆయకట్టుకు నీరు అందే అవకాశం ఉందని వివరించారు. అయితే, ఈ పనులకు కేవలం 5,000 నుండి 10,000 కోట్ల రూపాయల నిధులు అవసరమయ్యే స్థితిలో ఆ నిధులను విడుదల చేయని పాలకులు 90 వేల కోట్ల రూపాయలతో గోదావరి బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం, నిప్పులవాగు, గాలేరు, కుందూనది విస్తరణ పేరుతో కొత్త భూసేకరణలు చేయడం తీవ్రమైన అన్యాయమని ఆయన విమర్శించారు.రాయలసీమ నీటి హక్కులను రక్షించేందుకు, రాయలసీమకు న్యాయం జరిగేలా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ బహిరంగ సభను నిర్వహిస్తున్నాము," అని బొజ్జా తెలిపారు.క్రింద పేర్కొన్న డిమాండ్ల సాధనకై అక్టోబర్ 24న నంద్యాలలో జరిగే బహిరంగ సభలో ప్రజలందరూ పాల్గొని ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని బొజ్జా దశరథరామిరెడ్డి పిలుపునిచ్చారు.డిమాండ్లు: పెండింగ్‌లో ఉన్న అన్ని రాయలసీమ సాగునీటి ప్రాజెక్టు పనులు, పంటకాలువల నిర్మాణాలు తక్షణమే పూర్తి చేయాలి.శ్రీశైలం ప్రాజెక్టు విధివిధానాలను అమలు చేయాలి.శ్రీశైలం ప్రాజెక్టు నుంచి రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు బచావత్ ట్రిబ్యునల్ మరియు రాష్ట్ర విభజన చట్టం కల్పించిన హక్కులను అమలు పరచాలి.నిప్పులవాగు, గాలేరు%--%నగరి, కుందూనది విస్తరణ పనులను తక్షణమే ఆపాలి.రాజోలి, జోలదోరాశి తదితర రిజర్వాయర్ల నిర్మాణానికి సేకరించిన భూములకు తక్షణమే పరిహారం విడుదల చేయాలి.రాయలసీమ ఆయకట్టు స్థిరీకరణకు అవసరమైన రిజర్వాయర్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలి.ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు వై. యన్. రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, చెరుకూరి వెంకటేశ్వర నాయుడు, నాగప్ప పెద్ద ఉశేని, బెక్కం చిన్న రామక ృషా?రెడ్డి, కొమ్మా శ్రీహరి, మహేశ్వర రెడ్డి, మహబూబ్ భాష, క ృష?మోహన్ రెడ్డి, భాష్యం సుబ్బనరసయ్య, ఏరువ రామిరెడ్డి, నిట్టూరు సుధాకర్ రావు, భాస్కర్ రెడ్డి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, జిల్లా కలెక్టర్

నంద్యాల, నంది పత్రిక జిల్లా బ్యూరో, అక్టోబర్ 19:- వెలుగుల పండుగ దీపావళి సందర్భంగా జిల్లా ప్రజలు కుటుంబ సభ్యులతో ఆనందంగా, సురక్షితంగా పండుగ జరుపుకోవాలని జిల్లా ఇన్చార్జి మరియు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ లు ఆదివారం ఒక ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్, నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి, ఎంఎల్సీలు, ఎమ్మెల్యేలు దీపావళి పండుగ పర్వదినాన్ని సురక్షితంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీపావళి చీకటిని తొలగించి వెలుగును పంచే పండుగగా, చెడుపై మేలుని గెలుపుని ప్రతిబింబించే సందర్భమని పేర్కొన్నారు. ఈ పర్వదినం ప్రజల జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, అభ్యుదయం నింపాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా పిల్లలు పటాకులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించేలా తల్లిదండ్రులు పర్యవేక్షించాలని సూచించారు. పటాకుల వల్ల కలిగే అగ్ని ప్రమాదాలు, కాలుష్యాన్ని నివారించే దిశగా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే పర్యావరణ హిత దీపావళి జరుపుకోవాలని, శబ్ద కాలుష్యాన్ని తగ్గించేలా మితమైన పద్ధతిలో పండుగను ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పండుగ ప్రజల హ ృదయాల్లో సానుకూల భావాలు, స్నేహభావం, ఐక్యత నింపి సామాజిక సమైక్యతను బలపరచాలని కోరారు.

## రేపు 20వ తేదీ సోమవారం దీపావళి పండుగ సందర్భంగా పిజిఆర్ఎస్ రద్దు...

### ప్రజలు గమనించవలసిందిగా మనవి...

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం: చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 19, నంది పత్రిక రేపు 20వ తేదీ సోమవారం దీపావళి పండుగ సందర్భంగా పిజిఆర్ఎస్ రద్దు చేయడమైనదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి సహకరించ వలసినదిగా జిల్లా కలెక్టర్ కోరడమైనది.

## అందరికీ దీపావళి శుభాకాంక్షలు – ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.



ఏలూరు,చీఫ్ బ్యూరో అక్టోబర్ 19: నంది పత్రిక ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. దీపావళి పండుగ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ, నరకాసుర వధ తర్వాత ఇంటింటా దీపాలు వెలిగించుకుని సంతోషంగా జరుపుకునే వెలుగుల పండగ దీపావళి అని, దుష్టశక్తులపై దైవశక్తి, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి అన్నారు. గత ఏడాది దీపావళి ముందు అన్నా క్యాంటీన్ల ప్రారంభం, పెన్షన్ల పెంపు, అన్నదాత సుఖీభవ, దీపం పథకం వంటి హామీలు అమలు చేసి ప్రజల ఇళ్లల్లో వెలుగులు నింపిన చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం, ఈ ఏడాది తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు పథకం, మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకు పైగా ఉద్యోగాలు, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం వంటి పథకాల అమలుతో ప్రజలంతా ఈ దీపావళి మరింత ఆనందంతో జరుపునే విధంగా చేసిందన్నారు. అంతేకాకుండా పోలవరం నిర్వాసితులకు 1,100 కోట్లు చెల్లించడం ద్వారా గిరిజన కుటుంబాల్లో కూడా దీపావళి పండుగ కళ వచ్చింది. గూగుల్ వంటి ప్రపంచ ప్రఖ్యాత కంపెనీ మన రాష్ట్రానికి రావడంతో భవిష్యత్తుపై యువతలో నమ్మకం పెరిగింది. అభివ ృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ముందుకు వెళుతూ అందరి జీవితాల్లో సంతోషాలు నింపేందుకు ప్రయత్నిస్తున్న కూటమి ప్రభుత్వానికి అందరూ మద్దతుగా నిలవాలని కోరుతూ ఈ దీపావళి అందరి ఇళ్లల్లో మరిన్ని వెలుగులు నింపాలని ఆశిస్తున్నట్లు చెప్పారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. వీలైనంతవరకూ పర్యావరణానికి హాని లేకుండా, తగిన జాగ్రత్తలు తీసుకొని, ముఖ్యంగా చిన్న పిల్లలు ఉన్న చోట మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తూ, ప్రజలందరూ దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని తెలిపారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు మరోసారి దీపావళి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఎంపీ తన ప్రకటనలో పేర్కొన్నారు.

## జిల్లాలో జిఎస్టీ 2.0 సంస్కరణలపై నెలరోజుల అవగాహన కార్యక్రమాల ముగింపు







### డిప్యూటీ కమిషనర్ మురళీ మనోహర్

నంద్యాల, నంది పత్రిక జిల్లా బ్యూరో, అక్టోబర్ 19:- జిల్లాలో జిఎస్టీ 2.0 (సూపర్ జిఎస్టీ %--% సూపర్ సేవింగ్స్) సంస్కరణలపై ప్రజల్లో విస్త ృత అవగాహన కల్పించేందుకు నెలరోజులపాటు చేపట్టిన కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయని వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ మరియు నోడల్ అధికారి మురళీ మనోహర్ తెలిపారు. ఆదివారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిఎస్టీ 2.0 (ఉత్సవ్) అవగాహన కార్యక్రమాల ముగింపు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మురళీ మనోహర్ జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్ల బత్తుల కార్తీక్ మార్గదర్శకత్వంలో జిల్లాలోని అన్ని విభాగాల సహకారంతో జిఎస్టీ 2.0 (ఉత్సవ్) అవగాహన కార్యక్రమాలు ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసుకొని ప్రజల్లో విస్త ృతంగా అవగాహన కల్పించామని తెలిపారు. జిఎస్టీ సంస్కరణలు వ్యాపారులు, వినియోగదారుల మధ్య సులభమైన పన్ను విధానం, పారదర్శకతను తీసుకురావడమే లక్ష్యమని ఆయన వివరించారు. గతంలో ఉన్న నాలుగు జిఎస్టీ స్లాబ్‌లు (5%, 12%, 18%, 28%) ను సంక్షిప్త పరచి రెండు స్లాబ్‌లుగా మార్చడం, కొన్ని వస్తువులపై పన్ను పూర్తిగా తొలగించడం వంటి కీలక మార్పులను ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా వివరించామని తెలిపారు. జిఎస్టీ 2.0 సంస్కరణల వల్ల చిన్న వ్యాపారులు, స్వయం ఉపాధి దారులు, వినియోగదారులకు లాభం కలుగుతోందని పేర్కొన్నారు. మొదటి వారం మెప్మా, గ్రామ సచివాలయ సిబ్బందితో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, రెండవ వారం వ్యవసాయ అనుబంధ శాఖలతో, మూడవ వారం మున్సిపల్, పంచాయతీ రాజ్, సాంఘిక సంక్షేమ శాఖల సిబ్బంది, నాలుగవ వారం టూరిజం, రవాణా, విద్యుత్ శాఖల సిబ్బంది, ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రజల్లో విస్త ృత అవగాహన కల్పించామని తెలిపారు. స్థానిక వ్యాపార ప్రతినిధులతో చర్చలు జరిపి, సంస్కరణల ప్రభావంపై సవివరంగా వివరణ ఇచ్చామని తెలిపారు. జిల్లాలో జిఎస్టీ 2.0 పై ప్రజల్లో సానుకూల స్పందన లభించిందన్నారు. భవిష్యత్తులో ప్రజలకు మరింత సులభమైన సేవలు అందించేందుకు హెల్ప్‌లైన్, సలహా డెస్కులు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల సమన్వయంతో ఈ అవగాహన కార్యక్రమాలు సమర్థవంతంగా పూర్తయ్యాయని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ శేషన్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెప్టెంబర్ 22వ తేదీ నుండి అమలు చేస్తున్న కొత్త జిఎస్టీ విధానం వల్ల నిత్యావసర వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాలపై పన్ను తగ్గింపుతో ప్రజలకు నేరుగా లాభాలు కలుగుతున్నాయని అన్నారు. ప్రజలలో పన్నుల అవగాహన పెరగడం వల్ల మార్కెట్‌లో పారదర్శకత, వినియోగదారుల విశ్వాసం పెరుగుతుందని చెప్పారు. అంతకుముందు డిఇఓ ఆధ్వర్యంలో విద్యార్థుల సాంస్క ృతిక కార్యక్రమాలు, జిఎస్టీ అంశంపై ప్రదర్శనలు జరిగాయి. విద్యార్థులు తమ ప్రతిభతో జిఎస్టీ మార్పులను స ృజనాత్మకంగా ప్రతిబింబించి ఆహుతులను ఆకట్టుకున్నారు.

## అక్టోబర్ 20 వ తేదీన జిల్లా పోలీసు కార్యాలయంలో జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం తాత్కలిక రద్దు

### -జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్



నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 19 . (నంది పత్రిక ):అక్టోబర్ 20 వ తేదీ దీపావళి పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు దినం కావడంతో నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జరగవలసిన" ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమము తాత్కలికంగా రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా పోలీసు కార్యాలయంలోని జిల్లా ఎస్పీ కార్యక్రమమునకు రావొద్దని తెలిపారు.జిల్లా ప్రజలు ( ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.వచ్చే సోమవారం(అక్టోబర్ 27 వ తేది ) నుండి జిల్లా పోలీసు కార్యాలయంలో " పోలీసు కార్యక్రమం" యధావిధిగా కోనసాగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# బాణాసంచా ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు

**బాణాసంచా గోడౌన్లు, దుకాణాల వద్ద భద్రతా చర్యలు**

**ప్రమాదరహిత దీపావళి ని అందరం సంతోషంగా జరుపుకుందాం: జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**



ఏలూరు,చీఫ్ బ్యూరో అక్టోబర్, 19 నంది పత్రిక: ప్రజలందరూ ప్రమాదరహిత దీపావళిని సంతోషంగా జరుపుకునేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుండి ఆదివారం జిల్లాలో బాణాసంచా ప్రమాదాల నివారణపై జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ తో కలిసి కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులతో టెలి కానారేన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ దీపావళి సమయంలో జిల్లాలో ఎక్కడా బాణాసంచా ప్రమాదాలు సంభవించకుండా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతీ బాణాసంచా దుకాణాల వద్ద సిబ్బందిని నియమించి పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో లైసెన్స్ కలిగిన బాణాసంచా తయారీ, నిల్వ, అమ్మకాల షాపుల వద్ద విద్యుత్, షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాల సమయంలో మంటలను ఆర్పేందుకు ఉపయోగించే పరికరాలు తప్పనిసరిగా ఉండేలా అధికారులు తనిఖీ చేయాలనీ, భద్రత ఏర్పాట్లపై షాపులు యజమానులకు అవగాహన కలిగించాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షణకు జిల్లా కలెక్టరేట్ లో 18002331077 టోల్ ఫ్రీ నెంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా అన్ని రెవిన్యూ డివిజినల్ కార్యాలయంలో కూడా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. బాణాసంచా దుకాణాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించకుండా విద్యుత్ శాఖాధికారులు విద్యుత్ కనెక్షన్లను పరిశీలించాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు కూడా జిల్లా స్థాయిలో 1912 టోల్ ఫ్రీ నెంబర్ తో, 9440902926, 9440904037, 9491030712 నంబర్లతో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ప్రమాద సమయంలో కంట్రోల్ రూమ్ సిబ్బందికి సమాచారం అందిస్తే వెంటనే సహాయక చర్యలు తీసుకుంటారన్నారు. బాణాసంచా హెూల్ సేల్ షాపుల వద్ద ప్రజలు పెద్దఎత్తున గుమికూడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బాణాసంచా వలన కలిగే ప్రమాదాలు, వాటి నివారణాలపై ప్రజలకు అవగాహన కలిగిస్తే ప్రమాదాలను నియంత్రించవచ్చున్నారు.జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె. ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ బాణాసంచా దుకాణాల వద్ద తప్పనిసరిగా భద్రతా చర్యలు ఉండేలా అధికారులు తనిఖీలు చేయాలనీ, డ్రమ్ములతో నీరు, ఇసుక బకెట్లు ఉండేలా చూడాలన్నారు. బాణాసంచా అనధికార రవాణా కారణంగా ప్రమాదాలు సంభవిస్తుంటాయన్నారు. గత సంవత్సరం ఏలూరులో బాణాసంచాను స్కూటర్ పై తరలిస్తుండగా పేలి ఇద్దరు దుర్మరణం పాలయ్యారని, అటువంటి సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అనధికార బాణాసంచా దుకాణాలు ఇళ్ల మధ్యలో ఉండడంతో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉంటుందని, వాటిని పరిశీలించి నిర్వహించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ప్రజా రవాణా వాహనాలలో బాణాసంచా తరలించకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, రమణ, డిపిఓ కె. అనురాధ, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గోపవరంలో పోలీసులు కార్డెన్ సెర్చ్

### 20 మద్యం బాటిల్లు స్వాధీనం

### గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి



మహానంది,అక్టోబర్ 19 (నంది పత్రిక):- మహానంది మండలం గోపవరం గ్రామంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.ఆదివారం తెల్లవారుజామున గ్రామంలోని పలు అనుమానాస్పద ఇళ్లలో ఎస్సై రామ్మోహన్ రెడ్డి పోలీసు సిబ్బందితో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఉన్నతాధికారుల ఆదేశాల మెరకు గ్రామంలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.మద్యం తనిఖీల్లో గ్రామానికి చెందిన ఈ.శ్రీనివాసులు నుంచి 20 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.అనంతరం గ్రామస్తులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.గ్రామాల్లో అల్లర్లకు,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో జీవించాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు.హెల్మెట్ ఉపయోగించడం వలన కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు..



# జీఎస్టీ సంస్కరణలతో మన దేశ ఉత్పత్తులకు ప్రపంచ స్థాయి మార్కెటింగ్ సౌకర్యాలు మరింత మెరుగుపడతాయి






## జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు ఒక వరం సూపర్ జీఎస్టీ తో దేశంలో పెరిగిన వస్తువుల అమ్మకాలు సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ అవగాహనలో భాగంగా బైక్ ర్యాలీ లో పాల్గొన్న రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి

**ఏలూరు/నూజివీడుచీఫ్ బ్యూరో, అక్టోబర్, 19 నంది పత్రిక**: జీఎస్టీ సంస్కరణలు కారణంగా మన దేశ ఉత్పత్తులకు ప్రపంచ స్థాయి మార్కెటింగ్ సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. 'సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ ' కార్యక్రమంలో భాగంగా ఆదివారం నూజివీడు పట్టణంలో ఉత్సాహపూరిత వాతావరణంలో పెద్ద ఎత్తున జరిగిన బైక్ ర్యాలీ లో మంత్రి పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాను స్వయంగా బైక్ ని నడుపుతూ ప్రజలను మరింత ఉత్సాహ పరిచారు. బైక్ ర్యాలీ నూజివీడు జంక్షన్ రోడ్డులోని పోతిరెడ్డిపల్లి టర్నింగ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం నుండి ప్రారంభమై చిన్న గాంధీ బొమ్మ సెంటర్, పెద్ద గాంధీ బొమ్మ సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున సాగింది. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశపు హాలులో జరిగిన కార్యక్రమాన్ని మంత్రి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభ్యలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పార్థసారధి మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు ఒక వరమని, ప్రజల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చాయన్నారు. ప్రజలకు మేలు జరిగేలా, ప్రజల జీవనవిధానం మెరుగుపడి, ఆర్థికంగా అభివృద్ధితో సంతోషంగా ఉండాలన్నది ఆశయంతో జీఎస్టీ స్లాబులను గణనీయంగా తగ్గించాయన్నారు. జీఎస్టీ సంస్కరణలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వేల కోట్ల రూపాయలలో నష్టం వచ్చినప్పటికీ, ప్రజలలో కొనుగోలు శక్తి ని పెంచేందుకు ఈ నిర?యం తీసుకున్నాయన్నారు. జీఎస్టీ సంస్కరణల కనరణంగా మనం ఇంట్లో వినియోగించే నిత్యావసర వస్తువులైనా పాలు నుండి వాహనాలు, రైతులు సాగుకు వినియోగించే వస్తువులు, టాక్టర్లు వంటి యంత్ర పరికరాలు, భారీ వాహనాలు లక్షల రూపాయలలో తగ్గాయన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ముడిసరుకులు ధరలు తగ్గి, వస్తువులు తయారీ తగ్గడంతో మన దేశ ఉత్పత్తులు తక్కువధరలకే నాణ్యమైన వస్తువులు లభించడంతో ప్రపంచ స్థాయిలో మన ఉత్పత్తులకు మరింత గిరాకీ పెరిగి మార్కెటింగ్ సౌకర్యాలు మరింత పెరుగుతాయన్నారు. ఔషదాలపై 5 శాతానికి జీఎస్టీ తగ్గించడం, కేన్సర్ వంటి దీర్ఘకాలిక రోగాలకు వాడే ఔషదాలపై జీఎస్టీని పూర్తిగా మినహాయించడంతో వాటిని వినియోగించేవారి ఎంతో స్వాంతన కలుగుతుందన్నారు. అంతేకాక జీవిత, ప్రమాద, ఆరోగ్య భీమాల ప్రీమియంలపై జీఎస్టీ ని పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. వీటిని ప్రజలందరూ పూర్తిగా తెలుసుకునేలా, జీఎస్టీ సంస్కరణల ఫలాలు ప్రతీ కుటుంబానికి అందేలా, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా వాటిపై ప్రజలకు మరింత అవగాహన కలిగించేందుకు గత నెల రోజుల నుండి వివిధ అంశాలపై గ్రామ/వార్డ్ సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ పై జిల్లాలోని 7 లక్షల కుటుంబాలకు ప్రతీ ఇంటికి వెళ్లి అవగాహన కలిగించడం జరిగిందన్నారు. సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ ను ప్రజలందరూ సద్వినియోగం చేస్తుకుంటున్నారని, నెలరోజుల్లోనే షుమారు లక్ష కోట్ల రూపాయలకు పైగా అమ్మకాలు పెరిగాయన్నారు. పాత జీఎస్టీ ధరలకు వస్తువులను అమ్మే వారిని ప్రజలు ప్రశ్నించాలని, వారిపై ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న జీఎస్టీ సంస్కరణలపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు, జీఎస్టీ ఫలాలు ప్రతీ కుటుంబానికి అందాలన్న లక్ష్యంతో నెల రోజులపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జీఎస్టీ సంస్కరణలతో అన్ని రకాల వస్తువుల ధరలు తగ్గడంతోపాటు ప్రజల కొనుగోలు శక్తి కూడా పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ ఎం. శ్రీహరి, నూజివీడు మునిసిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, కో ఆప్షన్ మెంబెర్ సిహెచ్. దుర్గ ప్రసాద్, నియోజకవర్గంలోని మండల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, టిడిపి పార్టీ నూజివీడు పట్టణ అధ్యక్షులు జగదీశ్, ప్రముఖులు వాసు, ప్రభు, ఆది, ఇళయరాజా, ప్రసాద్, వేణు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.






# మైనారిటీలు అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి






## -చంద్రబాబు నేతృత్వంలో ముస్లింల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణ
## -కంపానియన్ షిప్ సంస్థ సేవలు ప్రశంసనీయం
## -రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్
## -దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఫరూక్

**విజయవాడ .అక్టోబరు 19**:సమాజంలోని ప్రతి ఒక్కరిని కలుపుకొని వెళ్లడం ద్వారా ముస్లిం మైనారిటీలు అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. ఆదివారం విజయవాడ నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్ర%శ్రీ%లో కంపానియన్ షిప్ సంస్థ ఆధ్వర్యంలో సి.సి.సి. అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా మంత్రి ఫరూక్, మాజీ ఎమ్మెల్సీ, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు టీడీ జనార్ధన్ తో పాటు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫరూఖ్ షిబ్లీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువుకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు.
ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయపరంగా , అన్ని రంగాలలో ముస్లింలు ముందంజ వేయడానికి, వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి కార్యోన్ముఖులుగా ముందుకు సాగాలని మంత్రి ఫరూక్ అన్నారు. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ముస్లిం కుటుంబాల్లో ఆర్థిక పరిపుష్టి కోసం విరివిగా రుణ సదుపాయాలను అందించడం జరుగుతున్నని అన్నారు. విద్యాపరంగా ఉన్నత కోర్సులకు, నిరుద్యోగులకు ఉద్యోగాల నోటిఫికేషన్ల విడుదల సమయంలో ప్రత్యేక శిక్షణ ఏర్పాట్లు, ఉర్దూ భాషాభివృద్ధికి క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. కంపానియన్ షిప్ సంస్థ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం, సంక్షేమం కోసం ప్రత్యేకంగా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల నిర్వాహకుల బృందాన్ని మంత్రి ఫరూక్ అభినందించారు. కంపానియన్ సంస్థ సేవలను ముస్లిం మైనారిటీలు ఎక్కువగా ఉండే రాయలసీమ ప్రాంతంలోని నంద్యాల, కర్నూలు, కడప ప్రాంతాలలో కూడా విస్తరింప చేయాలని మంత్రి సూచించారు.ముస్లింలు అన్ని రంగాలలో రాణించడానికి వీలు కలిగించే అన్ని కార్యక్రమాలకు రాజకీయాలకు అతీతంగా పూర్తి సహకారం అందిస్తామని మంత్రి ఫరూక్ హామీ ఇచ్చారు.ముస్లిం సామాజిక వర్గానికి విద్య, క్రీడలు, వ్యాయామం తదితర రంగాలలో నిస్వార్థంగా సేవలు అందిస్తున్న వారికి అవార్డులను, ప్రశంసా పత్రాలను మంత్రి ఫరూక్, మాజీ ఎమ్మెల్సీ టీడి జనార్ధన్, ఫరూక్ షిబ్లీ చేతుల మీదుగా కంపానియన్ షిప్ సంస్థ ప్రతినిధులు అందజేశారు. రాష్ట్రంలో ముస్లిం సమాజం తరఫున సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిని గుర్తించి వారి ప్రతిభను జనాల్లోకి తీసుకొని వెళ్లేందుకు ఇలాంటి కార్యక్రమాలు రానున్న రోజుల్లో కూడా కంపానియన్ షిప్ సంస్థ నిర్వహిస్తుందని సి. సి. సి. అవార్డుల నిర్వాహకులు షబ్బీర్, సిరాజ్,మన్సూర్ పేర్కొన్నారు.
రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు- మంత్రి ఫరూక్
దీపావళి పర్వదినాన్ని సంతోషంగా నిర్వహించుకోవాలని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు, పారిశ్రామిక ప్రగతి, అభివృద్ధి, సంక్షేమం, ఇలా అన్ని రంగాలు చీకట్లో మగ్గిపోయాయని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి పెట్టుబడుల వరద, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సంస్థలు ఏపీలో అడుగు పెట్టడం, రాష్ట్ర ప్రజలు, ఉద్యోగులందరిసంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో వెలుగులు విరజిమ్ముతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు చేయడం జరిగిందన్నారు. తాజాగా ఉద్యోగులకు డిఏ, పలు ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు ఊరట నిచ్చే ఎన్నో నిర?యాలను, పారిశ్రామిక ప్రగతికి ఆర్థిక ప్రోత్సాహకాలను దీపావళి ముందు రోజే కూటమి ప్రభుత్వం ప్రకటించడం, ప్రజలు, అభివృద్ధి, సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని స్పష్టం చేస్తున్నదని, ప్రతి ఒక్కరు దీపావళిని ఘనంగా నిర్వహించుకోవాలని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# ఎండోక్రిన్ డిస్రప్టోరు పై అవగాహన కార్యక్రమం

## -డాక్టర్. ఎ అరుణ కుమారి
## ఎంబీబీఎస్ డి జి ఓ ఎఫ్ఏజీఈ
## ఇన్ ఫర్టిలిటీ స్పెషలిస్ట్ గోల్డ్ మెడల్
## నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నంద్యాల



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 19 . (నంది పత్రిక )**:ఎండోక్రిన్ డిస్రప్టోరు అంటే శరీరంలోని హార్మోన్ల పనితీరును ప్రభావితం చేసే సహజమైన మానవ నిర్మిత రసాయనాలు.ఇవి హార్మోన్లను అనుకరిస్తాయి లేదా నిరోధిస్తాయి లేదా అంతరాయం కలగజేస్తాయి .ఇవి ఈస్ట్రోజన్ ఆండ్రోజన్ థైరాయిడ్ హార్మోన్లను సాధారణంగా అనుకరిస్తాయి.ప్లాస్టిక్స్ సౌందర్య సాధనాలు పురుగుమందులు వంటి అనేక రోజు వారి ఉత్పత్తుల్లో ఇవి కనిపిస్తాయి. గాలి ఆహారం నీరు చర్మం ద్వారా ఇవి శరీరంలోకి ప్రవేశిస్తాయి దీనివలన అభివృద్ధి వైకల్యాలు పునరుత్పత్తి సమస్యలు అకాల యుక్తవయసు సంతానలేమి సమస్యలు మరియు క్యాన్సర్ సంక్రమించవచ్చు . రోగనిరోధక నాడీ వ్యవస్థల మీద ఈ ఎండోక్రయం డిస్టర్బర్స్ పనిచేస్తాయి . దీనివలన ఊబకాయం హృదయం మనము రోజు వాడే ప్లాస్టిక్ కంటైనర్లు సౌందర్య సాధనాలు షాంపూ క్రీమ్స్ ఇలాంటివన్నీ కూడా ఎండక్రైన్ డిస్టప్టర్స్ ని కలిగి ఉంటాయి పిల్లలు ఆడుకునే బొమ్మలు వారు వేసుకునే బట్టలు, పెద్దవాళ్లు వాడేటటువంటి సింథటిక్ బట్టలు అంటే స్పోర్ట్స్ బ్రా లెగ్గింగ్స్ యోగ ప్యాంట్లు వ్యాయామ దుస్తులను ప్లాస్టిక్ కంటెంట్ ఉంటుందని డాక్టర్. ఎ అరుణ కుమారి అన్నారు.మరి వీటిని పరిమితం చేయడం ఎలా?ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాల వినియోగం తగ్గించాలి. బాటిల్ మీరు బదులుగా ఫిల్టర్ నీరు వాడాలి. ప్లాస్టిక్ కంటైనర్లలో మైక్రోవేవ్ చేయకూడదు . వేడి ప్రదేశాల్లో డబ్బాల్లో లేదా ప్లాస్టిక్ డబ్బాల్లో ఆహారాన్ని నిల్వ చేయకూడదు ఎయిర్ ఫ్రెషనర్లు లేదా దుర్గంధ నాసిని వినియోగం తగ్గించాలి. సింథటిక్ ఫ్యాబ్రిక్ వినియోగం తగ్గించాలి లేదా ప్లాస్టిక్ లేని సహజమైన ఫ్యాబ్రిక్ ని ఎంచుకోవాలి .పాల ఉత్పత్తులను తగ్గించాలి గర్భిణీలు పాలిచ్చే తల్లులు చేపల్ని మితంగా తీసుకోవాలి. ఫాస్ట్ ఫుడ్ తినకూడదు. సేంద్రీయ పండ్లు, సేంద్రియ కూరగాయలు, సేంద్రియ మాంసం ,సేంద్రియ ఆహారం వినియోగం పెంచుకోవాలి.

# కడమల కాలువలో వ్యక్తి అదృశ్యం



**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 19 :** బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కడమలకాలువ గ్రామానికి చెందిన చాకలి వెంకటేశ్వర్లు(57) అనే వ్యక్తి అదృశ్యమైనట్లుగా కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ జగన్మోహన్ ఆదివారం రాత్రి పేర్కొన్నారు. శనివారం సాయంత్ర పొలానికి వెళ్లి వేస్తారని చెప్పి ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదని ఎస్ఐ తెలిపారు. చుట్టుపక్కల ప్రదేశాల్లో వారి బంధువుల వద్ద వెతికినా కూడా ఆచూకీ లభించనందున చాకలి సురేష్ ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ మేరకు బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామని ఎస్ఐ వివరించారు.

# దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ అధికారి నాగార్జున రెడ్డి



**పోరుమామిళ్ల అక్టోబర్ 19 (నంది పత్రిక)**: దీపాల పండుగ సందర్భంగా ప్రజలకు మాజీ పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ అధికారి నాగార్జున రెడ్డి హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ం దీప కాంతులతో శోభాయమానంగా, సంప్రదాయబద్ధంగా జరుపుకునే పండుగ దీపావళి అని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో ప్రతి పండుగకూ ఒక పరమార్థం, ఒక జీవన బోధ ఉందని, మన జీవితంలో వెలుగును, మంచి మార్గాన్ని ఎంచుకోవాలని నేర్పుతుందని అన్నారు. "చీకటిపై వెలుగు, చెడుపై మంచి గెలుపు ం అదే దీపావళి సందేశం. మన భారతదేశంలోనే కాక విదేశాల్లో ఉన్న భారతీయులు కూడా ఈ పండుగను ఎంతో భక్తి, ఆనందాలతో జరుపుకుంటారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మనసూర్తిగా కోరుకుంటున్నాను" అని నాగార్జున రెడ్డి అన్నారు. ఆయన ప్రజలందరినీ ఈ పండుగను శాంతియుతంగా, పర్యావరణానికి హాని కలగకుండా జరుపుకోవాలని సూచించారు. దీపాల వెలుగులు ప్రతి ఇంటిని ఆనందంతో నింపాలని ఆకాంక్షిస్తూ, దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంబవరం గ్రామంలో నూర్ -ఏ -అయిన్, నూర్ ముస్తఫా వలిమా వేడుకలో పాల్గొన్న నల్లేరు విశ్వనాథరెడ్డి



**శ్రీ అవధూత కాశినాయన, అక్టోబర్ 19 (నంది పత్రిక):** కాశినాయన మండలంలోని అంబవరం గ్రామ వాస్తవ్యులు శ్రీమతి, శ్రీ షేక్ పీర్లా జిలాన్ గార్ల ఏకైక పుత్రిక నూర్%--%ఏ%--%అయిన్, బద్వేల్ టౌన్ సుమిత్రా నగర్ నివాసి శ్రీమతి, శ్రీ షేక్ మహబూబ్ సాబ్ గార్ల ఏకైక పుత్రుడు షేక్ నూర్ ముస్తఫా వలిమా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో బద్వేల్ నియోజకవర్గ వైఎస్సార్సీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి గారు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

# ఉమామహేశ్వర స్వామి వారికి కళ్యాణం





**బనగానపల్లె అక్టోబర్ 19 నంది పత్రిక** మాసశివరాత్రి సందర్భంగా యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి కీ కళ్యాణం నిర్వహించారు. పాతః కాలం నుండి స్వయంభు సంహితుడైన స్వామి అమ్మవార్లకు అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. మాస శివరాత్రి సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి కళ్యాణోత్సవము నిర్వహించారు. ఆలయ ఈవో పాండురంగారెడ్డి స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేశారు.

# ఉద్యోగుల డిమాండ్లపై సీఎం స్పందన హర్షణీయం

## బద్వేల్ ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్

**బద్వేల్, అక్టోబర్ 19 (నంది పత్రిక ):** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్లపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించడాన్ని బద్వేల్ ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ అభినందించింది.దీపావళి కానుకగా నవంబర్ నెల నుంచి ఒక డిఏ విడుదల చేయడం, హెల్త్ కార్డుల వ్యవస్థను సక్రమంగా నడిపించేందుకు 60 రోజుల్లో కమిటీని ఏర్పాటు చేయడం, ఆర్టీసీ ఉద్యోగుల ప్రమోషన్లపై వారం రోజుల్లో ఉత్తర్వులు జారీ చేయాలని సీఎం ప్రకటించడం వంటి నిర?యాలు ఉద్యోగుల్లో ఆనందం నింపాయని సంఘం తెలిపింది. ముఖ్యమంత్రి సూచనల మేరకు హెల్త్ కార్డుల ప్యాకేజీ రేట్లు పెంపు, జిల్లా ఆస్పత్రుల్లో చికిత్స పరిమితిని ?50,000 నుండి ?1,00,000కు పెంపు, వైద్య సేవల సీలింగ్‌ను ?2 లక్షల నుండి ?5 లక్షల పైగా పెంపు చేయడం, ఆరోగ్యశ్రీ ( ఈ హెచ్ ఎస్ ) విధానాన్ని ఇన్సూరెన్స్ మోడల్‌గా మార్చే అవకాశాలను పరిశీలించాలని కమిటీకి ఆదేశించడం ం ఇవన్నీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లలో విశ్వాసాన్ని కలిగించే నిర?యాలుగా పేర్కొన్నారు.చైల్డ్ కేర్ లీవ్‌పై ముఖ్యమంత్రి చేసిన ప్రకటన మహిళా ఉద్యోగుల్లో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు.ఉద్యోగ సంఘాలు, ఎన్‌జీవో హెూమ్‌లను ప్రాపర్టీ టాక్స్ నుంచి మినహాయించడం, బకాయిలను రద్దు చేయడం వంటి నిర?యాలు హర్షణీయమని సంఘం అభిప్రాయపడింది. దీపావళికి ముందే ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేయాలని పట్టుబట్టి, ఆ సమావేశాన్ని సాధించగలిగిన ఏపీ జేఏసీ అధ్యక్షులు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డి.వి. రమణలకు అభినందనలు తెలిపారు.పిఆర్సి కమిటీ ఏర్పాటు, 57వ మెమో ప్రకారం సుమారు 11,000 మంది ఉద్యోగులను ఓపిఎస్ పద్ధతిలోకి తీసుకురావడం వంటి ముఖ్యమంత్రి హామీలను జేఏసీ హర్షించింది.మిగిలిన సమస్యలను దశలవారీగా పరిష్కరించడానికి ప్రభుత్వం ముందడుగు వేసిందని పేర్కొన్నారు. ఉద్యోగుల సంక్షేమ సాధనలో ఇది మొదటి అడుగు మాత్రమేనని, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, గ్రామ వార్డు సచివాలయాల ప్రమోషన్లు, గురుకుల పాఠశాలల్లో వయోపరిమితి పెంపు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత వంటి అంశాల పరిష్కారం కోసం ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ మరియు జేఏసీ నిరంతరం క ృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, చీఫ్ సెక్రటరీ కే. విజయానంద్, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులకు బద్వేల్ ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షులు టి. నరసింహారెడ్డి, కార్యదర్శి వి. శివరామిరెడ్డి, కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డి.వి. రమణ, కడప జిల్లా జేఏసీ ఛైర్మన్ బి. శ్రీనివాసులు, కార్యదర్శి నిత్యపూజయ్య తదితరులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# అద ృష్టం కోసం అన్వేషణ

## అడవిలో జోరుగా వజ్రాల వేట-

**శిరివెళ్ల : (నంది పత్రిక)** సిరివెళ్ల అద ృష్టం వరిస్తుందన్న ఆశ ఒక్క వజ్రం దొరికితే జీవితమే మారిపోతుందన్న ఆలోచన దూరాన్ని సైతం లెక్కచేయ కుండా నల్లమల సమీప పల్లెల్లో రాత్రిళ్ళు స్టే చేసి మరి తమ అద ృష్టాన్ని వెతుక్కుంటున్నా సంఘటన సిరివెళ్ల మండలం నల్లమల అడవిలో అద ృష్టం కోసం అన్వేషణ కొనసాగుతున్నది.



వర్షాకాలం వచ్చిందంటే అద ృష్టాన్ని పరీక్షించుకునే వారి సంఖ్య అధికంగా ఉంటుంది ప్రస్తుతం గత వారం రోజుల క్రితం అధిక వర్షాలకు వాగులు వంకలు కుండ జలపాతాలు పొంగిపొర్లడంతో వజ్రాల వేట ముమ్మరంగా కొనసాగుతున్నది. కడప కర్నూలు నంద్యాల, ఒంగోలు, గుంటూరు తదితర జిల్లాలతో పాటు సుదూర ప్రాంతాల నుంచి వజ్రాల కోసం జనం వస్తూ అన్వేషణలో పడ్డారు.వివిధ ప్రాంతాల నుంచి ఆటోలు బస్సులు రైలు వంటి వాహనాల్లో వస్తుంటే, మహిళలు ఆర్టీసీ బస్సులో వస్తున్నారు. ఆశతో వెతుకుతున్నారు. మరికొందరు నిరాశతో వెనుదిరిగి వెళ్లి పోతతూ రెండు రోజుల తర్వాత తిరిగి వస్తున్నారు.గాజులపల్లె,మహాదేవ పురం అంజనేయ స్వామి కొట్టాల తదితర గ్రామాల లో రాత్రి ఉంటూ తెలవారి ఉదయాన్నే నల్లమల అడవి సమీపాన ఉన్న వాగు వద్దకు వెళ్లి వజ్రాల వేట కొనసాగిస్తున్నారు.గతంలో వజ్రాలు( రంగు రాళ్ళు ) దొరకడం వల్ల ఎందరో లక్షాధికారులు అయిన ఘటనలు ఉండటం వల్ల ఇక్కడ వజ్రాలకు నిలయంగా మారిందని అన్వేశకులు పేర్కొంటున్నారు. మరి కొందరు వజ్రాల వేట అన్వేషణలో అసువులు బాసిన సంఘటనలు సైతం ఉన్నాయని వివరిస్తున్నారు. నల్లమల అడవిలో పురాతన ఆలయాలు, కోనేరులు ఉండటం ఆలయాల సమీపాన వక్కిలేరు వాగు ఉండటం వల్ల నీటి వెంబడి వజ్రాలు కొట్టుకొని వస్తాయన్న సమాచారం అన్వేశకుల నమ్మకంగా పేర్కొంటున్నారు. అయితే పూర్వం నవాబులు వెలమ దొరలకు ప్రస్తుతం వజ్రాల వేట కొనసాగుతున్న ప్రాంతంలో యుద్ధం జరిగి ఎందరో సైనికులు ప్రాణాలు కోల్పోయిన చరిత్ర ఉన్నది. ఆనాడు మరణించిన సైనికుల వద్ద ఉన్నవి మరియు సైనికులు ధరించిన వజ్రవైఢూర్యాలు నేడు దొరుకుతుండడం విశేషం..

## విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు బుగ్గన చంద్రమౌలీశ్వర్ రెడ్డి కి ఘనంగా సన్మానం.



**బేతంచెర్ల అక్టోబర్ 19 ( నందిపత్రిక ).** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శ్రీశైలం పర్యటనలో, తనకు లభించిన కొద్దిపాటి సమయంలో కూడ ప్రధానితో "జై భారత్ –జై హిందూ –మేరా భారత్ మహాన్" అంటూ చంద్రమౌలేశ్వర్ రెడ్డి వివరించారు. ఈ సన్మాన కార్యక్రమం లో వికాస భారతి సంఘటన కార్యదర్శి బవి. నాగేంద్ర ప్రసాద్. సురభి గోశాల ట్రస్ట్ అధ్యక్షులు ఈ.ఎస్ మారుతీ క ృష్ణన్ శర్మ, కోశాధికారి ఎం.మధుమోహన్ రెడ్డి, జి. గోపాల్, పి.నాగమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## కెఆర్ పురం' ఐటీడీఏ కు జాతీయ అవార్డు..

## అభినందనలు తెలిపిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**గిరిజన ప్రాంతాలను అభివృద్ధి పథంలోకి తీసుకురావడంలో ఐటీడీఏది కీలక పాత్ర.**

**జాతీయ గుర్తింపు వచ్చే విధంగా పనిచేసిన ఉద్యోగులు అందరికీ అభినందనలు.**

**ఐటీడీఏ చైర్మన్ (కలెక్టర్)కు, పీఓ కు ఎంపీ లేఖ.**

**ఏలూరు, చీఫ్ బ్యూరో అక్టోబర్ 19: నంది పత్రిక** ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గంలోని ' కెఆర్ పురం' ఐటీడీఏ రాష్ట్రంలోనే ఉత్తమ ఐటీడీఏ గా "ప్రధానమంత్రి జన్ మన్ ఆది కర్మయోగి అభయాన్" అవార్డు అందుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతూ ప్రాజెక్ట్ ఆఫీసర్ కె రాములు నాయక్ కు, ఐటీడీఏ చైర్మన్ గా ఉన్న జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వికి ఎంపీ లేఖ రాశారు. ప్రభుత్వ పథకాల విజయవంతానికి క ృషి చేయటం, గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు, గ్రామసభలు పెట్టి ప్రజల సమక్షంలోనే సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం వంటి పనుల్లో ఐటిడిఏ అధికారులు కనబరుస్తున్న ప్రతిభకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం సంతోషం కలిగించిందన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాలు కూడా అభివ ృద్ధి చెందినప్పుడే రాష్ట్ర పురోగతికి అర్థం ఉంటుందని టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చెప్పిన విషయాన్ని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు 2000 సంవత్సరంలో జీవో 3 తీసుకువచ్చి గిరిజనులలో మనోధైర్యాన్ని నింపిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ గుర్తు చేశారు. గిరిజన ఆవాసాలు కూడా మైదాన ప్రాంతాలతో అనుసంధానమై ప్రగతికి బాటలు వేయాలని, అందులో భాగంగానే గిరిజన యువతకు విద్య, ఉద్యోగ అవకాశాలు, ఆర్థిక స్వావలంబన కల్పించాలనే లక్ష్యంతోనే వెనుకబడ్డ గిరిజన ప్రాంతమైన జీలుగుమిల్లి వద్ద నేవీ ఆయుధ డిపో ఏర్పాటుకు తాను క ృషి చేశానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాలను అభివ ృద్ధి పథంలోకి తీసుకురావడంలో ఐటీడీఏ అధికారులది కీలక పాత్ర అని, అభివ ృద్ధి, సంక్షేమం, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలపై గిరిజన ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐటీడీఏ అధికారులు మరింత క ృషి చేయాలని ఈ సందర్భంగా ఎంపి కోరారు. గిరిజన ప్రాంతాల అభివ ృద్ధి, మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎక్కడ ఏ సమస్య ఉన్నా అధికారులు తన ద ృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కరించడానికి ఎంపీగా తన వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ ఇచ్చారు. ఉత్తమ ఐటీడీఏ గా "ప్రధానమంత్రి జన్ మన్ ఆది కర్మయోగి అభయాన్" అవార్డు రావడానికి కారణమైన ఐటీడీఏ చైర్మన్, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి గారికి, ప్రాజెక్టు అధికారితో పాటు డివిజన్, మండల అధికారులు, ట్రైనర్స్, గ్రామస్థాయిలో పనిచేసిన ఇతర ఉద్యోగులు అందరికీ మరోసారి అభినందనలు చెబుతున్నారన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో పనిచేసి గిరిజన జీవితాల్లో వెలుగులు నింపేందుకు మరింత క ృషి పనిచేయాలని కోరుకుంటున్నానని చెబుతూ అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.



## కార్డ్స్ బాల బాట డెవలప్మెంట్ ఆర్గనైజర్స్ (డి ఓ ) ల శిక్షణ కార్యక్రమం



**కలసపాడు, అక్టోబర్ 19 (నంది పత్రిక):** మండలం లో ఎస్ కే స్కూల్ నందు కార్డ్స్ డైరెక్టర్ మేరీ ఆదేశాల మేరకు రీజినల్ కోఆర్డినేటర్ ఓసూరి రాజు పరిధిలో బాల బాట డి ఓ లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ లో కలసపాడు. కాశి నాయన మండలాలలో బాల బాట డిఓ లు గా పని చేయు చున్న 22 మంది హాజరు ఐనరు. ఈ కార్యక్రమానికి గుంటూరు నుండి బాల బాట డిప్యూటీ డైరెక్టర్ అమర్నాథ్ యమ్. నాగేశ్వరరావు సువర? రాజు మాట్లాడుతూ కార్డ్స్ సంస్థ ను డా "పుల్లగూర. రంజన్ బాబు స్థాపించుట జరిగింది అని బాల బాట గ్రామీణ బాల ల పాలిట వరం అని వివరించారు. విద్యా ద్వారానే అభివ ృద్ధి అనేది జరుగుతుంది అని కనుక గ్రామాలలోని పేద పిల్లలను చదివించుట కార్డ్స్ ఆశయం, లక్ష్యం అని తెలిపాడు. డిప్యూటీ డైరెక్టర్ అమర్నాథ్ నాగేశ్వరావు మాట్లాడుతూ సమాజంలో అభివ ృద్ధి చందాలంటే విద్య ప్రధానం ఆ విద్యను చిన్న వయసు నుంచి పిల్లలకు అందించే ఉద్దేశంతో మండలంలోని ప్రతి గ్రామ పరిధిలోని బాలబాటలను ఏర్పాటు చేయడం జరిగిందని వారన్నారు అలాగే పిల్లలకు పాటలు, వ్యాయామము, బాల బాట నడిపే విధానం గురించి చెప్పారు.ఈ కార్యక్రమం అనంతరం బాల బాట డి ఓ లకు పెరటి తోటలపెంపకంలో భాగం గా 10 రకాల తో కూడిన కూరగాయల విత్తనాలు ప్యాకెట్స్ (625)పంపిణి చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో కలసపాడు కాశినాయన మండలాల బాల బాట డివోలు పాల్గొన్నారు.

# ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు.

**తిరుపతి చీఫ్ బ్యూరోఅక్టోబర్ 19 నంది పత్రిక** తిరుపతి నగర ప్రజలకు, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బందికి కమిషనర్ ఎన్. మౌర్య దీపావళి శుభాకాంక్షలు తెలియజేసారు. చెడుపై మంచి సాధించిన విజయానికి దీపావళి పండుగ ప్రతీకని, దీపావళి పండుగ ప్రజలందరి జీవితాలలో వెలుగులు, సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. పండగ వేళలో బాణాసంచా కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పర్యావరణహిత టపాసులు వినియోగించాలని కమిషనర్ ఎన్.మౌర్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# వక్క చెట్లు నరికిన వాళ్ళు మనుషులేనా!

## కుంచెటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ



**మడకశిర నంది పత్రిక న్యూస్ అక్టోబర్ 19:** నియోజకవర్గ పరిధిలోని శుక్రవారం రోజు రొల్ల మండలం హనుమంతన పల్లి గ్రామంలో రంగనాథ్ అనే రైతు పొలంలో దాదాపుగా 100 వక్క చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికి వేయడం జరిగింది. దాన్ని తెలుసుకున్న ఆంధ్ర ప్రదేశ్ కుంచిటిగ, వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ యన్. లక్ష్మీనారాయణ నరికివేసిన తోటను పరిశీలించి రైతుతో మాట్లాడి వివరాలు తెలుసుకొని, ఈ ద ృశ్యర్య కు పాల్పడిన ఎంతటి వారైనా కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మళ్లీ ఇలాంటి చర్యలు పునరావ ృతం కాకుండా ఉండే విధంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం రైతుకు మళ్లీ చెట్ల స్థానంలో కొత్త మొక్కలు తెచ్చి పెంచుకోవడం కోసం తనవంతుగా 10,000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ స్టేట్ డైరెక్టర్ రామక ృష?, రొల్ల సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, రోళ్ల మండల కన్వీనర్ ఈరన్న గారు, తాలూకా బీసీ సెల్ కార్యదర్శి శ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జ్ భరత్, ఆనంద్, ఎంజారప్ప, ఇంకా రైతులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ మైనారిటీ నాయకుడి మ ృతి నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే

**బనగానపల్లె అక్టోబరు 19నందిపత్రిక** బనగానపల్లె పట్టణం ఎల్ ఐ సి కార్యాలయ చేరువలో నివాసముంటున్న వైయస్సార్ పార్టీ మైనార్టీ నాయకుడు, 97 వ బూత్ కమిటీ కన్వీనర్ జున్ను మాబుసా (వయసు 60 సంవత్సరాలు ) ఆదివారం గుండెపోటుతో మ ృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అక్కడికి చేరుకొని మ ృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అయన వెంట నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి ఆవుకు మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ఉన్నారు.



# ఉద్యమంలో కోటి సంతకాల సేకరణ



**జూపాడుబంగ్లా అక్టోబర్ 19 (నంది పత్రిక )** మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమాన్ని ప్రజాఉద్యమంగా భావించి అందరూ దిగ్విజయం చేయాలని వైఎస్ఆర్సిపి నందికొట్కూరు ఇంచార్జ్ ధారా సుధీర్ అన్నారు. ఈ సందర్భంగా దారా సుధీర్ మాట్లాడుతూ కరోనా సమయంలో డాక్టర్ల కొరతను తెలుసుకొని పేదలకు వైద్య విద్యను వైద్యాన్ని దారి చేర్చే మంచి ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేసి వాటిలో ఐదు మెడికల్ కాలేజీలను పూర్తిచేసి ప్రారంభించడం జరిగిందన్నారు. పిపిపి విధానంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడానికి సిద్ధపడుతుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పోచ జగదీశ్వర్ రెడ్డి, జిల్లాప్రధాన కార్యదర్శి కోసిక తిరుమలేశ్వర రెడ్డి, వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి పి. లింగాపురం సర్పంచ్ కేశవరెడ్డి నాగార్జున రెడ్డి, మండల కన్వీనర్ తోకల క ృషా?రెడ్డి, నాని రెడ్డి, నందికొట్కూరు బీసీ సెల్ అధ్యక్షుడు విజయకుమార్, రాధాక ృషా?రెడ్డి, మండ్లేము రమణ,యశ్వంత్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చిన్న మల్లయ్య, యువ నాయకులు కోసిక తరుణ్ కుమార్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దినేష్, వెంకట స్వామి, రామక ృష?, మండల్ సోషల్ మీడియా కన్వీనర్ మాధవరం కళ్యాణ్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కార్తీక మాస మహోత్సవాలకు రాజారెడ్డి ని ఆహ్వానించిన ఆలయ అధికారులు

**బనగానపల్లె అక్టోబరు 19నందిపత్రిక** యాగంటి క్షేత్రంలో ఈనెల 22 నుంచి నవంబర్ 20వ తేదీ వరకు జరిగే కార్తీకమాస మహోత్సవాలకు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డిని యాగంటి ఆలయ అధికారులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ మేరకు ఆలయ కార్య నిర్వహణాధికారి పాండురంగారెడ్డి , యాగంటి పల్లె ఉప సర్పంచ్ బండి మౌళేశ్వర్ రెడ్డి, ఆలయ అర్చకులు ఆదివారం బిసి రాజారెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 22వ తేదీ నుంచి నవంబర్ 20వ తేదీ వరకు యాగంటి క్షేత్రంలో కార్తీకమాస మహోత్స వాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 5వ తేదీన లక్ష కార్తీక దీపోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు వివరించారు. ఉత్సవాల్లో పాల్గొని ఉమామహేశ్వర స్వామి వార్లను దర్శించుకోవాలని బిసి రాజారెడ్డిని ఆలయాధికారులు ఆహ్వానించారు. కార్యక్రమం లో ఆలయ ఈవో పాండురంగా రెడ్డి , చంద్ర మౌళీశ్వర్ రెడ్డి అర్చకులు పాల్గొన్నారు.



## చెడుపై మంచి సాధించిన విజయానికి దీపావళి పండుగ ప్రతీక: జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి

**ఏలూరు,చీఫ్ బ్యూరో అక్టోబర్, 19 నంది పత్రిక:** ఏలూరు జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసారు. చెడుపై మంచి సాధించిన విజయానికి దీపావళి పండుగ ప్రతీకని, దీపావళి పండుగ ప్రజలందరి జీవితాలలో వెలుగులు, సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. పండగ వేళలో బాణాసంచా కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పర్యావరణహిత టపాసులు వినియోగించాలని కలెక్టర్ వెట్రిసెల్వి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# ఏపీ ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ





## దాదిపోగు నవీన్ రాష్ట్ర అధికార వర్కింగ్ ప్రెసిడెంట్,,,,, కిరణ్ జిల్లా అధ్యక్షులు ,,,,

**ఎమ్మిగనూర్ నంది పత్రిక అక్టోబర్ 19** ఎమ్మిగనూరు నియోజకవర్గం ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కందనాతి గ్రామం మాదిగల ఆధ్వర్యంలో ఈ రోజున కందనాతి గ్రామం ఎస్సీ కాలనీలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్ మాదిగ ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కిరణ్ మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు కందనాతి గ్రామం మాదిగల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం సమావేశం నిర్వహించడం జరిగింది ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి జయన్న మాదిగ అధ్యక్షతన ప్రోగ్రామును ప్రారంభించారు ప్రోగ్రాంలో భాగంగా దాదిపోగు నవీన్ మాదిగ ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార వర్కింగ్ ప్రెసిడెంట్,కిరణ్ మాదిగ %ూ్రా వీ=ూ్రా% జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో కావచ్చు ఇప్పుడు కావచ్చు దళితులపై దాడులు జరుగుతూ ఉన్నాయి నేటికీ వివక్షను ఎదుర్కొంటూ ఉన్నాము మనం ఇంకా చైతన్యం కావలసి ఉంది మనమల్ని మనం కాపాడుకోవాలంటే సంఘటితంగా ఏకమై ఈ విధంగా సంఘాలను నిర్వహించి సంఘ నాయకులుగా ముందుకు పోయి మన జాతికి పని చేయాలి మన జాతిలో ఉన్న వారిని ఎవరైనా తిట్టిన కొట్టిన హింసించిన కులం పేరుతో కించపరిచేలా మాట్లాడిన అలాంటి వారికి చెంప దెబ్బ కొట్టే విధంగా మాట్లాడాలని చైతన్యం కావాలని మనం రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని చదువుకోవాలని చదువుకోడానికి మన పిల్లలను ప్రోత్సహించి పై పొజిషన్లో పోయి ఉద్యోగాల్లో రాజకీయంగా ముందుకు రావడానికి ప్రతి ఒక్కరిని ప్రోత్సహించాలని అప్పుడైతే అంబేద్కర్ గారు కలలుగన్న రాజ్యాధికారం వస్తుందని మాట్లాడారు అదేవిధంగా కందనాతి గ్రామంలో ఎవరికైనా ఏదైనా సమస్య వచ్చిన ఎవరైనా మిమ్మల్ని ఇబ్బంది పెట్టిన ఏమైనా సమస్యలు ఉన్న మా ద ృష్టికి తీసుకురావాలని మీ సమస్య పరిష్కారము అయ్యేంతవరకు మీ వెంట ఉంటామని మాట్లాడారు గ్రామం మొత్తం కలిసి ఐక్యంగా ముందుకు పోవాలని మాట్లాడారు మరియు గ్రామంలో నీటి సమస్య డ్రైనేజ్ సమస్య ఉంది అంటూ చెప్పారు మేము కూడా పై అధికారుల ద ృష్టికి తీసుకొని పోయి సమస్య పరిష్కారము అయ్యేంతవరకు ముందుంటామని మాట్లాడారు అనంతరం దాదిపోగు నవీన్ మాదిగ ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార వర్కింగ్ ప్రెసిడెంట్,కిరణ్ మాదిగ %ూ్రా వీ=ూ్రా% జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది 1) ఈరన్న ను గ్రామ అధ్యక్షులు గా 2) ప్రకాష్ ను గ్రామ కార్యదర్శిగా 3) నరసన్న ను ఉపాధ్యక్షులు గా 4) ఆవుల అఖిల్ ను సహాయ కార్యదర్శిగా 5) గణేష్ స్వామి, కమిటీ సభ్యులుగా 6) దేవదాసు ను కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది అనంతరం వచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకులకు, నూతనంగా కందనాతి గ్రామ కమిటీలోకి వచ్చిన నాయకులకు పూలమాలలు వేసి శాలువతో సన్మానించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ జెండా విష్కరణకు సహకరించిన గ్రామస్తులు అందరికీ ఈ కార్యక్రమానికి ఈ కార్యక్రమానికి సహకరించిన గణేష్ స్వామి, పోలీస్ ప్రొటెక్షన్ ఇచ్చి ప్రోగ్రాం అయ్యేంతవరకు దగ్గరుండి ప్రోగ్రాం నడవడానికి ప్రోత్సహించిన పర్మిషన్ ఇచ్చిన పోలీసువారికి రూరల్ ఎస్ఐ గారికి డి.ఎస్.పి మేడం కి ఏపీ ఎమ్మార్పీఎస్ తరఫున అభినందనలు తెలియజేయడం జరిగింది

**ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు**దాదిపోగు నవీన్ మాదిగ ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార వర్కింగ్ ప్రెసిడెంట్కిరణ్ మాదిగలి%ూ్రా వీ=ూ్రా% జిల్లా అధ్యక్షులు కర్నూల్ ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి జయన్న మాదిగ ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి పరిగల ప్రకాష్ రాజ్ మాదిగఎమ్మిగనూరు నియోజకవర్గం ఏపీ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం అధ్యక్షులు నాగేష్ మాదిగఎమ్మిగనూరు తాలూకా ప్రధాన కార్యదర్శి విజయ్ మాదిగ ఎమ్మిగనూరు తాలూకా ఉప అధ్యక్షులు సురేష్ మాదిగఎమ్మిగనూరు మండల అధ్యక్షులు ఇర్మియఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్ గోనెగండ్ల మండలం అధ్యక్షులు మునేప్ప మాదిగ ఈరన్న గ్రామ అధ్యక్షులు ప్రకాష్ గ్రామ కార్యదర్శి నరసన్న ఉపాధ్యక్షులు ఆవుల అఖిల్ సహాయ కార్యదర్శి గణేష్ స్వామి, కమిటీ సభ్యులు దేవదాసు కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు





# ఉప ఎన్నికల భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ గెలుపు కోసం



**జూబ్లీహిల్స్ నంది పత్రిక** జూబిలీహిల్స్ ఉప ఎన్నికల భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ గెలుపు కోరుతూ అధిష్టానం తీసుకొన్న నిర?యం మేర రాష్ట్ర యువ నాయకుడు రాజేంద్రనగర్ నియోజకవర్గ రథ సారధి, ముషీరాబాద్ శశన సభ్యుడు ముఠా గోపాల్ లకు షేక్పేట డివిజన్ ప్రచార బాధ్యతలను అప్పజెప్పడం జరిగినది. తద్వారా వారి ఆదేశానుసారం పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో బూత్ 24 లో జిషాన్, జమీల్, రమేష్, సంపత్, శ్రీకాంత్, రాజేంద్ర ప్రసాద్, భానుచందర్, శివ, తిరుపతి, బిందు, గోపి సాగర్, ఆనంద్ 25 లో గుట్టమీది నరేందర్, రూపా రెడ్డి, ఆరిఫ్, బాబు రావు, 26 లో వసంత్, ప్రభు, ఆరిఫ్ మహమ్మద్, సుమనళిని, దేవి ప్రియ, 29 లో రాములు, వెంకటేశ్, శ్రీనివాస్, విగ్నేష్, ప్రభాకర్, బాలరాజు, క ృషా?, యాదగిరి, కుంభగల్ల ధనరాజ్, అందె లక్ష్మణ్ రావు, జయరాం, 30 లో రవీందర్, అశోక్ కుమార్, మల్లేష్, పరమేశ్వర్, క్రాంతి కుమార్, వెంకటయ్య, మూర్తి, బొడ్డు శ్రీధర్, జై తది తరులు పాల్గొన్నారు.

# దస్తగిరి సాహెబ్ గ్యార్మి షరీఫ్ మహొత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి ,నాయకులు మెట్టుపల్లి రామచంద్రారెడ్డి



**ప్రొద్దుటూరు అక్టోబర్ 19 నంది పత్రిక** ప్రొద్దుటూరు పట్టణం మట్టి మసీదు వీధి నందు 25 వార్డు కౌన్సిలర్ మహేనూర్ మరియు టీడీపీ నాయకులు నూరి ఆహ్వానం మేరకు దస్తగిరి సాహెబ్ గ్యార్మి షరీఫ్ మహొత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి ,నాయకులు మెట్టుపల్లి రామచంద్రారెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబీబుల్లా ,%ుచీుఖజ% జిల్లా అధ్యక్షుడు చింతకుంట కుతుబుద్దీన్ ,ప్రొద్దుటూరు మార్కెట్ కమిటీ చైర్మన్ గారి భర్త మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు ,కౌన్సిలర్లు వంగనూరు మురళీధర్ రెడ్డి ,కమాల్ బాషా ,జిలాన్ గారు,కంకర గౌస్ గారు,పోసా భాస్కర్,మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య ,పెన్నా నగర్ బాషా,వద్ది ఓబులేసు,బాషా నాయకులు,కార్యకర్తలు 25 వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# ఎంపీ బస్తిపాటి నాగరాజు సహకారంతో ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో నీటి కుంటలో పడి మృతి చెందిన ఆరుగురు విద్యార్థుల కుటుంబాలకు అందిన ఆర్థిక సహాయం

## ఎంపీ సిఫార్సు తో ఒక్కో కుటుంబానికి రెండు లక్షలు చొప్పన ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరు ఎంపీ కార్యాలయంలో బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎంపీ నాగరాజు

**కర్నూలు నంది పత్రిక....** కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సహకారంతో ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో ఈతకు వెళ్లి నీటి కుంటలో ప్రమాదావశాత్తు మ ృతి చెందిన ఆరుగురు విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందింది... గత నెల 20 వ తేదీన చిగిలి గ్రామంలో ఐదవ తరగతి చదువుతున్న శశి కుమార్, కిన్నర సాయి, సాయి కిరణ్ , వినయ్, భీమేష్, మహబూబ్ లు పాఠశాల వదిలిన తరవాత ఈత కొట్టెందుకు నీటి కుంటలోకి దిగి ప్రమాదవశాత్తు మ ృతి చెందారు... పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలో భాగంగా ఢిల్లీలో ఉన్న ఎంపీ నాగరాజు విషయం తెలుసుకుని ఘటన పై అధికారులతో మాట్లాడటంతో పాటు, అదే రోజు ఢిల్లీకి వెళ్లిన సీఎం చంద్రబాబు ను కలిసి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కోరారు...పిల్లలు చనిపోయి నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలన్న ఉద్దేశం తో ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎంపీ సిఫార్సు చేయగా, ఒక్కో కుటుంబానికి రెండు లక్షల చొప్పున మంజూరయ్యాయి.. ఈ మేరకు సీఎంఆర్ఆఫ్ చెక్కులను ఎంపీ నాగరాజు నగరంలోని తన కార్యాలయం బాధిత కుటుంబాలకు అందజేశారు... ఈ సందరరేగా ఎంపీ మాట్లాడుతూ పిల్లలను కోల్పోయిన వారి కుటుంబాలకు ఏమి ఇచ్చిన ఆ లోటు తీర్చలేమని, బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు...



# ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి కి గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్నకి, సన్మానం చేసిన కుటుంబ సభ్యులు





**నందవరం నంది పత్రిక అక్టోబర్ 19** నందవరం మండలంలో కనకవీడు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కనకవీడు గ్రామానికి చెందిన గత నెలలో యాక్సిడెంట్ కింద చనిపోయి కె నరసింహులు కు సభ్యత్వం కార్డు మీద 5 లక్షల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగిందని అదేవిధంగా సీఎం ఫ్%శీ%డ్ కింద డబ్బులు నేరుగా లబ్ధిదారులు అకౌంట్ లోకి జమ అయ్యిందని సోమేశ్వరమ్మ రాఘవరెడ్డి వారికి 36000 మరియు కొమ్ము శిరోమణి, యెహోను కు ఒక లక్ష 30 వేల రూపాయలు అందించడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కనకవీడు గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న, ఉపాధ్యక్షులు కురవ రామలింగప్ప, కురువ శీను ,కురవ గంగాధర్, డీలర్ కురువ మునిస్వామి, నరసింహులు, హనుమంతు, శేఖర్, కురువ నరసింహులు మంగలి ప్రభాకర్, మాన్ దొడ్డి ఈరన్న, అశోక్, మోజేష్, తదితరులు పాల్గొన్నారు



# చెడుపై మంచి సాధించిన విజయానికి దీపావళి పండుగ ప్రతీక :డీఎస్పీకే ప్రమోద్







**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 19 నంది పత్రిక** దీపావళి చీకటిని తొలగించి వెలుగును పంచే పండుగగా చెడుపై మేలుని గెలుపుని ప్రతిబింబించే సందరమేని ఆళ్లగడ్డ డి.ఎస్.పి కే ప్రమోద్ అన్నారు. ఆదివారం నాడు పట్టణంలోని బాలసదనంలో ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా డీఎస్పీకే ప్రమోద్ పాల్గొన్నారు. ఈ సందరరేగా అక్కడ ఏర్పాటుచేసిన దీపావళి పండగ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ పర్వదినాన్ని సురక్షితంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ దీపావళి చీకటిని తొలగించి వెలుగును పంచే పండుగగా, చెడుపై మేలుని గెలుపుని ప్రతిబింబించే సందరమేని పేర్కొన్నారు. ఈ పర్వదినం ప్రజల జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, అభ్యుదయం నింపాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా పిల్లలు పటాకులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించేలా తల్లిదండ్రులు పర్యవేక్షించాలని సూచించారు. పటాకుల వల్ల కలిగే అగ్ని ప్రమాదాలు, కాలుష్యాన్ని నివారించే దిశగా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే పర్యావరణ హిత దీపావళి జరుపుకోవాలని, శబ్ద కాలుష్యాన్ని తగ్గించేలా మితమైన పద్ధతిలో పండుగను ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పండుగ ప్రజల హ ృదయాల్లో సానుకూల భావాలు, స్నేహభావం, ఐక్యత నింపి సామాజిక సమైక్యతను బలపరచాలని కోరారు. అనంతరం బాలసదనం లోని చిన్నారులతో కలిసిపోయి ఆప్యాయతతో ప్రతి ఒక్క చిన్నారిని ప్రేమతో పలకరించి మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారికి సూచించారు. ఆళ్లగడ్డరోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాల నుండి మాజీ రోటరీ క్లబ్ అధ్యక్షులు శబరీష్ (టీఎస్ బ్రదర్స్ ) సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం బాలసదనం40 మంది చిన్నారులకు దీపావళి సందరరేగా దుస్తులు స్వీట్స్ టపాకాయలు అందరికీ అందజేస్తారు. ఈ సందరరేగాడిఎస్పి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి దుస్తులు స్వీట్లు టపాసులు చిన్నారులకు అందజేశారు. డీఎస్పీకే ప్రమోద్ చిన్నారుల చేత కాకర్స్ వాటిని వెలిగించి చిన్నారులలో వెలుగు నింపారు బాలసదనం నిర్వాహకులు రోజా రమణి, జిల్లా శ్రీ శిశు సంక్షేమ శాఖ నోడల్ అధికారి ఏం పేరు ఉమా మహేశ్వరమ్మ,.రోటరీ క్లబ్ అధ్యక్షులు కార్యదర్శి పోలే పల్లె సత్యనారాయణ, బైసాని రవి ప్రకాష్, మాజీ అధ్యక్షులు ప్రముఖ పారిశ్రామికవేత్త, టీఎంసీ వేణుగోపాల్, బ్యాంకు బాలిరెడ్డి ప్రధానోపాధ్యాయులు. రామచంద్రారెడ్డి, అధ్యాపకులు మల్లేశ్వర్ రెడ్డి, రత్నరాజు, నిచ్చెన మెట్ల రామయ్య, వై సురేష్ కుమార్ బద్రి శెట్టి సత్యం, మాటీవీ ప్రసాద్, విన్నర్ విల్ అధ్యక్ష కార్యదర్శులు వై కవిత బైసాని ఉమామహేశ్వరి, పాల్గొన్నారు ఈ సందరరేగా డిఎస్పి కే ప్రమోద్ ను రోటరీ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో షీల్డ్ శాలువా తో ఘనంగా సన్మానించారు ,



# జీఎస్టీ సంస్కరణలు అన్ని వర్గాల ప్రజలకు ఒక వరం.





## జిల్లాలో సూపర్ జీఎస్టీ.... సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమాలు నిర్వహణ భేష్... కొద్దికాలం తరచుగా జిఎస్టి తనికెళ్ళి నిర్వహించాలి ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ.

**బీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 19 నంది పత్రిక** ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ మాట్లాడుతూప్రజల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర,, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చాయన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేసి వాటి ఫలాలు ప్రజలకు చేరేందుకు అధికారులు ప్రముఖ పాత్ర నిర్వహించాలన్నారు. సూపర్ జీఎస్టీ...సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా జీఎస్టీ తగ్గింపు ద్వారా ప్రజలకు ఏమేరకు లబ్ది చేకూరుతుందో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున జిల్లా యంత్రాంగం అవగాహన కార్యక్రమాలు చేపట్టడంపై అభినందనలు తెలియజేశారు. తగ్గిన జీఎస్టీ ధరలు క్షేత్రస్థాయిలో అమలు జరుగుతున్నది లేనిది అధికారులు పర్యవేక్షించాలి అన్నారు. 28%గా ఉన్న జీఎస్టీ ని 18 శాతం గాను 12 శాతం ఉన్న స్లాబును 5 శాతానికి తగ్గించడం, ఇన్సూరెన్స్, మెడికల్ రంగాలలో కొన్ని ఉత్పత్తులకు జీఎస్టీని జీరో చేయడం ద్వారా ప్రజలకు ఎంతో ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందన్నారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా లభించే ప్రయోజనాల గురించి ప్రతి ఒక్కరికి తెలిసేలా మరిన్ని అవగాహన కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు మనం జిల్లా స్థాయి షాపింగ్ ఫెస్టివల్ తో పాటు దీపావళి సెలబ్రేషన్ జరుపుకుంటున్నారు. ఈ సెప్టెంబర్ 22వ తేదీ నుంచి జిఎస్టి అమల్లోనికి రావడం దీని ద్వారా చాలా వరకు స్లాబ్స్ అనేవి రేషనల్ చేసుకొని దాదాపు 8 వేల కోట్ల టాక్స్ రూపంలో కోల్పోయినప్పటికీ, ఇది ప్రజలకి సేవింగ్స్ లాగా ఉంటుందనీ నిర?యం తీసుకోవడం జరిగింది అన్నారు.రాష్ట్ర మహిళా ఆర్థిక కార్పొరేషన్ చైర్పర్సన్ పీతల సుజాత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు ఏ విధంగా మేమే జరగాలనేది ఆలోచన చేస్తూనే ఉన్నామని దీనిలో భాగంగా జీఎస్టీ తగ్గింపుకు సహకారం అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ ప్రజలకు ఏ విధంగా మేలు చేయాలో అనేదే ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం ప్రజల కోసం ఆలోచనచేస్తున్నారన్నారు. సూపర్ జిఎస్టి .. సూపర్ సేవింగ్స్ ముగింపు ఉత్సవాల్లో భాగంగా ఆహుతులను అలరించిన "శుభ లాబ్ ఉత్సవ్ 2.0" సాంస్కృతిక కార్యక్రమాలు. సూపర్ జీఎస్టీ..... సూపర్ సేవింగ్స్ ముగింపు కార్యక్రమం "శుభ లాబ్ ఉత్సవ్ 2.0" సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలలో భాగంగా ఆదివారం కాస్మోపాలిటన్ క్లబ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కళా ప్రదర్శనలు ఆద్యాంతం అలరించాయి. జాతీయత ఉట్టిపడేలా, జాతీయ జెండాలతో సాంప్రదాయ దుస్తులతో పాలకొల్లు భారతీయ విద్యా భవన్స్ విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన స్వాగత న ృత్యం మంత్రముగ్ధుల్ని చేసింది. ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన ఫోక్ డాన్స్, శాస్త్రీయ న ృత్యం వెస్ట్రన్ డాన్స్ కళాభిమానులను ఆకట్టుకున్నాయి. భీమవరం జేఎల్ బి మున్సిపల్ బాలికల పాఠశాల విద్యార్థుల ప్రదర్శించిన గణనాయక ప్రదర్శన, తణుకు రూట్స్ పాఠశాల విద్యార్థుల ప్రదర్శించిన నవ దుర్గా థీమ్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. భీమవరం పీఎస్ఎం బాలికల పాఠశాల విద్యార్థులు జిఎస్టి తగ్గింపుపై చేసిన లఘునాటిక అందరిని ఆకట్టుకున్నది. జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు జీఎస్టీ నోడల్ అధికారి టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, మహిళా ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ పీతల సుజాత, భవన నిర్మాణ కార్పొరేషన్ చైర్మన్ వలవల బాబ్జి, క ృష? బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ గంట త్రిమూర్తులు, టైలర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు స్వామి, డీ.ఆర్.ఓ బి.శివన్నారాయణ రెడ్డి, వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ కె.శైలజ శ్రీ, భీమవరం ఆర్డీవో కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి మరియు జీఎస్టీ స్పెషల్ ఆఫీసర్ ఏ.అప్పారావు, సహాయ కమిషనర్ వి. కేదారేశ్వరరావు, డిపిసి సుశీల తేజవతి, జిఎస్టీ అధికారులు ఎన్.గంగాధరరావు, వి. రాజేష్ కుమార్, డి.శ్రీనివాసరావు, బి.నీలిమ, ఎఇఓలు వి.శైలజ, బి.హెచ్ ఇందిరా, ఎస్.అజయ్, ఇటీఎలు కె.సత్యనారాయణ యాదవ్, జి.పవన్ కుమార్, తదితరులు పాల్గొనున్నారు





## పెరిగిన ఎరువులు ధరలను తగ్గించాలి - ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం డిమాండ్.

**విజయవాడ చీఫ్ బ్యూరో అక్టోబర్ 19 నంది పత్రిక** జీఎస్టీ తగ్గింపు వల్ల ఎరువులు ధరలు తగ్గుతాయని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఆచరణలో మాత్రం కాంప్లెక్స్ ఎరువులైన నైట్రోజన్, ఫాస్ఫరస్, పొటాషియం ధరలను విపరీతంగా పెంచుకోవటానికి కంపెనీలకు అవకాశం కల్పించడం చాలా దుర్మార్గమని, తక్షణమే సబ్సిడీని పెంచి పెరుగుతున్న ఎరువులు ధరలను తగ్గించి రైతాంగానికి అందుబాటులో తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.కాటమయ్య,పి.జమలయ్యలు డిమాండ్ చేశారు. ఆ మేరకు నేడు ఒక పత్రిక ప్రకటనను విడుదల చేశారు. నూతనంగా పెంచిన ఎరువుల ధరల వల్ల మన రాష్ట్ర రైతాంగంపై సంవత్సరానికి సుమారు రూ. 300 కోట్లు,ప్రస్తుత రబీ సీజన్లో రూ.180 కోట్లుపైగా అదనపు భారం పడుతుందని వ్యవసాయం అంటే దండగ కాదు పండగగా మారుస్తామని చెబుతూ మరో వైపు రైతులపై కోట్లాది రూపాయల భారం మోపటం బాధాకరమని కేంద్ర ప్రభుత్వ విధానాలపై ద్వజమెత్తారు. ఒక వైపు జీ ఎస్టీ రెండు స్లాబ్ ల వలన ఎరువుల ధరలు తగ్గుతాయని చెబుతూ మరోవైపు రైతాంగంపై భారాల మోపుటం సిగ్గుచేటు అన్నారు. దేశంలో 50 శాతంపైగా, ఆంధ్రప్రదేశ్ లో 80శాతం పైగా భూముల్లో పంటల పండిస్తున్నది కౌలు రైతులేనని ఈ పెరిగిన ఎరువుల ధరల భారం కౌలురైతులే భరించవలసి ఉంటుందన్నారు. జిఎస్టి తగ్గింపు వల్ల రైతులకు ప్రయోజనం ఉంటుందని చెప్పిన ప్రభుత్వం అంతర్జాతీయ మార్కెట్లో ఎరువుల తయారీకి ఉపయోగించే ముడి సరుకుల ధరలు పెరిగాయని సాకుతో ఎరువులు ధరల పెంచి రైతులపై మోయలేని భారాలను మోపటం జీఎస్టీ ఫలాలు కంపెనీలకు తప్ప రైతులు కాదని ఆచరణలో రుజువైందన్నారు. కేంద్ర ప్రభుత్వం కంపెనీల ప్రయోజనాలను ద ృష్టిలో పెట్టుకుంటుంది గాని రైతాంగం ప్రయోజనాలను గాలికి వదిలేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో పనిచేసే ఇఫ్కో,క్రిభుకో సంస్థలు కూడా ఎరువుల ధరలు పెంచడానికి సిద్ధపడుతున్నాయి. ప్రభుత్వ విధానాలతో అసలే సాగు ఖర్చులు తడిసి మోపిడవుతూ పండించిన పంటలకు గిట్టుబాటు ధర కాదు కదా కనీసం మద్దతు ధరలు సైతం దక్కని దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో రైతులను ఆదుకోవలసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగం పై ఎరువుల ధరల బాదుడు మరింత ఆర్థిక భారం మోపుతుందని సబ్సిడీ పెంచి ఎరువులు ధరలు తగ్గించేందుకు యుద్ధ ప్రతిపాదికిన మీద చర్యలు చేపట్టాలని ఎ. కాటమయ్య,పి.జమలయ్య డిమాండ్ చేశారు.

## చూపరులను ఆకట్టుకునే..... చామరధారిణి కుడ్య శిల్పం......

**కడప జిల్లా చీఫ్ బ్యూరో అక్టోబర్ 19 నంది పత్రిక** వల్లూరు మండలంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన దక్షిణ కాశీ, పంచనదీ క్షేత్రం పుష్పగిరి శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ గాలిగోపురంపై చామర ధారిణి కుడ్య శిల్పం చూపరులను ఆకట్టుకుంటుందని ఆదివారం రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ అన్నారు.హిందూ దేవాలయాలలో కొన్ని పూజా సమయాలలో దేవునికి వింజామర లాగా వీచే ఉపకరణమే చామరమని తెలిపారు. రాజులకు గాలి కోసం వీటిని ఉపయోగిస్తారని చెప్పారు. చామరం (వింజామర) లను ఉపయోగించే స్త్రీలను చామరధారిణి అంటారని వివరించారు.చామరాలనుఉపయోగించే పురుషులను చామర గ్రాహి అంటారని తెలిపారు.చామరాలను పట్టుకోవడానికి వెండితో తయారుచేసిన పిడి ఉంటుందన్నారు. హిమాలయాలలో ని లడఖ్, టిబెట్ వంటి ప్రాంతాలలో చమరీ లేదా యాక్ జంతువుల(శాస్త్రీయ నామం %దీశం స్త్రతీబఅఅఅవఅం%, తెలుగులో జడల బర్రె) తోక(సంస్కృతంలో చమరీ పుచ్ఛం.. పుచ్ఛమంటే తోక) భాగం నుంచి తీసిన లేత గోధుమ రంగు లేదా తెల్లని వెంట్రుకలతో చామరాలను తయారు చేస్తారని చెప్పారు. ఈ కుడ్య శిల్పంలో కుడికాలు స్థిరంగా ఉంచి,ఎడమ కాలు కొద్దిగా వంచి (కుంచితం) వైష?వాసనంలో ఉందని తెలిపారు. కుడి చేతిని పైకెత్తి చామరాన్ని పట్టుకొని హుందాగా కనిపిస్తోందనన్నారు. ఎడమ చేతిని తొడపై వుంచి నాలుగు వేలు కనిపించే విధంగా ఆనాటి శిల్పులు అదుతంగా చెక్కారని వివరించారు. చేతులకు కేయూరం (వంకి),కాళ్లకు కడియాలు, మేఖల , మెడలో ఆభరణాలు, కొన్ని ఆభరణాలు వక్షస్థలి క్రిందకు ఉన్నాయని తెలిపారు.

## అడ్వాన్స్ దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఆనందరావు

### టపాసాలు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు వహించండి, పర్యావరణాన్ని కాపాడండి, భూమిపై కాలుష్యాన్ని తగ్గిద్దాం: ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం చీఫ్ బ్యూరో అక్టోబర్ 19: నంది పత్రిక** అమలాపురం నియోజకవర్గ ప్రజలకు అభివ ృద్ధి ప్రదాత స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు గారు ఒక్కరోజు ముందుగా దీపావళి శు భాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి కి ప్రజల జీవితాల్లో కోటి కాంతులు నింపాలని ఎమ్మెల్యే ఆనందరావు ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా.. చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా,దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి ప్రతీ ఇంటా ఆనందాలను, సిరులను కురిపించాలని ఎమ్మెల్యే అయితాబత్తుల కోరుకున్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ సకల శు భాలు, సంపదలు, సౌభాగ్యాలు కలగాలని, ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలని శాసనసభ్యులు ఆనందరావు అభిలషించారు. మనలో నీ అజ్ఞా నాందకారాన్ని తొలగించి, జ్ఞాన దీపాలు వెలిగించేదే దీపావళి.. ఈ దీపావళి పర్వదినాన ఆయురారోగ్య ఐశ్వర్యాలతో తులతూగాలి అని కోరుతూ అదేవిధంగా మన అమలాపురం నియోజకవర్గం ప్రజానీకం సుభిక్షంగా ఉండాలని మనసారా కోరుకుంటూ అమలాపురం నియోజకవర్గం తో పాటు .. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజలందరికీ ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. . ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్ర త్తలు తీసుకొని దీపావళిని పర్యావరణహితంగా సంతోషంగా జరుపుకోవాలని మ రొక్కసారి బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజానీకానికి శాసనసభ్యులు ఆనందరావు గారు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# పాల్వంచ ఆర్టీఏ చెక్‌పోస్టుపై ఏసీబీ దాడులు..!

**ఏసీబీ దాడులతో బయటపడిన అవినీతి వ్యవస్థ**

**రూ. 25 వేల అనధికార నగదు స్వాధీనం**

**అధికారులు, సిబ్బంది పాత్రపై అనుమానాలు**

**నగదు లావాదేవీలపై సమాధానం ఇవ్వని ఎంవిఐ మనోహర్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చీఫ్ బ్యూరో అక్టోబర్ 19 నంది పత్రిక** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ ఆర్టీఏ చెక్‌పోస్టులో అవినీతి మరోసారి బహిర్గతమైంది. వాహనాల చెకింగ్ పేరుతో నెలకొన్న 'క్యాష్ చెకింగ్' వ్యవస్థపై ఏసీబీ అధికారులు శనివారం అర్ధరాత్రి నుంచి విస్త ృత దాడులు నిర్వహించారు. వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య ఆధ్వర్యంలో పాల్వంచ మండలం నాగారం చెక్‌పోస్టు పరిసర ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నాయి. ఏసీబీ ఇన్‌స్పెక్టర్లు సట్ల రాజు, లావుడియా రాజు, ఇతర సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. చెక్‌పోస్టులో పనిచేస్తున్న సిబ్బంది వాహనదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదులపై ఏసీబీ అధికారులు ముందుగా గోప్య సమాచారం సేకరించి, ఆ తర్వాత దాడులకు దిగినట్టు సమాచారం.

**డీఎస్పీ సాంబయ్య మాట్లాడుతూ..** ఈ చెక్‌పోస్టులో పర్మిట్, ఓవర్‌లోడ్, ఫైన్, టాక్స్ కలెక్షన్ లాంటి అంశాల్లో ఏ ఒక్కటి సక్రమంగా అమలు కావడం లేదు. అధికారిక రసీదులు ఇవ్వకుండా అనధికారంగా డబ్బులు వసూలు చేస్తున్నట్టు మాకు సమాచారం వచ్చింది. అందుకే శనివారం రాత్రి 12.30 గంటల నుంచి దాడులు ప్రారంభించాం అని ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపారు. ఈ సోదాల్లో ఇప్పటివరకు అనధికారంగా వసూలు చేసిన సుమారు రూ.25 వేల పైచిలుకు నగదు ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ డబ్బులు చెక్‌పోస్టు సిబ్బంది వద్ద దొరికాయని, వాటికి సంబంధించి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (ఎంవిఐ) మనోహర్ ఎలాంటి సమాధానం ఇవ్వలేకపోయారని ఆయన వెల్లడించారు.

"ఈ నగదు మూలం, బాధ్యత ఎవరిది అనే విషయంపై పూర్తి స్థాయి విచారణ జరపాల్సి ఉంది. చెక్‌పోస్టులో విధానాలు పూర్తిగా నియమావళి విరుద్ధంగా నడుస్తున్నాయి" అని అన్నారు.

**అన్నింటికీ నిర్దిష్ట రేటు..** ప్రతి వాహనానికి రూ.200 నుంచి రూ.500 వరకు, ఇసుక రవాణాకు రూ.2000 వరకు నిర్దిష్ట రేటు ఉండేదిగా ఏసీబీ గుర్తించింది. డ్రైవర్లు చెబుతున్న వివరాల ప్రకారం డబ్బులు ఇచ్చిన వారినే ముందుకు పంపే పద్ధతి సర్వసాధారణంగా మారిందని తెలిసింది. దాడుల్లో అధికారులు చెక్‌పోస్టు రికార్డులు, రసీదు పుస్తకాలు, కంప్యూటర్ డేటా సీజ్ చేశారు. సిబ్బంది మొబైళ్లను కూడా పరిశీలించి లావాదేవీల ఆధారాలు సేకరిస్తున్నారు. ప్రాథమికంగా ఇది వ్యక్తిగత లావాదేవీ కాకుండా ఒక వ్యవస్థాత్మక అవినీతిగా మారిందని ఏసీబీ అధికారులు భావిస్తున్నారు. ప్రతిరోజూ ఈ చెక్ పోస్ట్ మిధుగా వందలాది వాహనాలు ఈ చెక్‌పోస్టు ద్వారా వెళ్తున్నా, లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ పత్రాలు పరిశీలించకుండా డబ్బులు తీసుకుని వదిలేస్తున్నారని సమాచారం. ఈ వ్యవహారంలో పలువురు ఆర్టీఏ సిబ్బంది పేర్లు ఏసీబీ ద ృష్టిలోకి వచ్చాయని, వారిని విచారణకు పిలిచే ప్రక్రియ కొనసాగుతోందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

పేపర్లు ఉన్నా లేకపోయినా, డబ్బు ఇచ్చినవాళ్లకే వదిలేస్తారు. ఏసీబీ వచ్చి చూసినదే నిజం బయటపడటానికి దారితీసింది అని పలువురు డ్రైవర్లు ప్రజా జ్యోతితో ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలు కూడా ఈ దాడులను స్వాగతిస్తూ, ప్రజల కష్టార్జిత డబ్బును అధికార దోపిడీగా మార్చిన చెక్‌పోస్టు వ్యవస్థపై ఏసీబీ చేయివేసింది.. ఇకనైనా సక్రమమైన చెకింగ్ వ్యవస్థ రావాలి అని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఏసీబీ అధికారులు చెక్‌పోస్టు రికార్డులు, సిబ్బంది వివరాలు సేకరిస్తూ విచారణ కొనసాగిస్తున్నారు. ఇప్పటికే కొంత నగదు స్వాధీనం చేసుకున్నట్టు, పూర్తి వివరాలు త్వరలో అధికారికంగా వెల్లడిస్తామని ఏసీబీ వర్గాలు తెలిపాయి.

# శ్రీ బాలశివడిగ్రీ కళాశాలలో ఘనంగా ఎన్ సి సి యూనిట్ ప్రారంభం



**ఎన్ సి సి ,లో చేరండి ఉన్నత భవిష్యత్తును తీర్చిదిద్దుకోండి**

**ఎన్ సి సి, సిటిఓ భూమిరెడ్డి రవికళ్యాణ్**

**యువతరం రేపటి భవితవ్యానికి పునాది దేశ రక్షణలో విద్యార్థులు భాగస్వామ్యంప్రిన్సిపల్ ఎస్బి సురేష్ బాబు,**

**ఎన్ సి సి,సేవా మార్గం వ్యక్తిత్వ వికాసం ఉక్కు సంకల్పం- నైతిక విలువలు- ఇవి నేటి తరానికి ఆభరణాలు**

**కడప జిల్లా(మైదుకూరు) చీఫ్ బ్యూరో అక్టోబర్ 19 నంది పత్రిక** శ్రీ బాల శివ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజ్ స్వామీజీ, ప్రిన్సిపల్ ఎస్బి సురేష్ బాబు, నేషనల్ క్యాడేట్ క్రాప్స్ ఎన్సిసి సిటిఓ కేర్ టేకర్ ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఆధ్వర్యంలో ఎన్సిసి ఆర్మీ బెటాలియన్ వారిని సాదరంగా ఆహ్వానించి పూల కుండి మొక్కను అందించి అందించి హ ృదయపూర్వక స్వాగత అభినందనలు తెలపడం జరిగింది. 30 ఆంధ్ర బెటాలియన్ ఎన్సిసి కడప ఆర్మీ సోల్జర్స్ ఆధ్వర్యంలో మైదుకూరు లోని వనిపెంట రోడ్డు లో ఉన్నటువంటి శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఎన్సిసి యూనిట్ ను ప్రారంభించి డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులను రన్నింగ్ ,హైటు, వివిధ పరిశీలన ద్వారా శరీర దారుద్యాన్ని పరిశీలించి ఎన్సిసిలోకి విద్యార్థులను సెలెక్ట్ చేయడం జరిగింది. సెలెక్ట్ అయిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యంతో ఫోటోలు దిగి, ఎన్ సిసి



బెటాలియన్ వారు విద్యార్థులకు దిశా నిర్దేశం చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎస్బి సురేష్ బాబు, ఎన్సిసి సిటిఓ ఆఫీసర్ భూమిరెడ్డి రవికళ్యాణ్ మాట్లాడుతూ మైదుకూరు ఎన్నో ఏళ్లుగా నియోజకవర్గ స్థాయిలో డిగ్రీ విద్యార్థులకు ఎన్ సిసి లేక దూర ప్రాంతాలకు వెళ్లి హాస్టల్లో రూమ్లలో ఉంటూ ఎన్సిసి కోసం విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఇప్పుడు ఎటువంటి ఇబ్బంది ఏమీ లేకుండా శ్రీబాలశివ డిగ్రీ కళాశాలలో విద్యార్థు అందరికీ అందుబాటులో ఎన్సిసి యూనిట్ ను ప్రారంభించడం జరిగిందని విద్యార్థులకు ఉన్నతమైన చదువులతో పాటు ఆటపాటలతో ప్రక ృతి పర్యావరణంలో ఉన్న విశాలమైన ఆటస్థలం కలిగిన కళాశాలని,కళాశాలలో కొత్త ఎన్‌సీసీ (నేషనల్ క్యాడెట్ కార్ప్స్) యూనిట్ ప్రారంభం అనేది కళాశాల విద్యార్థులలో క్రమశిక్షణ, నాయకత్వం మరియు దేశభక్తిని పెంపొందించే ఒక ప్రక్రియ. ఈ యూనిట్ ద్వారా, విద్యార్థులు సైన్యం, నావికాదళం మరియు వాయుసేన విభాగాలలో శిక్షణ పొందుతారు మరియు ప్రాథమిక సైనిక శిక్షణ, కవాతు వంటి అంశాలను నేర్చుకుంటారు.ఎన్ సిసి ద్వారా శిక్షణ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన శిక్షణ ఇవ్వబడుతుంది.నాయకత్వం: క్యాడెట్‌లలో నాయకత్వ లక్షణాలను అభివ ృద్ధి చేస్తారు.దేశభక్తి: దేశం పట్ల నిస్వార్థ సేవ చేసే స్ఫూర్తిని పెంపొందిస్తారు. శిక్షణ రకాలు: సైన్యం, నావికాదళం మరియు వాయుసేన విభాగాల ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు 30 ఆంధ్రా బెటాలియన్ ఆర్మీ సోల్జర్స్ వారి ఆధ్వర్యంలో సెలక్షన్లు నిర్వహించి విద్యార్థులను ఎన్సిసికి ఎంపిక చేసుకోవడం జరుగుతుందని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ బాలశివ డిగ్రీ కళాశాల ఉపాధ్యాయ బృందం, ఎన్సిసి బెటాలియన్ బ ృందం పాల్గొనడం జరిగింది.



# జీఎస్టీ తగ్గింపుతో ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది





## సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ ప్రజలకు ఎంతో లబ్ది

## పాత జీఎస్టీ వసూలు చేసే వ్యాపారస్తులపై ఫిర్యాదు చేయండి... చర్యలు తీసుకుంటాం

## హేలాపురి ఉత్సవం... షాపింగ్ ఫెస్టివల్ కార్యక్రమాలు పండుగ వాతావరణంలో జరిగాయి

## హేలాపురి ఉత్సవం... షాపింగ్ ఫెస్టివల్ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

**ఏలూరుచీఫ్ బ్యూరో, అక్టోబర్, 19 :నంది పత్రిక** జీఎస్టీ తగ్గించడం ద్వారా ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు హాలులో ఆదివారం రాత్రి జరిగిన 'సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్..లో భాగంగా నిర్వహిస్తున్న 'హేలాపురి ఉత్సవం... షాపింగ్ ఫెస్టివల్ ముగింపు కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష?య్య (చంటి) లతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు ద్వారా ప్రజలకు ఎంతో లబ్ది కలుగుతుందన్నారు. జీఎస్టీ తగ్గింపుతో నిత్యావసర వస్తువులతో పాటు, ఎలక్ట్రానిక్స్, చిన్న, పెద్దతరహా వాహనాల ధరలు పెద్దఎత్తున తగ్గాయన్నారు. జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్యతరగతి కుటుంబాలు నెలకు 5 వేల నుండి 10 వేల రూపాయల వరకు ప్రతీ కుటుంబానికి ఆదా అవుతుందన్నారు. జీఎస్టీ సంస్కరణల ఫలాలు ప్రతీ కుటుంబానికి మరింత అవగాహన కలిగించేందుకు గత నెల రోజుల నుండి వివిధ అంశాలపై గ్రామ/వార్డ్ సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో పండుగ వాతావరణంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జీఎస్టీ ఫలాలు ప్రతీ కుటుంబానికి చేరాలన్న ఉద్దేశ్యంతో గత నెల రోజులుగా జిల్లాలో పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జీఎస్టీ స్లాబులు మార్పులపై ప్రజలలో అవగాహన పెరిగిందని, జీఎస్టీ పాత ధరలు వసూలు చేసేవారిని ప్రజలు ప్రశ్నించాలన్నారు. పాత జీఎస్టీ వసూలు చేసే వ్యాపారస్తులపై ఫిర్యాదు చేస్తే వెంటనే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు ఒక వరమని, ప్రజల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చాయన్నారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష?య్య (చంటి) మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో రాష్ట్ర ప్రభుత్వం ఏటా 8 వేల కోట్ల రూపాయలు నష్టపోతున్నప్పటికీ, పేదవారికి అన్ని వస్తువుల ధరలు అందుబాటులో ఉంచాలన్న లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ రేట్లను తగ్గించాయన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా హేలాపురి ఉత్సవం.. షాపింగ్ ఫెస్టివల్ లో 500 రూపాయలు, అంతకుమించి కొనుగోలు చేసిన వినియోగదారుల పేర్లను లక్కీ డ్రా తీసి ముగ్గురు విజేతలకు మొదటి బహుమతిగా బైక్, రెండవ బహుమతిగా ఎయిర్ కండీషనర్, మూడవ బహుమతిగా ఎల్ ఈ డి టివి లను కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్, ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హేలాపురి ఉత్సవం.. షాపింగ్ ఫెస్టివల్ నిర్వహణకు సహకారం అందించిన దాతలు నవభారత్ లిమిటెడ్, గోద్రెజ్ అగ్రోవేట్ లిమిటెడ్, గోర్మెట్ పాప్ కార్న్కా కంపెనీ, విన్నర్ సెరామిక్స్ లిమిటెడ్ యాజమాన్యాలను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అభినందించారు.

హేలాపురి ఉత్సవం.. షాపింగ్ ఫెస్టివల్ ముగింపు ఉత్సవాలను పెద్దఎత్తున బాణాసంచాలతో పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ఈ సందర్భంగా కలెక్టర్ తో సెల్ఫీ దిగేందుకు విద్యార్థినులు పోటీ పడ్డారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమీషనర్ నాగార్జునరావు, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, జిల్లా పరిషత్ సీఈఓ ఎం. శ్రీహరి, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా దీపాలు వెలగాలి. ఆనందాలు వెల్లువలా పొంగాలి'.

## మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి దీపావళి శుభాకాంక్షలు.



**తాడేపల్లి చీఫ్ బ్యూరో అక్టోబర్ 19 నంది పత్రిక** వెలుగుల పండుగ దీపావళి తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి అంటేనే కాంతి, వెలుగుతో పాటు, చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం, దుష్టశక్తులపై దైవశక్తి .. సాధించిన విజయాలకు ప్రతీకగా జరుపుకునే పండుగ అని వైయస్ జగన్ అన్నారు. ఈ దీపావళి పండుగ ప్రజలందరి జీవితాల్లో ఆనంద కాంతులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పర్వదినం సందర్భంగా తెలుగు ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని, దివ్వెల వెలుగులలో ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో విరాజిల్లాలని వైయస్ జగన్ అభిలషించారు.

# మౌలానా హఫీజ్ పీర్ షబ్బీర్ అహ్మద్ మరణం తీరని లోటు

**- ఆయన జీవితం విద్యా ప్రచారం, మరియు మానవతా విలువలకు అంకితం.**

**- షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్.**

**విజయవాడ చీఫ్ బ్యూరో అక్టోబర్ 19 నంది పత్రిక** తెలుగు రాష్ట్రాల ప్రఖ్యాత మతపండితుడు, జమియత్ ఉలేమా–ఎ–హింద్ తెలుగు రాష్ట్రాల అధ్యక్షుడు మౌలానా హఫీజ్ పీర్ షబ్బీర్ అహ్మద్ ఇక లేరని తెలిసి హృదయం కలిచివేసిందని అన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. ఈ మేరకు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, మౌలానా హఫీజ్ పీర్ షబ్బీర్ అహ్మద్ మరణం మతపరమైన, సామాజిక, విద్యా రంగాలకు తీరని లోటని అన్నారు. ఆయన జీవితం అంతా మత సేవ, విద్యా ప్రాచుర్యం, మరియు మానవతా విలువల ప్రోత్సాహానికి అంకితం అయిందని అన్నారు. శాంతి, సహనం, ఐక్యత వంటి విలువలను సమాజంలో వ్యాప్తి చేసిన గౌరవనీయ వ్యక్తి ఆయన అని పేర్కొన్నారు. ముస్లిం సమాజం కోసం నిస్వార్థంగా పనిచేసిన గొప్ప నాయకుడని అన్నారు. మౌలానా హఫీజ్ పీర్ షబ్బీర్ అహ్మద్‌తో తనకు వ్యక్తిగత అనుబంధం కూడా ఉందని, ఆయన సౌమ్యత, వినయం, మరియు సమాజం పట్ల ఉన్న నిబద్ధత ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. అల్లాహ్ తాలా ఆయన ఆత్మకు జన్నత్ అల్ ఫిర్దౌస్ లో ఉన్నత స్థానం ప్రసాదించాలని, ఆయన కుటుంబ సభ్యులకు, శిష్యులకు, అభిమానులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే ఓర్పు ప్రసాదించమని అల్లాహ్‌ను ప్రార్థిస్తున్నాను అని తెలిపారు.

# బాణాసంచా దుకాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ..



**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో అక్టోబర్ 19 నంది పత్రిక** జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ ఆదివారం రాత్రి విద్యాధరపురం స్టేడియంను సందర్శించారు. అక్కడి బాణసంచా విక్రయాల దుకాణాలు పరిశీలించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. బాణసంచా విక్రయాలకు అనుమతి పొందిన దుకాణదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నంబర్ 9154970454 ను ఆయా ప్రాంతాల్లో డిస్ప్లే చేయాలన్నారు. అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్ ద్వారా ప్రజలకు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు.



# రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొలుసు పార్థసారధి



**నూజివీడు: చీఫ్ బ్యూరో అక్టోబర్ 19 నంది పత్రిక** దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి పర్వదినం ప్రజలందరి జీవితాల్లో చీకట్లను చెరిపేసి సరికొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. కేంద్ర సహకారం, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని, రాష్ట్ర ప్రజల జీవితాల్లో ఆనందం ఐశ్వర్యం విలసిల్లాలని, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. దీపావళిని ప్రజలంతా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.

# వాన బీభత్సం

నైరుతి రుతుపవనాల తిరోగమనం, ఈశాన్య రుతుపవనాల ఆగమన సందర్భంగా సముద్ర ఉపరితలంపై ఏర్పడిన ఆవర్తన ప్రభావంతో నగరాన్ని శనివారం కారుమబ్బులు చుట్టుముట్టాయి. రాత్రి 11 గంటల నుంచి ఆదివారం ఉదయం ఆరు గంటల వరకు విరామం లేకుండా వర్షం పడింది. విజయవాడ రూరల్ ప్రాంతంలో అత్యధికంగా 109.2 మిల్లీమీటర్ల వర్షం పడింది. ఈ వర్షానికి జక్కంపూడి, నున్న, కండ్రిగ ప్రాంతాలు పూర్తిగా జలమయం అయ్యాయి. విజయవాడ ఈస్ట్ మండలంలోనూ 98.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. పటమట, రామవరప్పాడు, గురునానక్ కాలనీ, ఆటోనగర్, పటమటలంక ప్రాంతాలు జలమయం అయ్యాయి. బెంజిసర్కిల్ నుంచి పటమట హై స్కూల్ రోడ్డు వరకు బందరు రోడ్డుపై వర్షపు నీరు భారీగా నిలిచిపోయింది. రామవరప్పాడు రింగ్ నుంచి ఏలూరు రోడ్డుపై విద్యుత సౌత వరకు రోడ్డు కాల్వను తలపించింది. ప్రధాన రహదారులన్నీ పూర్తిగా జలమయం కావడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నార్త్ మండలంలో 97.8 మిల్లీమీటర్లు, సెంట్రల్‌లో 97.2 మిల్లీమీటర్లు.

# జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

## నీలం సత్యనారాయణ,యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) వ్యవస్థాపక కమిటీ అధ్యక్షులు

## పి. నాగేంద్రుడు,నగర అధ్యక్షులు యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్)

**నంది పత్రిక కర్నూలు బ్యూరో** రాష్ట్రంలో జర్నలిస్ట్ లు రోజు రోజుకు కుట్రలకు బలయ్యే జీవన పరిస్థితులు ఉన్నాయని,ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) వ్యవస్థాపక కమిటీ అధ్యక్షులు నీలం సత్యనారాయణ,కర్నూలు నగర అధ్యక్షులు పి.నాగేంద్రుడు విజ్ఞప్తి చేశారు. ఆదివారం యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) కర్నూలు నగర అధ్యక్షులు పి. నాగేంద్రుడు ఆధ్వర్యంలో నగర కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటుచేశారు. సమావేశానికి యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) వ్యవస్థాపక కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నీలం సత్యనారాయణ,బి. చిన్న రామాంజనేయులు,సభ్యులు కరణ్ హాజరయ్యారు.ఈ సందర్బంగా నీలం సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్ట్ లు రాజకీయాల మధ్యలో నలిగిపోతున్నా రని అన్నారు.రాజకీయ నాయకులు ఎన్నికల ముందు జర్నలిస్ట్ లను ఆట వస్తువులుగా భావించి,ఉచిత హామీలు ఇవ్వడం,గెలిచిన తరువాత హామీలను తుంగలో తొక్కడం జరుగు తుంది అని అన్నారు.అంతేకాకుండా వార్త సేకరణలో భాగంగా వృత్తి ధర్మాన్ని పాటించే జర్నలిస్ట్ లపై రాజకీయ పార్టీలు కక్ష పూరిత చర్యలకు పాల్పడడం,అక్రమ కేసులు,దాడులు,చివరికి హత్యలు చేయడానికి కూడా వెనుకాడని దుస్థితి నెలకొందని ఆవేదన చెందారు.ఇలాంటి సమస్యలను ఎదుర్కోవాలంటే జర్నలిస్ట్ లు రాజకీయాలకు అతీతంగా ఐక్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని హితవుపలికారు.ప్రజల్లో ఐక్యతను చీల్చి ప్రభుత్వాలను కాపాడుకుంటున్న నేప థ్యంలో జర్నలిస్ట్ ల ఐక్యతను సైతం చీల్చడం ప్రారంభించినట్లు చెప్పారు. వాస్తవానికి ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే నేటి సమాజంలో జర్నలిస్ట్ లు గురవుతు న్న సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు.అదేవిదంగా జర్నలిస్ట్ లపై దాడులు జరగకుండా ఆడ్ హక్ కమిటీ లు ఏర్పాటుచేయాలనీ,అందులో జిల్లా కలెక్టర్ / జిల్లా ఎస్పీలను చైర్మన్ లుగా నియమించాలని,%=చీ×% ప్రాతిపదికగా జర్నలిస్ట్ లను గుర్తించాల్సిన బాధ్యతను కాపాడాలని డిమాండ్ చేశారు. అలాగె వర్కింగ్ జర్నలిస్ట్ ల కోసం ప్రతి జిల్లా, నియోజకవర్గం,మండలం వారీగా ఇళ్ల స్థలాలు కేటాయించి,ప్రత్యేకంగా జర్నలిస్ట్ కాలనీలు ఏర్పాటుచేయాలనీ పేర్కొన్నారు.భవిష్యత్ లో జర్నలిస్ట్ ల సమస్యల పట్ల యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) నిర్వహించే పోరాటాలకు జర్నలిస్ట్ సమాజం సహకరించాలని వారు పిలుపునిచ్చారు. నగర అధ్యక్షులు పి.నాగేంద్రుడు మాట్లాడుతూ ఈ సమావేశంలో జర్నలిస్ట్ ల సమస్యలే కాకుండా సామాన్య ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా సమావేశం సాగిందని అన్నారు. మీడియా రంగానికి వెన్నుదన్నుగా నిలుస్తున్న జర్నలిస్ట్ లు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న కష్టాలు,అవసరాలను ప్రధానంగా చర్చించడం జరిగిందన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న జర్నలిస్ట్ లకు ప్రభుత్వం అన్ని విధాలా తోడ్పాటు అందించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో శ్రీలం సత్యనారాయణ,షేక్ మాలిక్ భాష, మధు,దామోదర్, రాజశేఖర్,కరుణాకర్, రాజేంద్ర,లోకేష్,తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

**రాష్ట్రంలో జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు :**

**1.జర్నలిస్ట్ లకు రక్షణ :** ప్రాణాలకు తెగించి సమాచారాన్ని అందిస్తున్న జర్నలిస్ట్ లపై రాజకీయ పార్టీలు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ అక్రమకేసులు బనాయిం చడం దుర్మార్గం.కావున ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి చర్యలకు పాల్పడకుండా ప్రత్యేక చట్టం చేయాలి.జర్నలిస్ట్ లకు రక్షణ కల్పించాలి.ఇప్పటికే జర్నలిస్ట్ లపై అక్రమంగా పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి.

**2.అక్రిడిటేషన్ కార్డులు :** అక్రిడిటేషన్ కార్డులు మంజూరు ప్రక్రియను మరింత సరళతరం చేయాలి.

**3.జర్నలిస్ట్ ల పిల్లలకు విద్యా రాయితీ :** వర్కింగ్ జర్నలిస్ట్ ల పిల్లల ఉన్నత విద్యకు ఆర్థిక తోడ్పాటు అందించడానికి ప్రత్యేక విద్య రాయితీలు (ఫీజు రీయింబర్స్‌మెంట్) కల్పించాలి.

**4.ప్రయాణ రాయితీలు :** విధి నిర్వహణలో నిత్యం ప్రయాణించే వర్కింగ్ జర్నలిస్ట్ లకు బస్ పాస్,రైల్వే పాసులను సకాలంలో అందించాలి.

**5.ఇళ్ల స్థలాలు / గృహాలు :** ప్రతి వర్కింగ్ జర్నలిస్ట్ కు పట్టణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు లేదా గృహాలను కేటాయించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. ప్రతి మండలంలో జర్నలిస్ట్ కాలనీలు ఏర్పాటుచేయాలి.

**6. హెల్త్ కార్డులు :** అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న జర్నలిస్ట్ కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా మెరుగైన హెల్త్ కార్డులను మంజూరు చేయాలి.



# కృష్ణాజిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు,

**కృష్ణాజిల్లా చీఫ్ బ్యూరో అక్టోబర్ 19 నంది పత్రిక** ప్రమాదాలకు తావులేని ప్రశాంతమైన వాతావరణం మధ్యలో కుటుంబ సభ్యులందరి సమక్షంలో ఆనందభరితంగా ఈ దీపావళి పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, కృషా?జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన ఆనందాలను, సంతోషాలను, కొత్త కాంతులను తీసుకురావాలని, అలాగే దీపావళి పండుగను సురక్షితంగా జరుపుకోవాలని తెలిపారు. చిన్న పిల్లలతో టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్త వహిస్తూ, తల్లిదండ్రులు లేదా పెద్ద వారి పర్యవేక్షణలో వారు ఉండేలా చూడాలని తెలిపారు. అధిక శబ్దం కలిగిన బాణసంచాను కాల్చే సమయంలో తోటి వారికి ఇబ్బంది కలగకుండా బంధుమిత్రులు, కుటుంబ సభ్యులందరూ కలిసి ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు. ఎటువంటి అగ్ని ప్రమాదాలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, విధి నిర్వహణలో ఉండే పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజా భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో తమ వంతు బాధ్యత నిర్వహించాలని సూచించారు.అనధికారికంగా బాణ సంచా నిల్వలు కలిగి ఉండటం వలన ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉంది. కనుక అలాంటి సమాచారం ఎవరికైనా తెలిస్తే వెంటనే సమీప పోలీసు వారికి సమాచారం అందించాలని అన్నారు. మందు గుండు సామాను, బాణసంచా విక్రయ కేంద్రాల వద్ద తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ పద్ధతులను అవలంబించాలని, దుకాణ యజమానులు నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు.ప్రతి ఒక్కరం బాధ్యతగా వ్యవహరిస్తేనే ప్రమాదాలను నివారించవచ్చు. ప్రమాదాలు లేని దీపావళి జరుపుకోవడానికి ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి తెలియజేశారు.



# పేద ప్రజలకు మెరుగైన వైద్యం..



రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కు మెరుగైన వైద్యం అందించ కృతనిశ్చయంతో ముందుకు వెళుతందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందఠరేగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వివిధ రకాలుగా సమాజిక సేవ చేస్తుందని కొనియాడారు. వైద్య శిబిరానికి వచ్చిన వారిని పరీక్షించి వారికి తగిన మందులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. దేశంలో, రాష్ట్రంలో ఎక్కడైన ఎప్పుడు విపత్తులు సంభవించిన క్లబ్ ముందుంటుందని అన్నారు. ఆనాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీని ప్రారంభిస్తే సీఎం రేవంత్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంచడం జరిగిందని వివరించారు. ప్రైవేటు రంగం వారు కూడా పేదవారికి సహకారం అందించాలని సూచించారు. మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జూపల్లిలో గజరాజుల దాడులు

పులిచెర్ల మండలంలో పంటలపై ఏనుగుల గుంపు దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. మండలంలోని పాళెం పంచాయతీలో శనివారం రాత్రి ఏనుగుల గుంపు పంటలను ధ్వంసం చేయడంతో అపారనష్టం వాటిల్లింది. తూర్పు విభాగం అటవీ ప్రాంతంలోని బోదబండ నుంచి శనివారం రాత్రి బయలుదేరిన 7 ఏనుగుల గుంపు అటవీ సరిహద్దులో ఉన్న పాళెం పంచాయతీ జూపల్లి వద్దకు చేరుకున్నాయి. గ్రామంలోని రైతులు శివయ్య, రఘు, జయపాల్, మునస్వామి, మోహన్, సుబ్బరత్నకు చెందిన మామిడిచెట్ల కొమ్మలను ఏనుగుల గుంపు పూర్తిగా విరిచేశాయి. కొబ్బరిచెట్లను ధ్వంసం చేశాయి. పశుగ్రాసాన్ని తినేశాయి. పంటలను ధ్వంసం చేస్తున్న ఏనుగుల గుంపును గమనించిన గ్రామస్తులు టపాకాయలు పేల్చారు. టపాకాయలు శబ్ధాలు వినడంతో ఏనుగుల గుంపు వచ్చిన మార్గంలోనే తిరిగి అడవిలోకి వెళ్లిపోయాయి. ఆదివారం పగలంతా అడవిలోని సూరప్పచెరువు వద్ద ఏనుగుల గుంపు తిష్ట వేసినట్లు ప్రజలు తెలిపారు. అటవీ సరిహద్దు గ్రామాలకు సమీపంలోని అడవిలో ఏనుగుల గుంపు తిష్ట వేశాయని, దీంతో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని ఎస్ఎఫ్‌వో మహమ్మద్ షఫి, ఎఫ్‌బీవో మధు హెచ్చరించారు.



# బాణసంచా అమ్మకాలకు వాన దెబ్బ



అల్పపీడన ప్రభావంతో రెండు రోజుల నుంచి కురుస్తున్న జల్లులకు బాణసంచా దుకాణాలు వెలవెలబోతున్నాయి. వానలకుతోడు దీపావళి ధరలు తారాజువ్వల్లా ఆకాశానికి అంటుతుండడం కూడా మరో కారణంగా భావిస్తున్నారు. గతం లో ఎప్పుడూ లేని విధంగా దీపావళి టపాసుల ధరలు అధికంగా ఉండడంతో అంత రేట్లు పెట్టి కొనాలా వద్దా అనే ఆలోచనలో ప్రజలు ఉన్నారు. ఆదివారం రాత్రి కూడా వాన కురిసింది. బాణసంచా అంత రేట్లు పెట్టి కొనే బాధ తప్పుతుందని పలువురు బహిరంగంగానే అనుకోవడం కనబడుతుంది. బాణసంచా లైసెన్స్ సంపాదించి దీపావళి సరుకులు విక్రయించే వ్యాపారులు మాత్రం బాణసంచా లైసెన్స్ సంపాదించేందుకు పోలీస్, రెవెన్యూ అగ్నిమాపక సిబ్బందికి వేల రూపాయలు ఇచ్చామని, మరోపక్క బాణసంచా కొనుగోలుకు పెట్టిన పెట్టుబడి అన్నీ కలిపి తాము లాభాల బాట పట్టాలంటే ఆమాత్రం ధరలకు అమ్మాల్సిందేనని చెప్తున్నారు.

**బంగారు దుకాణాలు వెలవెల** బంగారం, వెండి ధరలు దీపావళి టపాసుల లాగా ఆకాశాన్ని అంటాయి. దాంతో ధన త్రయోదశి అయినప్పటికీ బంగారు, వెండి ఆభరణాలను కొనలేని పరిస్థితి నెలకొన్నది. దాంతో బంగారు, వెండి దుకాణాలు కొనుగోలుదారులు లేక వెలవెలబోయాయి. అక్షయతృతీయ, ధన త్రయోదశి రోజుల్లో బంగారం, వెండి వస్తువులు కొనుగోలు చేసి ఇంటికి తెచ్చుకుంటే మంచిదన్న భావన ప్రజల్లో నెలకొన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే బంగారు, వెండి ధరలు ఊహించనంతగా పెరగడంతో సామాన్యులకు, మధ్యతరగతి వారికి అందుబాటులో లేకుండా పోయాయి. కనీసం లక్ష్మీకాసులను కూడా కొనలేనంత రేట్లు పెరగడంతో కొనుగోలుదారులు బంగారు దుకాణాలవైపు చూడలేదు.

# కర్మను అనుసరించి ఫలితం ఉంటుంది



మనిషి పాటించే కర్మలను అనుస రించి ఫలితం ఉంటుందని, మనం విషబీజం నాటితే విషపు ఫలాలే వస్తాయని, మంచి బీజం నాటితే మంచి ఫలాలు వస్తాయని శృంగేరి పీఠాధిపతి విధుశేఖర భారతి మహాస్వామి భక్తుల కు సూచించారు. ధర్మ విజయయాత్రలో భాగంగా ఆదివారం రాత్రి వేములవాడ క్షేత్రానికి చేరుకు న్నారు. ఈ సందఠరేగా రాజన్న ఆలయ ఓపెన్ స్లాబ్‌లో భక్తులకు అనుగ్రహణభాషణం చేశారు. వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి క్షేత్రం ఎంతో పరమపవిత్రమైనదని, మహిమాన్వితమైన క్షేత్రంగా వర్థిల్లుతుందని అన్నారు. పరమశివుడిని భక్తులు ఎంతో విశేషంగా, సర్వశ్రేష'ంగా ఎంతో నమ్మకంతో కొలుస్తారని అన్నారు. భక్తుల సౌక ర్యార్థం, అభివృద్ధి కోసం శాస్త్రోక్త విధానాలతో సంపన్నం చేసేందుకు విశేషంగా అభివృద్ధి జరగా లని ఆకాంక్షించారు. పరమేశ్వర తత్వం అదుతే మైనదని, ఈశ్వరుడ మంగళకారుడని, ప్రతి ఒక్కరి మంచికోరే తత్వమని తెలిపారు. మనం చేసే పనులతోనే మనం కర్మ ఫలాన్ని అనుభవిస్తామని అన్నారు. ఈశ్వరుడు సర్వాంతర్యామీ అని మంచి చెడులను అర్థం చేసుకునే సంకల్పం ఉండాలని సూచించారు.

**ప్రణాళిక ప్రకారం రాజన్న ఆలయ అభివృద్ధి పనులు**

**– మంత్రి పొన్నం ప్రభాకర్** శృంగేరి పీఠాధిపతి విధుశేఖర భారతి మహా స్వామి మార్గదర్శనం మేరకు వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు పక్కా ప్రణా ళికతో చేపడుతామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శ్రీ విధేశేఖర భారతి మహాస్వామి అనుగ్రహ భాషణం చేసేముందు పొన్నం మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం రాజన్న ఆలయ అభివృద్ధి అని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధిపై స్వామి వారు మార్గద ర్శనం చేయాలని తమ సూచనలతో ముందుకు వెళు తామని విజ్ఞప్తి చేశారు. ఆలయ అభివృద్ధిలో ఎలాంటి రాజకీయాలు లేదని స్పష్టం చేశారు.

**శృంగేరి పీఠాధిపతుల సూచనలతోనే..**

**– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు శృంగేరి పీఠా ధితుల సలహాలు, సూచనల మేరకు ముందుకు సాగుతున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శృంగేరి పీఠాధిపతి అనుగ్రహ భాష ణంకు ముందు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి కృషితో ఆలయాభివృద్ధికి ముందడుగు వేశామని అన్నారు. భక్తుల విశ్వాసాలు, అభిప్రాయా లు, పండితులు, ఇతర ప్రముఖుల సలహాలు, సూచనల మేరకు అభివృద్ధి పనులు చేపడుతు న్నామని అన్నారు. మొదటి దశలో రే. 76 కోట్లతో ప్రధాన ఆలయ విస్తరణ, అభివృద్ధి,, రూ. 35 కోట్లతో అన్నదాన సత్రం, రూ. 47 కోట్లతో ప్రధాన రహదారి విస్తరణ పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఆయన వెంట ఆలయ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు ప్రతాప రామకృష?, ఆలయ ఈవో రమాదేవి తదితరులు ఉన్నారు.

**పీఠాధిపతికి ఘన స్వాగతం**

వేములవాడ కల్చరల్ : ?శృంగేరి పీఠాధిపతి విధుశేఖర భారతి మహాస్వామి ధర్మ విజయ యాత్రలో భాగంగా వేములవాడకు చేరుకున్నారు. ఆదివారం రాత్రి పట్టణంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందఠరేగా రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, దేవదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, జిల్లా కలెక్టర్ హరిత, ఎస్పీ మహేష్ బి గీతె, అడిషనల్ ఎస్పీలు శేషాద్రి నిరెడ్డి, చంద్రయ్యలు పూలమాలలు అందజేసి ఘనస్వాగతం పలికారు. భక్తులు భారీ గజమాల సమర్పించారు. మహిళలు హారతులు పట్టారు.

# శాలివాహనులు ఐక్యంగా ఉండాలి



శాలివాహనులు ఐక్యంగా ముందుకు సాగి అభివృద్ధి పథంలో పయనించాలని కుమ్మరి కార్పొరేషన్ చైర్మన్ పి.ఈశ్వర్ అన్నారు. దర్శిలో ఆదివారం జరిగిన నియోజకవర్గస్థాయి శాలివాహనుల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. శాలివాహనుల అభివృద్ధికి శక్తివంచలేకుండా కృషి చేస్తానన్నారు. దర్శి పట్టణానికి చెందిన మాడపాకుల శ్రీనివాసులు రాష్ట్ర కుమ్మర కార్పొరేషన్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడం ఆనందదాయకమన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎస్.శ్రీనివాసులు, మాజీ అధ్యక్షుడు శివారెడ్డి, నాయకులు కె.నాగేశ్వరరావు, పి.శ్రీనివాసులు, అమరసింహం, శాలివాహన సంఘ నాయకులు పాల్గొన్నారు.

# దీపావళి సందడి



పండగ అంటేనే పెల్లుబికే ఆనందం. అందునా దీపావళి అంటే పిల్లల ముఖాలన్నీ దివ్వెల్లా వెలిగి పోతాయి. చిత్తూరు నగరంలో ఆదివారం ఎటుచూసినా దీపావళి కళ కనిపించింది. టపాసుల అంగళ్ల వద్ద పిల్లల కోలాహలం.. పూలంగళ్ల వద్ద ఆడవాళ్ల హడావుడి.. కిటకిటలాడుతూ గుడ్డలంగళ్లు.. చర్చివీధి, బజారువీధి, డీఐరోడ్డు, ప్రకాశం హైరోడ్డు జనంతో నిండిపోయాయి. కట్టమంచిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన టపాకాయల దుకాణాలు జనంతో కిక్కిరిసాయి. డీఎస్పీ సాయినాథ్, డీఎఫవో పెద్దిరెడ్డి, ఏడీఎఫవో కరుణాకర్ టపాకాయల దుకాణాలవద్ద పర్యవేక్షించారు.

# కొండకిందపల్లెలో జల్లికట్టు



వెదురుకుప్పం మండలం కొండకిందపల్లెలో ఆదివారం ఉత్సాహభరిత వాతావరణంలో జల్లికట్టు జరిగింది. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ఆ గ్రామానికి జనం చేరుకున్నారు. కోడెగిత్తల కొమ్ములకు పట్టీలను కట్టి అల్లి వైపు వదలడంతో యువకులు ఆ పట్టీలను దక్కించుకోవడానికి గిత్తలను నిలువరించే ప్రయత్నం చేశారు. ఈ ప్రయత్నంలో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో 108 అంబులెన్స్‌లో తిరుపతికి తరలించారు.

# పేలుతున్న టపాసుల ధరలు

**అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన**

**బాణసంచా స్టాల్స్‌లో కొనుగోలుదారుల సందడి**

**గత ఏడాదితోపోలిస్తే 10-20 శాతం అధికం**

**వర్షంతో సాయంత్రం వరకు మందకొడిగా కొనుగోళ్లు**

**రాత్రి తరువాత ఊపందుకున్న అమ్మకాలు**

దీపావళి పండగ సందఠరేగా జిల్లాలో బాణసంచా విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఆయా శాఖల అధికారుల అనుమతుల మేరకు అనకాపల్లి, నర్సీపట్నం, ఎలమంచిలి, చోడవరం, పాయకరావుపేట పట్టణాలతోపాటు అన్ని మండల కేంద్రాల్లో నివాసాలకు దూరంగా బహిరంగ ప్రదేశాల్లో బాణసంచా విక్రయ దుకాణాలు ఏర్పాటు చేశారు. అయితే శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు పలుచోట్ల దఫదఫాలుగా వర్షం పడడం, సాయంత్రం వరకు ఆకాశం మేఘావృతంగా వుండడంతో అమ్మకాలు మందకొడిగా సాగాయి. రాత్రి ఏడు గంటల నుంచి దుకాణాల వద్ద క్రమేపీ రద్దు పెరిగి, బాణసంచా విక్రయాలు ఊపందుకున్నాయి. ఎప్పటి మాదిరిగానే ధరలు మండిపోతున్నాయని, గత ఏడాదితో పోలిస్తే పది నుంచి 20 శాతం వరకు పెరిగాయని అంటున్నారు. గత ఏడాది కాకర పువ్వొత్తులు (రంగులు) పది ప్యాకెట్లు రూ.300లకు లభించగా ఈసారి బ్రాండ్‌నుబట్టి రూ.350 నుంచి రూ.400లకు అమ్ముతున్నారు. సాధారణ కాకర పువ్వొత్తులు రూ.150 నుంచి రూ.200కి, భూచక్రాల బాక్స్ రూ.150 నుంచి రూ.200లకు పెరిగాయి. ప్రస్తుతం రూ. 200లకు అమ్ముతున్నారని చెబుతున్నారు. సోమవారం వర్షం లేకపోతే అమ్మకాలు బాగుంటాయని వ్యాపారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# దీపావళి.. అక్రమ బాణసంచా విక్రయాలపై డ్రోన్ నిఘా .. పోలీసుల కఠిన చర్యలు

**బాణసంచా అక్రమాలపై కొరవడిన నిఘా**

**అంతా జీరో వ్యాపారమే అధికారుల తనిఖీలు**

**నామమాత్రం రూ. 20 కోట్లకుపైగా విక్రయాలు**

దీపావళి పండుగ అంటే బాణసంచా కాల్చడం పరిపాటి. బాణసంచా తయారీకి తమిళనాడు రాష్ట్రంలో శివకాశి పెట్టిందిపేరు. దీంతో రెండు తెలుగు రాష్ట్రాలు కూడా శివకాశి నుంచి బాణసంచా తీసుకొచ్చి విక్రయాలు చేస్తుంటారు. అందుకు సంబంధించి హెూల్‌సేల్ వ్యాపారులు అటు ప్రజల జేబులకు చిల్లు పెటడంతోపాటుగా, ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. జిల్లాలో 14 మంది హెూల్‌సేల్ వ్యాపారులు ఉండగా ఒంగోలు(%వాఅస్త్రశీశ్రీవ%)లో ఉన్న ఓ వ్యాపారి ఇతర రాష్ట్రాలకు కూడా బాణసంచా సరఫరా చేసి సొమ్ము చేసుకుంటారు. అయితే దీపావళి పండుగ ఒక్కరోజు అయినా జిల్లాలో సుమారుగా రూ. 20 కోట్లకు పైగా బాణసంచా విక్రయాలు జరిగే అవకాశం ఉంది. ఇలాంటి వ్యాపారం అక్రమాలకు అవధులు లేకుండా పోవడానికి కారణం అధికారులు పట్టించుకోకపోవడమే. బాణసంచా వ్యాపారం మొత్తం జీరోలోనే జరుగుతుంది. బాణసంచా వ్యాపారంలో 18 శాతం జీ ఎస్టీ చెల్లించాలి. జీఎస్టీ చెల్లించి శివాకాశి నుంచి వచ్చే బాణసంచా తక్కువగా ఉంటుంది. అదే క్రమంలో శివకాశి నుంచి తెచ్చిన బాణసంచా మొత్తం బిల్లులు లేకుండా వ్యాపారం చేస్తారు. అంటే అక్కడ ఎంతకు కొనుగోలు చేసింది, ఎంత మొత్తం బిల్లులపై తెచ్చారు అనేది ప్రశ్నార్థకం. ఇలాంటి వ్యాపారంపై అధికారుల నిఘా కొరవడడంతో ఇష్టారాజ్యంగా విక్రయాలు చేస్తూ, హెూల్‌సేల్ వ్యాపారులే అధికధరలకు విక్రయిస్తున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోకుండా కేవలం బాణసంచా మత్తులో ఉండటంతో వ్యాపారులు చెలరేగుతున్నారు.

**పేలుతున్న ధరలు** బాణసంచా ధరలు గత ఏడాది కంటే ఈ ఏడాది మండిపోతున్నాయి. సామాన్యులు టపాసుల ధరలు చూసిముక్కున వేలు వేసుకుంటున్నారు. ఐదు నుంచి ఆరువేల రూపాయలకు కొనుగోలు చేసినా చేతి సంచిలోకి రావడంలేదని పలువురు వాఖ్యానిస్తున్నారు. చిచ్చుబుడ్డి పట్టుకుంటే కాల్చకుండానే మంటలు వస్తున్నాయి. లక్ష్మీబాంబులు మోతమోగుతున్నాయి.. ఇలా ధరలు ఎగిసిపడుతున్నాయి. దీంతో టపాసులు కొనుగోలు చేయడం అంతంతమాత్రంగా ఉంది. **అనుమతులు లేకుండా విక్రయిస్తే కఠిన చర్యలు – ఎస్పీ వి.హర్షవర్ధనరాజు** బాణసంచా విక్రయదారులు నిబంధనలకు లోబడి విక్రయాలు చేయాలి. అనుమతులు లేకుండా టపాసులు తయారు చేయడం, అక్రమ రవాణా చేయడంపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశాం. డ్రోన్ కెమోరాలతో నిఘా ఏర్పాటు చేశాం. జిల్లా వ్యాప్తంగా అనుమతిలేకుండా విక్రయాలు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసి రూ1,38,944 విలువ గల బాణసంచాను సీజ్ చేశాం. దీపావళి సందఠరేగా ఏవైనా అగ్నిప్రమాదాలు జరిగితే వెంటనే 101, పోలీసు డైల్ 100 లేక 112కు సమాచారం అందిచాలి.

**నగరంలో 42 బాణసంచా దుకాణాలకు అనుమతి** దీపావళి సందఠరేగా నగరంలో 42 బాణ సంచా దుకాణాలకు కార్పొరేషన్ ఆధ్వర్యంలో అనుమతులిచ్చారు. ఈ మేరకు ఒంగోలులోని పీవీఆర్ బాలుర హైస్కూలు క్రీడా మైదానంలో ప్రత్యేకంగా టపాసుల అమ్మకాలు చేయనున్నారు. కాగా గతంలో షాపులకు విపరీతమైన పోటీ ఉండగా, ఈ ఏడాది 42 దరఖాస్తులు మాత్రమే రాగా, అన్నింటికీ అనుమతిలిచ్చారు. దీంతో పీవీఆర్ మైదానంలోనే షాపులు పెట్టుకోవాలని ఆదేశించారు. అయితే నివాసాల మధ్య టపాసులు అమ్మకూడదని, అలాగే వ్యాపార సముదాయాలు, బహిరంగ ప్రదేశాలలో షాపులు ఏర్పాటు చేయకూడదని హెచ్చరించారు. పీవీఆర్ మైదానంలో ఏర్పాటు చేసిన దుకాణాల ముందు తప్పనిసరిగా నీళ్ల డ్రమ్ములు, ఇసుక డ్రమ్ములు ఏర్పాటు చేయాలని అధికారులు సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని కార్పొరేషన్ అధికారులు వెల్లడించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GSTIN 37AMRPM5719R1ZX EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id:nandipatrika@gmail.com